VISALAANDHRA VIJAYAWADA PHONE: No. 376

700660

విశాలాంధ్ర

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

సంపుటి 10] విజయవాడ ♦ 4 సెప్టెంబరు 1960 ♦ ఆదివారం [సంచిక 159

హెచ్. ఆర్. చారిటీస్
కె. సి. చరిటీస్ } ఏజంట్లకు: క్రీపెయిడ్ ఎక్కాపారములు ఎక్కా - కిట్లు
హెచ్ ఆర్ పుస్తకము 1 కిరూ 7 రూ 0 న కె సి రూ 7-8-0 రూ 0 న వజ్రయు చేయుటకు పోస్టేజి ప్రత్యేకము పాకిగ ఆర్డర్లు పంపువారికి ఉచిత పుస్తకములు ఇవ్వబడును ప్రయత్నించి చూడండి గ్యారంటీగా మీకే లభించును
గుంటూరు కృష్ణారావు.
డి నెం 2648/389 క్రొత్తగుళ్ళ వీధి (గంగానమ్మగుడివద్ద) విజయవాడ 1

స్థాపితము 1920 రెడ్డి అండ్ కో
మావద్ద శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
మేహహాడ బాల్లి
గ్యారంటీ చికిత్స
కట్లాగు సలహ ఉచితము

“కేంద్ర ఉద్యోగుల సమ్మె విఫలమైందనటం పొరపాటు”

ధరల పెరుగుదలను ప్రభుత్వదృష్టికి తేవడంవల్ల అదివిజయమైనట్లేనని శ్రీ డాంగే ప్రసంగం

బొంబాయిలో ట్రేడ్‌యూనియన్ హక్కుల దినోత్సవం సమ్మెలనునిషేధించే వైఖరినిఖండిస్తూతీర్మానం

బొంబాయి, సెప్టెంబరు 2

"నిత్యం పెరిగిపోతున్న జీవితవ్యయం సమస్యను, ధరలను కంట్రోలు చేయవలసిన సమస్యను ప్రభుత్వంచే గుర్తింపజేయడంలో కేంద్ర ఉద్యోగుల సమ్మె విజయవంతమైంది. గనుక సమ్మె విఫలమైందని చెప్పడం పొరపాటు" అని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి, కమ్యూనిస్టు నాయకుడూ అయిన శ్రీ ఎస్. ఎ. డాంగే నేడిక్కడ అన్నారు.

ట్రేడ్ యూనియన్ హక్కుల దినోత్సవ సందర్భంలో దక్షిణ బొంబాయిలో నేడు ఒక సభ జరిగింది. శ్రీ డాంగే ఈ సభలో మాట్లాడుతూ ఇలా అన్నారు.

"ఉద్యోగుల సమ్మె కేంద్ర ప్రభుత్వం అనుసరించుచున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని ప్రజలందరికీ తెలియజెప్పింది అంటే కార్మికులు తమ నిరసన విజ్ఞప్తి చేస్తున్నారు. ఎప్పటి కప్పుడు ఉత్పన్నమయ్యే తాత్కాలిక సమస్య అనుకొని ప్రభుత్వ విధానాలను అంచనా వేయకద్దు"

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మాట్లాడుతూ కేంద్ర ట్రేడ్‌యూనియన్లు త్రైపాక్షిక సమావేశాలను, ప్రభుత్వం వేసే అధికార కమిటీలను బహిష్కరించాలని అన్నారు.

సమ్మెలను నిషేధించే విధానం అవలంబించినందుకు కేంద్రప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఉద్యోగులపట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని తొలగించిన ఉద్యోగులను సత్వరం తీసుకోవాలని తమ యంత్రాంగాన్ని ఏర్పరచాలని కోరుతూ తీర్మానించారు.

"ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలకు గాను ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలను తీసుకోబోమని ప్రభుత్వం గ్యారంటీ యివ్వటంలేదు. వైటు కాలర్ వర్కర్లు ట్రేడ్‌యూనియన్లలో ఉండవచ్చునని మాత్రం అంగీకరిస్తుంది. అంటే తమకు కార్మిక సంఘాలలో గౌరవముండాలని ప్రభుత్వం భావిస్తున్న దన్నమాట? అని ఈ తీర్మానంలో తెలియజేశారు.

ఉత్తర బొంబాయిలో బజార్ సభ అధ్యక్షా జరిగిన మరోసభలో ప్రభుత్వం ఉద్యోగులపై ఎట్టి కఠిన చర్యలూ తీసుకోబోమని చేసిన వాగ్దానానికీ, ఇప్పుడు అనుసరిస్తున్న తీవ్ర నిర్బంధ విధానానికీ ఎట్టి పొంతనా లేదని నిరసించారు. వారు చేసిన తీర్మానంలో ఈ విధంగా ఉంది.

దీనితోబాటు సమ్మెలను నిషేధించా లన్న ధోరణి, వైటువారిని ట్రేడ్ యూనియన్లలో ఉండనీయరాదన్న వైఖరిని ప్రభుత్వం అవలంబించుచున్నది. ఈ వైఖరులకు అనుగుణంగా తీసుకొని వస్తే ట్రేడ్‌యూనియన్ ఉద్యమం పూర్తిగా దెబ్బతింటాయి. అందుచే ప్రభుత్వం ఈ ప్రజాస్వామిక విరుద్ధ వైఖరిని కొనసాగించితే ప్రభుత్వోద్యోగులేగాక, ప్రైవేటు రంగంలోని పనివారుకూడా తీవ్ర అసంతృప్తికి లోను కావడం తథ్యం.

జీవనవ్యయం పెరుగుదలలో 50 శాతం మాత్రమే పరిహారించడానికి ప్రభుత్వం చేసే నిర్ణయం ఎంతమాత్రం సంతృప్తికరం కాదు"

విజయవాడ: 'ట్రేడ్ యూనియన్' దినం

విజయవాడ, సెప్టెంబరు 2

"జీవితధరలను అదుపులో ఉంచడానికి ఎలాంటి ప్రయత్నం చేయకుండా, న్యాయమైనదీ, ధరలు పెరుగుదలను బట్టి కరవుభత్యం పెంచాలనే కార్మికుల కోర్కెలను అణచడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. కనుక కార్మికవర్గం ఐక్యంగా నిలబడి తమ హక్కుల రక్షణకు పూనుకోవాలి" అంటూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొవ్వభట్ల సత్యనారాయణ నేటి సాయంత్రం యిచ్చట మునిసిపల్ అధి టౌనుహాలులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

నేడు అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆదేశానుసారం విజయవాడలోని వివిధ కార్మిక యూనియన్లు "హక్కుల దినం" జరిపాయి.

సభకు విజయవాడ పట్టణ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు ఊరేగింపుగా సభాస్థలికి చేరుకున్నారు.

రోడ్డురవాణా సంస్థ కార్మికసంఘ (కృష్ణాడివిజన్) అధ్యక్షులు శ్రీ కె. వి. రావు, రైల్వే కార్మిక నాయకులు శ్రీ పి. కె. కుమారన్, బూరాడ సీతారామయ్యగార్లుకూడా సభలో ప్రసంగించారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల శిక్షలను రద్దుచేయాలని, సమ్మె నిషేధ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఆహార ధరలు కంట్రోలు చేయాలని, చౌకడిపోలు పెట్టాలని తీర్మానించారు. శ్రీ గోలి శంకరయ్యగారు చేస్తున్న నిరాహార దీక్షను బలపరుస్తూ, వారి కోర్కెల్ని వెంటనే ప్రభుత్వం తీర్చాలని కోరారు.

ఫిన్లాండ్‌లో క్రుశ్చేవ్

హెల్సింకి, సెప్టెంబరు 2

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేటి సాయంత్రం రైలుబండిలో ఇక్కడికి వచ్చారు. ఫిన్లండ్ అధ్యక్షుడు ఉర్హో కెక్కొనెన్ 60 వ జన్మదినోత్సవానికి హాజరయ్యేందుకై క్రుశ్చేవ్ వచ్చారు. ప్లాట్‌ఫారంపైన ఫిన్లండ్ అధ్యక్షులు, విదేశాంగమంత్రి, వాణిజ్య మంత్రి క్రుశ్చేవ్‌ను ఆహ్వానించారు. పరస్పర అభివందనాల అనంతరం క్రుశ్చేవ్ సైనికవందనం స్వీకరించారు.

స్టేషన్ వెలుపల పెద్దఆవరణలో వేలాది ప్రజలు గుమిగూడారు. ప్రధాని క్రుశ్చేవ్ వచ్చిన రైలు స్టేషన్‌ను చేరడానికి ఒక గంట ముందునుంచి స్టేషన్ లోపలికి ఎవరినీ రానీయలేదు

క్రుశ్చేవ్ వెంట సోవియట్ విదేశాంగశాఖలో స్కాండినేవియా విభాగానికి అధిపతియైన ఎన్. ఎం. లుంకోవ్, ఓ. ఎ. ట్రోయనోవ్‌స్కీ, వాణిజ్య సలహాదారు జి. టి. ఘుయుకే, అంగరక్షకుడు కర్నల్ లిట్వినెంకో లు వున్నారు.

క్రుశ్చేవ్ వచ్చినందుకు ఫిన్నిష్ ప్రజల తరఫున అభివందిస్తూ ఫిన్లాండు అధ్యక్షులు క్లుప్తంగా వున్న ఒక ప్రసంగాన్ని చదివారు.

అంతే క్లుప్తంగా లాంఛనప్రాయంగా ఉన్న తమ సమాధానాన్ని ప్రధాని క్రుశ్చేవ్ చదివారు.

"నేనిక్కడికి వచ్చి ఎలాంటి రహస్య సమాలోచనలు జరుపగలనోనని పశ్చిమ దేశాల పత్రికలు అడుగుతున్నాయి. నాకు పాతస్నేహితులూ మంచిపొరుగువాడూ అయిన కెక్కొనెన్‌ను వారి జన్మదిన సందర్భంగా అభినందించి పోవడానికే వచ్చానని చెప్పగలను. పాతస్నేహితుల మధ్య, మంచిపొరుగువారిమధ్య ఇంతకంటె రహస్యమైనదేదీ ఇంకొకటి వుండదు" అన్నారు



వీధులనుండి నిష్క్రమిస్తున్న విజయవాడ వరాహాలు

'నెహ్రూవిధానాలు' ఖండిస్తూ 'యం. ఆర్. ఎ.' సంస్థ బోధ

ప్రభుత్వ దృష్టికి వచ్చిందని లోక్ సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

రాజకీయ పక్షములపై "నైతిక పునరుద్ధరణ ఉద్యమం" వారి వైఖరికీ మన వైఖరికీ తేడావున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ లోక్ సభలో నేడు అన్నారు

నైతిక పునరుద్ధరణ సంఘం (యమ్. ఆర్. ఎ.) ప్రధాన కార్యాలయంలో నడిపే విద్యాలయాల్లో నెహ్రూ విధానాలకు, సహజీవన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బోధిస్తున్న మాట నిజమేనా? సహజీవన సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఒక ప్రచారికను కూడా ప్రచురించిన మాట వాస్తవమేనా అని శ్రీ కె. టి. కె. తంగమణి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ పై విధంగా చెప్పారు

ఆ విషయాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయనికూడా శ్రీ నెహ్రూ తెలిపారు

సభ్యులు అడిగిన మరికొన్ని ఉప ప్రశ్నలకు శ్రీ నెహ్రూ జవాబు చెబుతూ యమ్. ఆర్. ఎ. (నైతిక పునరుద్ధరణ సంఘం) మహాసభలకు హాజరయ్యేందుకు ప్రభుత్వం ఎవ్వరికీ పాస్‌పోర్టులను యివ్వలేదని తెలిపారు. అయితే మామూలు పద్ధతుల్లో పాస్‌పోర్టు సంపాదించుకొని ఎవరైనా వెళ్ళవచ్చు అలాంటి మహాసభల్లో పాల్గొంటే ప్రభుత్వం చేయగలిగింది ఏమీ లేదని చెప్పారు

శ్రీ టి. సి. యన్. మీనన్. కేరళలోని ప్రభుత్వ రవాణాశాఖకు సంబంధించిన ఒక ఇన్‌స్పెక్టరు యమ్ ఆర్ ఎ మహాసభలో పాల్గొనేందుకై పాస్‌పోర్టును కోరినమాట నిజమేనా? నిజమే అయితే పాస్‌పోర్టు యివ్వబడిందా?

శ్రీ నెహ్రూ: ఆ విషయమై నావద్ద ఎలాంటి సమాచారమూ లేదు దానినిగురించి విచారించుతాను

భారత స్వాతంత్ర్య దినంనాడు పాకిస్తాన్ పతాకావిష్కరణ

కేరళ కాంగ్రెసు నాయకుని వింత చర్య

తిరువనంతపురం, సెప్టెంబరు 1

స్విట్జర్లాండ్‌లోని ఒక పట్టణంలో భారత స్వాతంత్ర్య దినోత్సవ సదస్సులో కేరళ కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ జి. చంద్రశేఖరపిళ్ళై పాకిస్తాన్ పతాకను ఆవిష్కరించారనే వార్త ఇక్కడి రాజకీయవర్గాలను ఆశ్చర్యంలో ముంచి వేసింది.

ఈ సభ్యునివెంట కేరళ ముస్లింలీగ్ శాసనసభ పార్టీ నాయకుడు శ్రీ సి. హెచ్. కోయాకూడా వున్నారు. ఆయన శ్రీ చంద్రశేఖరన్‌పిళ్ళై చర్యను అభినందించారట

శ్రీ చంద్రశేఖరన్ తిరువనంతపురం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుకూడా

ఈ ఇద్దరు శాసనసభ్యులూ "నైతిక పునరుద్ధరణ సంస్థ" ఆహ్వానంపై ఇటీవల స్విట్జర్‌లాండ్ వెళ్ళారు

అక్కడ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆయన భారతీయ జాతీయ పతాకంతో పాటు పాకిస్తాన్ పతాకను ఆవిష్కరించడం అక్కడ నైతిక పునరుద్ధరణ సంఘ సమావేశానికి వచ్చిన ప్రతినిధుల దృష్టిని కూడ ఆకర్షించిందని తెలుస్తున్నది

కేరళలో కమ్యూనిస్టు అధ్యక్షతన ఏర్పడిన ప్రభుత్వంపై ప్రతిపక్షాలు "విమోచన సమరం" అనే పేరుతో దాడి ప్రారంభించినప్పటినుండి కమ్యూనిస్టు వ్యతిరేక సంస్థల్లో ప్రధానమైనది నైతిక పునరుద్ధరణ సంస్థవారు, కేరళ ఐక్యసంఘటన పార్టీలతో సన్నిహిత సంబంధం పెట్టుకొన్నారు

(ఐ పి ఎ)

కాంగో ప్రభుత్వానికి రష్యా విమానాల సాయం

లియోపాల్డ్‌విల్లీ, సెప్టెంబరు 2

కాంగోలో తూర్పురాష్ట్రానికి రాజధానియైన స్టాన్లీవిల్లీకి రష్యానుంచి 12 ఇల్యూషిన్-14 విమానాలు వచ్చాయని అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవచ్చింది.

ప్రధాని లుముంబా వాడుతున్న విమానంకూడా ఇల్యూషిన్ విమానమే, ఇదిగాక ఇంకొక రష్యా విమానం లియోపాల్డ్‌విల్లీ విమానాశ్రయంలో వుంది. ఇంకా రెండు విమానాలు రష్యానుంచి వస్తున్నాయని తెలుస్తుంది

ఈ విమానాలను నడపడానికి, ఇతర పనులకు కావలసిన రష్యన్లు వచ్చారనికూడా యిక్కడి వర్గాలు భావిస్తున్నారు

ఈ విమానాలన్నిటినీ కాటంగాకు ప్రధాని లుముంబా సైనికులను చేరవేయడానికి వినియోగిస్తారనీ, ఆ విధంగా జులై నెలలో వదలబడిన 150 రష్యన్ లారీలు కూడా తూర్పుముఖంగా వెళుతున్నాయని అంటున్నారు.

ఈ లోపున ఐరాస ఉపకార్యదర్శి ఆండ్రూ కార్డియర్ ట్యునీషియా రాయబారితో కలిసి కాంగో విదేశాంగ మంత్రిని కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

వీరు చర్చించిన విషయాలలో ఐరాస పక్షం పొందిన విమానాలు ఆహారాన్ని, గాయపడినవారిని రవాణా చేయడానికి ఇవ్వమని కాంగో ప్రభుత్వ సైనికాధికారులు కోరుతున్నారనే విషయంకూడా వుంది.

కాట్యాంగాకు ఐరాస పరిశీలకులు

లియోపాల్డ్‌విల్లీ, సెప్టెంబరు 2

తిరుగుబాటు చేసిన కాసై రాష్ట్రాధ్యక్షుడు అల్బర్ట్ కలోంజిని బలపరిచే వారికీ, కాంగో ప్రభుత్వ సేనలకూ కాసై రాజధాని బాక్వాంగాలోను, దాని చుట్టుపట్ల జరిగిన పోరాటంలో 8 మంది ఆఫ్రికన్లు మరణించడంగాని, గాయపడటంగాని జరిగిందని ఐరాస ప్రతినిధి ఒకరు ఇక్కడ చెప్పారు.

ఈ నష్టాను తమకందిన రకరకాల అధికార వార్తలవల్ల అంచనా వేశామని ఆ ప్రతినిధి అన్నారు

అమెరికాలో భారతీయ బడిపిల్లల అరెస్టు

డన్ (ఉత్తర కరోలినా,) సెప్టెంబరు 2

తెల్లజాతి పిల్లల కని కేటాయించిన ఒక అమెరికన్ పాఠశాలలో ప్రవేశాన్ని కోరిన కొందరు భారతీయ బాల బాలికలను పోలీసులు నేడు అరెస్టు చేశారు

ఈ పాఠశాలలోకి "పనివున్నవారు మినహా" తక్కినవారి నెవ్వరినీ రానివ్వరాదని కోర్టు ఆదేశించియున్నది. ఆ ఆదేశాన్ని పాటించకుండా యీ పాఠశాలలో చేరడానికి వచ్చినందుకు పోలీసులు వీరిని డిటెయిన్ చేశారు. అంతకుపూర్వం ఆ పాఠశాలల ఆవరణలోకి వీరిని రానీయకుండా పోలీసులు అటకాయించారు

ఈ కరోలినా రాష్ట్రంలో తెల్లవారికీ, నీగ్రోలకూ, భారతీయులకు వేరు వేరు పాఠశాలలున్నాయి భారతీయుల బాలబాలికలకు అతి సమీపాన గల పాఠశాల 72 మైళ్ళదూరంలో వుంది ఇంత దూరం పోవడానికి బాలబాలికలు అభ్యంతరం తెలిపి యీ పాఠశాలలో ప్రవేశించ కోరారు

ఈ పట్టణ షెరిఫ్ నేడు యీ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పోలీసులు యీపిల్లలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారేగాని అరెస్టు చేయలేదని చెప్పారు

తర్వాత ఆ పాఠశాలవద్దనే కోర్టు ఆదేశాన్ని ధిక్కరించారనే ఆరోపణ క్రింద యీ పిల్లల తల్లిదండ్రులలో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

పారిస్‌లో ఫ్రెంచి సూడాన్ ప్రధాన మంత్రి

పారిస్, సెప్టెంబరు 2

పూర్వం ఫ్రెంచివారికి చెందిన సూడాన్, సెనెగల్ దేశాలతో ఏర్పాటయిన స్వతంత్రమాలీ సమాఖ్యనుంచి రెండు వారాలక్రితం సెనెగల్ విడిపోవడంతో ఉత్పన్నమైన క్లిష్టపరిస్థితిని గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్‌తో చర్చించడానికి సూడాన్ ప్రధాని మోడిబో కీటా నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

విడిపోయినట్లు సెనెగల్ ప్రకటించినప్పటికీ మాలీ సమాఖ్య ఇంకా ఏర్పడే వున్నదనీ, ఫ్రాన్స్‌తోటి సంబంధాలు ఇంకా బలంగానే వున్నాయనీ ఆయన విలేకరులతో చెప్పారు.

సహకారసంఘాలపై కాక సభ్యులపైననే భూమిసిస్తు సర్‌ఛార్జి విధింపు

హైదరాబాద్, సెప్టెంబరు 2

భూమి కాలనైజేషన్ సంఘాలు ఇతర సహకార సంఘాలు సేద్యం చేసే భూములపై భూమిసిస్తు సర్‌ఛార్జి విధించడంలో, ఆ సంఘాలు మొత్తం చెల్లించవలసిన భూమిసిస్తు ప్రాతిపదికపై కాక, అందులోని సభ్యులు సాగుచేసే భూమినిబట్టి సభ్యులపై వేరు వేరుగా సర్‌ఛార్జి విధించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుంది

ఇందుకనుగుణంగా సర్‌ఛార్జీ చట్టాన్ని సవరిస్తూ త్వరలో బిల్లు తీసుకురానున్నామని రాష్ట్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఫీల్డ్ లేబరు సొసైటీలు భూమి కాలనైజేషన్ సంఘాలు మొదలగు సంస్థలు సాగు చేసుకొంటున్న భూములపై విధించే సర్‌ఛార్జీ వ్యక్తులపైన కాక మొత్తం సంఘాలపైననే విధిస్తున్నందువల్ల సర్‌ఛార్జీ ఎక్కువరేట్ల ప్రకారం చెల్లించవలసివస్తున్నదనీ, ఈ పద్ధతి మార్చి ఆయావ్యక్తులు సాగుచేసే భూమిపైననే ఈ సర్‌ఛార్జి విధించాలని ప్రజా సంఘాలూ, శాసన సభలో ప్రతిపక్షం చాలకాలంగా ఆందోళన చేస్తున్నవి. [illegible] విజయమే

* * *

సమ్మెకు పిలుపు ఇచ్చేముందు కేంద్ర వైమానిక ఉద్యోగులసంఘం, యాజమానులమధ్య ఎలాంటి వివాదం కూడా వుండలేదని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. డి. టాటా అన్నారు.

అస్సాం ప్రభుత్వానికి కేంద్రం తోడ్పాటు

పునరావాసాది కార్యక్రమ నిర్వహణకై కేంద్రమంత్రిని పంపుతామని పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

"అస్సాం అల్లరులలో చితికిపోయిన బెంగాలీల పునరావాసకల్పన మొదలగు బాధ్యతలను నిర్వహించడంలో అస్సాంప్రభుత్వానికి తోడ్పడేందుకై కేంద్ర ప్రభుత్వ మంత్రి నొకరిని అస్సాంకు పంపించగలమని ఆశిస్తున్నాం" అని హోంమంత్రి శ్రీ పంత్ నేడు లోక్‌సభలో అన్నారు.

అస్సాంపై జరుగుతున్న చర్చలో శ్రీ పంత్ నేడు జోక్యం కలిగించుకొని ప్రసంగించారు

కాందిశీకుల పునరావాసకల్పనకై అస్సాం ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేయగలదని కూడా శ్రీ పంత్ అన్నారు.

అస్సాం వదలిపోయిన బెంగాలీయులు తిరిగి అస్సాం వెళ్లడానికి అనుగుణమైన వాతావరణం సృష్టించవలసిందిగా అస్సాం ప్రజలకూ, బెంగాల్ ప్రజలకూ, ప్రభుత్వాలకీ శ్రీ పంత్ విజ్ఞప్తి చేశారు.

అస్సాంలో పర్యటించి వచ్చిన పార్లమెంటు ప్రతినిధివర్గం చేసిన సూచనలను చాలా భాగం కేంద్రం అంగీకరిస్తుందని శ్రీ పంత్ సూచించారు.

శ్రీ పంత్ ఇంకా ఇలా అన్నారు

"ఇతర కారణాల మాటయెలావున్నప్పటికీ భాషా దురభిమానం, ప్రాంతీయతత్వం, ప్రభుత్వోద్యోగాలన్నీ తామే ఆక్రమించుకోవాలనే దురాశ—వీటి ఘోర పర్యవసానమే అస్సాం దుస్సంఘటనలనే విషయం స్పష్టమవుతున్నది.

స్వాతంత్ర్యం రాకముందు మనం ప్రతి ఒక విషయం జాతీయ దృష్టితో ఆలోచించేవారము మనస్వంత రాష్ట్రం, మనఊరు, మన వీధి అనే విధంగా ఆలోచించేవాళ్ళం కాము. కానిస్వాతంత్ర్యం వచ్చిన తరువాత పరిస్థితులు అధ్వాన్నమయ్యాయి మన దృక్పథం మారింది. మొదట ఈ జబ్బు కుదరాలి. అస్సాం సంఘటనలనుండి గుణపాఠం నేర్చుకోవాలి"

మళ్ళీ ఆవరించివున్న సంకుచిత తత్త్వాన్ని విసర్జించడానికి ప్రతి భారతీయుడు కృషి చేయాలనీ, జాతీయ దృక్పథం అలవరచుకోవాలనీ శ్రీ పంత్ విజ్ఞప్తి చేశారు

ఒలింపిక్ పోటీలు:

న్యూజిలాండ్‌పై భారత హాకీ జట్టు గెలుపు

రోమ్, సెప్టెంబరు 2

ఒలింపిక్ హాకీ పోటీల్లో భారత జట్టు న్యూజిలాండు జట్టును మూడు గోల్సుతో ఓడించి క్వార్టరుఫైనల్సుకు చేరింది

హాకీలో, పోలెండు ఆస్ట్రేలియాలకు ఆట డ్రా అయింది బ్రిటను స్విట్జర్లాండుపైనా, స్పెయిన్ బెల్జియంపైనా నెగ్గాయి.

(మిగతా 2వ పేజీలో)

నేడే విడుదల!
విజయవాడ - జైహింద్ టాకీస్‌లో
అశ్వా ప్రొడక్షన్స్‌వారి
బహద్దూర్ పెడ్రో (గేవాకలర్ సీనులతో)
'జంబో' చిత్రంలో నటించిన - చిత్ర * ఆజాద్ * పెడ్రో (కోతి) మరియు - ఒంటికన్ను గల సైక్లోప్స అనే జంతువు యీ చిత్రంలో తిరిగి మిమ్ములను ఆనందపరచగలదు.
త్వరలో: మీమీ పట్టణములలో మీమీ అభిమాన థియేటర్లలో విడుదలకు ఎదురు చూడండి — పూర్ణా రిలీజ్

[illegible]

స్వాతంత్ర్యోద్యమంలో ప్రవృత్తమైన లక్ష్యాలూ, ఆశయాలూ గోచరించనప్పుడల్లా ఆ సందిగ్ధావస్థను స్వార్థపరులు అవకాశంగా తీసుకునేవారు మత, సంకుచిత అభిప్రాయాలను ప్రజల్లో రెచ్చగొట్టేందుకు వారికి అది అదనుగా పనికివచ్చేది ఆ విషయం తన ఆత్మకథలో శ్రీ నెహ్రూ పండితులే చెప్పారు

ఇప్పుడూ అలాంటివే చెలరేగుతున్నాయి. వాటిని రెచ్చగొట్టటం సులభం. ఒకసారి ఆవేశం ఆవరించిన తర్వాత ఆలోచనాశక్తీ, హేతువాదం నశిస్తాయి. అందుకే తమ పబ్బం గడుపుకోదలచినవారు కులం పేరిటో, మతం పేరిటో, ప్రాంతం పేరిటో, భాష పేరిటో ప్రజల్లో భావోద్రేకాన్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తారు అప్పుడు మంచికుక్కనైనాసరే పిచ్చికుక్క అని పేరుపెట్టి చంపవచ్చునేది వారి సిద్ధాంతం

జాతీయ పునర్నిర్మాణానికై ప్రజలను ఉత్సాహపరచలేని కాంగ్రెసు నాయకత్వం ఇప్పుడు మళ్ళీ సంకుచిత మార్గాలను పట్టుతోంది. కులతత్వాలను వారు ఉపయోగించుకోవడం సర్వసాధారణం. రాజకీయ అవసరం గడుపుకోవాలంటే అకాలీ మతతత్వ వాదులతోనూ, మలబారు ముస్లింలీగర్లతోనూ చేతులు కలిపేందుకు వారు జంకలేదు. మరి 'కత్తుల' సాధించేందుకు గాను అస్సాంలో బెంగాలీ కుటుంబాలను సర్వనాశనం చేసే సంకుచితత్వం రెచ్చగొట్టేందుకు కూడా అక్కడి కాంగ్రెసు నాయకత్వంలో ఒకభాగం వెనకాడలేదు మనదేశ స్వాతంత్ర్య పురోగమనానంతరం మన దేశాన్ని యీ దుర్దశలో పెట్టింది చాలక, రాజకీయ కక్షతో ఇప్పుడు జాతీయోద్రేకాన్ని రెచ్చగొట్టేందుకు ప్రధానమంత్రి పూనుకున్నారు ప్రజలను ఉపయోగించే విధానానికి తప్ప మరిదేనికీ తలవంచని భారత కమ్యూనిస్టుపార్టీని ఆయన తన దాడికి లక్ష్యంగా పెట్టుకున్నారు కమ్యూనిస్టుపార్టీపై ఆయన దాడిచేయడం ఇది మొదలూ కాదు, చివరా కాదు.

అపవాదు వేసేందుకై లైసెన్సా?

రాజ్యసభలో పండిత నెహ్రూ 'న్యూ ఏజ్' పత్రికపై దాడి చేశారు సరిహద్దుల్లో ఎక్కడో కమ్యూనిస్టులు 'విద్రోహ' ప్రచారం చేస్తున్నారని ఆపాదించారు 'ఆ ఆరోపణలకు ఆధారమైనా చూపాలి, లేకుంటే ఉపసంహరించనైనా ఉపసంహరించాలి' అని శ్రీ హీరేన్ ముఖర్జీ సవాల్ చేశారు. కాని ప్రధానమంత్రి ఇందులో ఏదీ చేయలేదు. అక్కడ పాడిన పాటనే ఢిల్లీ లోక్ సభలోనూ పాడారు 'న్యూఏజ్' పత్రిక సరిహద్దు సమస్యను గురించి గొంతెత్తి అదేపనిగా హానికరమైన దుష్ప్రచారాన్ని కొనసాగించి జాతికి ద్రోహం చేస్తోందట! "స్థూలంగా" అదే ధోరణిని అనుసరించి సరిహద్దుల్లో ఎవరో దేశభక్తి రహిత ప్రచారం సాగిస్తున్నారట!

ఆ "స్థూలానికి" అర్థం ఏమిటి? అలా ప్రచారం చేసిన వ్యక్తులెవరు? ఆ విషయాలు ఆయన చెప్పలేదు బుకాయింపు మినహా మరో ఆధారమూ లేదు ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో ఎవరో ఏదో ప్రచారం చేశారని వచ్చిన ఆరోపణలో సత్యం లేదని ఆ శాసన సభలో మంత్రులు అధికార పూర్వకంగా ప్రకటించారు బెంగాల్లో ఏదో విధ్వంసక చర్యలకు కమ్యూనిస్టులు పూనుకున్నారన్న సంజీవరెడ్డిగారి అభాండాన్ని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సర్వాబద్ధం అని ఖండించారు.

ఈ సంవత్సరంలో ఆవరించి ఇప్పటివరకూ 'న్యూ ఏజ్' ప్రతులు 36 వెలువడ్డాయి. ఇందులో 31 సంచికల్లో భారత - చైనా దేశాలకు సంబంధించిన 15 రచనలున్నాయి అందులో మూడు దలైలామాకూ, ఆయన దొంగతనంగా తెచ్చుకున్న బంగారానికీ సంబంధించినవి. మిగిలిన వాటిలో మూడు మినహా మిగతావన్నీ భారత చైనా ప్రధానుల సమావేశ ప్రతిపాదనకూ, సంప్రతింపులకూ ఆ సమావేశం కలిగించిన ఉత్సాహానికీ సంబంధించినవే. ఈ 15లో 14 రచనలు మే 22 కు పూర్వం వ్రాసినవే మూడున్నర మాసాలుగా సరిహద్దులకు సంబంధించిన వ్యాసం ఏదీలేదు. సిన్హువా వార్తా సంస్థపై ఆంక్షలు పెట్టటం అనుచితమనే వ్యాఖ్య మాత్రం ఒకటున్నది. మరి నిర్విరామంగా, అదే పనిగా 'న్యూయేజ్' పత్రిక సరిహద్దుల్ని గురించి వ్రాయడం, అగ్రాతల్ని "స్థూలంగా" సరిహద్దుల్లో ఎవరో ప్రచారంలో పెట్టటం ఎక్కడ? అపవాదు వేస్తున్న వారు నెహ్రూ పండితులే కావచ్చు కాని ఆధారం లేకుండా అపవాదు వేసేందుకు వారికి మాత్రం లైసెన్సు వుందా? ఆ అపవాదుపై ఆధారపడి దేశభక్తినంతనూ తామే గుత్తకుపుచ్చుకొని రాజకీయ ప్రత్యర్థులకు దేశద్రోహం ఆపాదించటం తగునా?

పొరపాట్లను పెద్దగా చిత్రించడం దేశానికి ఉపయోగమా?

నెహ్రూ చౌ-ఎన్-లై సమావేశానంతరం మన సరిహద్దుల్లో చెప్పుకోదగిన ఘటనలేవీ జరగలేదు పెకింగులోనూ, ఢిల్లీలోనూ, ఉభయ ప్రధానుల సమావేశ ఫలితంగా సంభాషణలు జరుగుతున్నాయి. కాగా చిన్న విషయాలను పెద్దపేచీలుగా చిత్రించుకోవడం ఎప్పుడూ శ్రేయస్కరం కాదు చిన్నచిన్న పొరపాట్లు ఎవరికైనా సహజం.

టామెంగ్ వద్ద చైనా వారు కొందరు సరిహద్దు దాటి వచ్చారు. వారు సైనికులో సామాన్యులో స్పష్టంగా లేదు. వారి వద్దైనా, దాడి చేయడానికి వచ్చారా? దారితప్పి వచ్చారా? దాడిచేయడానికి వస్తే గ్రామస్థులు ఇది భారతదేశపు గ్రామం అని చెప్పంగానే తిరిగిపోవడం దేనికి? దారితప్పి వచ్చారని చైనా సమాధానమిచ్చింది కాదని చెప్పేందుకు మనకు ఇంకా ఆధారాలు పరిశీలనలోనే వున్నాయి.

ఇటువంటి పొరపాటు మన పక్షం నుంచి జరగలేదని మాత్రం మనం చెప్పగలమా? జూలై 2 వతేదీన సరిహద్దును అతిక్రమించి వచ్చిన ఇద్దరు భారతీయ సైనికులను గుర్రాలతో సహా పట్టుకొని త్రిప్పి తీసుకొని వచ్చి సరిహద్దు ఇవతల విడిచిపెట్టి వెళ్ళినట్లు చైనావార్తాసంస్థ వెల్లడించింది. ఆ విషయమై సమాచారం కోసం పరిశీలన జరుపుతున్నట్లు మన ప్రభుత్వం ప్రకటించింది ఇలాంటి వన్నీ సరిహద్దు సంఘర్షణలని చిత్రించుకోవడం ఉపయోగమా?

గస్తీదళాలు తిరగకూడదనుకున్న ప్రాంతంలో చైనా గస్తీదళం తిరిగిందన్న ఆరోపణకూ మనవద్ద ఇంకా ఆధారాలేవీ లేవు పైగా ఒక ఒడంబడికనతిక్రమించి ఆ పని జరిగిందని చెప్పేందుకూ వీలులేదు ఘర్షణలు జరక్కుండా చూడాలనే స్థూలమైన ప్రకటన మినహా భారత ప్రభుత్వం గస్తీదళాల విషయమై ఆనాడు ఏ ఒడంబడికనూ చౌ ఎన్ లైతో చేసుకునేందుకు అంగీకరించలేదు. పొందటుబాటు వంటి ఒడంబడిక జరిగినట్లు చెప్పినప్పటికీ అలాంటి ఒడంబడిక జరగలేదని మన ప్రధానమంత్రే గత వారం పార్లమెంటులో ప్రకటించారు

పొరపాట్లు ఎవరికైనా వుండవచ్చు. వాటిని పెద్దగా చిత్రించి కలకలం చేయడం మనదేశానికి ఎంతవరకు ప్రయోజనకరం?

యుద్ధం అనివార్యమా? కాదా?

"యుద్ధం అనివార్యమా? కాదా?" అని కమ్యూనిస్టు దేశాలమధ్య చర్చ జరుగుతోందని ప్రధానమంత్రి లోక్ సభలో చిత్రించారు. "యుద్ధం అనివార్యం" అనుకుంటే అసలు నిరాయుధీకరణ, సహజీవనం అన్నీ వృథా ప్రయత్నాలే నన్నారు.

"యుద్ధం అనివార్యం" కాదని ప్రపంచంలో కమ్యూనిస్టుపార్టీలన్నీ అభిప్రాయపడుతున్నాయి. చైనా కమ్యూనిస్టుపార్టీ అదే ప్రకటనచేసింది అయితే అలా అని, తాము యుద్ధ ప్రయత్నాలు విరమించుకున్నంత మాత్రాన సామ్రాజ్యవాదులు విరమించుకుంటారని ఎవరూ అనుకోవడం లేదు.

ఆ విషయాన్ని బహుశా పండిత నెహ్రూ కూడా కాదనలేరు "యుద్ధమనేది యాదృచ్ఛికంగా రావచ్చు" అని అనే ఉపన్యాసంలో ప్రధాని చెప్పారు యాదృచ్ఛికం అంటే కేవలం గాలికి వస్తుందని అర్థం కాదుగదా యుద్ధానికి సన్నద్ధమైన వారెవరో "యు 2 విమానాన్ని" పంపినట్లు ఏ మారణాయుధానికైనా మీటనొక్కితే అదియుద్ధంగా మారవచ్చు.

అటువంటి ప్రమాదంకూడా జరక్కుండా సంపూర్ణ నిరాయుధీకరణకు రష్యా పిలుపిచ్చింది. చైనా కూడా అందుకు సిద్ధమేనన్నది అసలు జరక్కుండా ఏదో ఒక మడతపేచీ పెడుతున్నది సామ్రాజ్యవాదులే కదా? ఈజిప్టుపై సరాసరి యుద్ధాన్ని ప్రకటించారు. లెబనాన్లో సేనల్ని దింపారు. క్యూబాను ఇప్పుడు బెదరిస్తున్నారు ఈ రోజుల్లో కూడా యుద్ధాన్ని ప్రకటించినవారూ, బెదరిస్తున్నవారూ సామ్రాజ్యవాదులే కదా? మరి కేవలం అనివార్యం అనే మాటమీద ఆధారపడి, అవతలివాళ్ళ పిచ్చిచేష్టలను కూడా అంచనాల్లోకి తీసుకోకుండా వుండటం సాధ్యమా?

అహింసా ప్రశాంతానికి కట్టుబడి వున్నామన్న కాంగ్రెసు ప్రభుత్వాలు నిరాయుధులైన ప్రజలపై సైతం అప్పుడప్పుడూ తుపాకులు పేల్చడం అనివార్యమని భావించేగదా సాయుధ పోలీసుదళాలకు తర్ఫీదు ఇస్తున్నదీ, కాల్పులు కాలుస్తున్నదీనూ అలాంటప్పుడు పరాయి దేశాలపై పెత్తనం చేయడం, దోచుకోవడం అనేదే పరమార్గంగా పెట్టుకున్న సామ్రాజ్యవాదుల సాయుధశక్తి ప్రమాదాన్ని గురించి అంచనాలు వేసుకోకుండా వుండటం ఏ దేశానికీ శ్రేయస్కరం కాదుగదా!

ఆ ప్రమాదం ఉన్నదనుకున్నంత మాత్రాన నిరాయుధీకరణ ప్రయత్నం వ్యర్థం అని వ్యాఖ్యానించడంలో అర్థం లేదు నిరాయుధీకరణ కోసం ప్రయత్నించేది శాంతికాముక రాజ్యాలు ఆ ప్రయత్నాలే ఫలిస్తే, ఆ ఒత్తిడికి సామ్రాజ్యవాదులు లొంగితే ప్రపంచం మొత్తానికే మంచిది కాని అలా కాదని అణ్వస్త్ర ప్రయోగానికి సైన్యానికి సరే వేయాలనే వాళ్ళు వున్నారు ఆ విషయాన్ని మనం మరువరాదు.

"కమ్యూనిస్టు వ్యతిరేక పిచ్చి"

ఓ వైపు మన దేశ సైనిక వ్యూహాలనూ, రహస్యాలనూ అమెరికా సామ్రాజ్యవాద ప్రచురణకర్తలకు ముందుగానే వెల్లడించి, వారిచే తన జీవిత కథలను అచ్చువేయించుకున్న జనరల్ తిమ్మయ్య లాంటివారిని పండిత నెహ్రూ పొట్టలో పెట్టుకొని కాపాడుతున్నారు. మరోవైపు తాను ప్రకటించిన శాంతియుత విదేశ విధానాన్నీ, ప్రణాళికా విధానాన్నీ బలపరుస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీపై అభాండాలువేసి, దేశద్రోహిగా చిత్రిస్తున్నారు. దీన్నే శ్రీ హిరేన్ ముఖర్జీ "కమ్యూనిస్టు వ్యతిరేక పిచ్చి" అన్నారు

"కమ్యూనిస్టు వ్యతిరేక పిచ్చి" కనుక వుంటే పెద్ద కమ్యూనిస్టు దేశమైన రష్యాతో స్నేహంగావుండటం ఎలా జరుగుతోందని పండిత నెహ్రూ ప్రశ్నించారు. సహజీవన సిద్ధాంతం పుణ్యమా అంటూ అలాంటిది సాధ్యమైనందుకు జగమంతా సంతసిస్తుంది కాని అంతమాత్రాన కమ్యూనిస్టు వ్యతిరేకత లేదని మాత్రం చెప్పడం ఎలా?

ఒక కమ్యూనిస్టు రాజ్యంతో స్నేహం నెరపుతూ మరో కమ్యూనిస్టు రాజ్యంతో "ప్రాథమిక వైరుధ్యం" వున్నదని పండిత నెహ్రూ ప్రకటిస్తూనే వున్నారుగదా? మార్క్సిజానికి కాలం తీరిందని చెబుతూ మన దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఎక్కడ బలపడి పోతుందోనని దానిపై కత్తిగట్టి కాళ్ళు విసురుతూనే వున్నారుగదా? కనుక దానికది, దీనికిదే. ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ యెడగాని, కమ్యూనిజం యెడగాని నెహ్రూ ప్రభుత్వం ఏ వైఖరి తీసుకుంటుందనే దానితో నిమిత్తం లేకుండానే రష్యా మనదేశానికి సహాయం చేస్తోంది సహాయమిచ్చేది కమ్యూనిస్టు రాజ్యం కాగా పుచ్చుకుంటున్నది కాంగ్రెసు ప్రభుత్వమే అయినా ఆ సాయం దేశానికి ఉపయోగిస్తున్నది గనుక కమ్యూనిస్టు పార్టీ సంతోషిస్తోంది. ఆ సహాయాన్ని పుచ్చుకుంటూ కూడా కమ్యూనిస్టు వ్యతిరేక పిచ్చిని రెచ్చగొట్టవచ్చునని పండితనెహ్రూ ఇప్పుడు స్వయంగానే రుజువు చేస్తున్నారు కూడా

ఏది మన దేశ ప్రయోజనం

కమ్యూనిస్టులు మనదేశ ప్రయోజనాలకు భిన్నంగా ఎక్కడనడిచారో ప్రధాన మంత్రి రుజువు చేయగలిగేప్పుడు? చైనాకూ, మనకూ ఘర్షణ పెరగాలనుకోవడమే దేశప్రయోజనం అయితే పండితనెహ్రూ కంటే మనదేశ ప్రయోజనాన్ని కాపాడేవారు జనసంఘ నాయకులా, స్వతంత్రపార్టీ నాయకులా పి. యస్. పి నాయకులా కావాలి. వారింకా, ఇంకా గట్టి చర్యలు తీసుకోవాలనీ, సమర సన్నాహంలో వుండాలనీ వాదిస్తున్నారు సామరస్యం కోరిన కమ్యూనిస్టుల దేశభక్తిని పండిత నెహ్రూ శంకిస్తుంటే, ఆయన దేశరక్షణశక్తిని, ఉద్దేశాన్ని మరొకరు శంకిస్తున్నారు

కమ్యూనిస్టులు చైనాకు అనుకూలంగా మన దేశ సమైక్యతకు ద్రోహం చేస్తున్నారని పండిత నెహ్రూ అంటే, కాలవనీటి పంపకం విషయంలో "మన ప్రయోజనాలను పాకిస్తాన్ కు అమ్మివేస్తున్నారని" ప్రధాన మంత్రిపై మరొకరు వ్రాస్తున్నారు ఈ ఆరోపణలనే నమ్మవలసివస్తే, ఒక దేశానికి అనుకూలంగా అనటం దేశద్రోహం కాగా, మరొక దేశానికి అనుకూలంగా అనటం దేశభక్తి అవుతుందా!

భారతచైనా దేశాలమధ్య ఘర్షణ పేరిట ప్రణాళికలను ఎత్తివేయమని కొందరు కోరుతున్నారు ఎప్పుడు సామ్రాజ్యవాదుల శిబిరంలో చేరతామా అని మరికొందరు ఎదురుచూస్తున్నారు అంతకు ముందుగా పాకిస్తాన్ తో ఒప్పందానికి రావడం ఒకమార్గం అని ఇంకా కొందరు పొంచికూర్చున్నారు. మరోవైపు దురాక్రమణ దారని మనం నామకరణంచేసిన చైనా, చుట్టూ వున్న బర్మా, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్ లతో స్నేహపూర్వక ఒప్పందాలు చేసుకొని తన శాంతికాముక వాంఛను వెల్లడిస్తోంది

ఈ పరిస్థితుల్లో సర్దుబాటు ప్రయత్నాలే మనదేశానికి ప్రయోజనకరం. పాకిస్తాన్ తోనూ అంతే చైనాతోనూ అంతే. వయోవృద్ధులూ, సుప్రసిద్ధ దేశభక్తులూ అయిన శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ చెప్పినట్లు "పాకిస్తాన్ తో మనం రాజీపడటం సులభోపాయం. అలాగే చైనాతో కూడా పొత్తు కుదరాలనే ఆశించవచ్చు"

పోతే కమ్యూనిస్టుపార్టీపై నిందారోపణల విషయమా? గతంలో కమ్యూనిస్టులను పండిత నెహ్రూ పువ్వులతో పూజించిందీలేదు. ఇప్పుడలా చేయనిదీలేదు

నాడు ఆ పార్టీపై వేసిన అభాండాలకు అంతులేదు. రజాకార్లూ కమ్యూనిస్టులూ కలసిపోయారని ఒకప్పుడు ప్రచారంచేశారు. ఒక చేత్తో తుపాకీ మరొక చేత్తో మైకూ పుచ్చుకొని ఎన్నికల్లో ప్రచారంచేస్తున్నారని తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. కేరళలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వంపైనా అటువంటి అభాండాలే విసిరి ఆ ప్రభుత్వాన్ని రద్దుచేశారు అయినా కమ్యూనిస్టు పార్టీ న్యాయం తరపున నిలిచింది కనుక వెనక్కుపోనూలేదు. పండిత నెహ్రూ అన్నివేళలా చెబుతున్నది నిజమేనని ప్రజలు అనుకోవడమూలేదు.

— రవి.

పంజాబులో వరద బీభత్సం

55 మంది మృతి; అనేక గ్రామాలు జలమయం; రు 17 కోట్లు నష్టం

చండీఘర్, సెప్టెంబరు 2

పంజాబులో వివిధ ప్రాంతాలలో నదులు, కాల్వలు పొంగినందున అనేక పల్లెలు మునిగిపోయాయి. ఇంతవరకూ అందిన వార్తలనుబట్టి 55 మంది మరణించారనీ, నష్టం రు. 17 కోట్లవరకూ ఉండవచ్చుననీ తెలుస్తోంది.

రోహ్టక్ పట్టణం సమీపంలోని బద్రా కాల్వకు గండ్లు పడటంతో రైల్వే స్టేషన్ కు ప్రమాదం ఏర్పడింది. స్టేషన్లోనూ ఉన్న రెండు పంపింగు స్టేషన్లలో ఒకటి పనిచేయడం నిల్చిపోయింది రెండోది మునిగిపోకుండా చుట్టూ గట్లు నిర్మించుతున్నారు ఇది కూడా చెడిపోతే ఢిల్లీ రోహ్టక్ ల మధ్య నడిచే రైళ్ళ యింజన్లకు నీరులభ్యం కాదు.

సరిద్రపుర-బిధాన మధ్య, జఖల్-బరేటాల మధ్య పడిన గళ్ళను మరమ్మతు చేస్తున్నారు తాత్కాలికంగా ఢిల్లీ-ఫిరోజ్ పూర్ రైళ్ళు పానిపట్టు, అంబాలా మీదుగా నడిపిస్తున్నారు.

ఇప్పటికి 11 రోజులుగా జఖల్-లెహ్రాగాగ, సంగ్రూర్-సునమ్ సెక్షన్లలో బస్సు నడవడంలేదు

రోహ్టక్ పట్టణాన్ని వరదప్రమాదం నుండిరక్షించడానికి సైనికులు వచ్చారు పాడికేంద్రం శరణార్థుల బట్టలకొట్లు రామలీలా మైదానం మునిగిపోయాయి పల్లపు ప్రాంతాలనుండి ప్రజలను సురక్షిత స్థానాలకు చేరుస్తున్నారు. కాలువకు పడిన గండిని పూడ్చడానికి, మురుగు కాల్వలద్వారా ఎక్కువవుతున్న నీటిని ఆపడానికి సైనికులు, అధికారులు కృషి చేస్తున్నారు.

రోహ్టక్ జిల్లాలో 15 గ్రామాలు నీట మునిగిపోయాయనీ, మరో 600 గ్రామాలు కూడా వరదదెబ్బ తిన్నాయనీ, మాజీమంత్రి ప్రొఫెసర్ సింగ్ తెలియజేశారు దాదాపు 10 లక్షల ఎకరాలు నీటమునిగిపోయాయనీ, ఇందువలన నాల్గుకోట్ల నష్టం ఉండవచ్చుననీ తెలిపారు

నేడే నెహ్రూ పర్యటన

పార్లమెంటు పంజాబు సభ్యులు న్యూఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకొని పంజాబు వరద పరిస్థితులను గురించి తెలియజేశారు శ్రీ నెహ్రూ వరద ప్రాంతాలను విమాన పర్యటన ద్వారా పరిశీలించుతారని తెలుస్తుంది. రక్షణశాఖా మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఉన్నత సైనికోద్యోగులతో కలసి రోహ్టక్ పట్టణాన్ని చూస్తారని తెలుస్తోంది

బియాస్ నది పొంగు

బియాస్ నది మిర్తల్, డేరా, గోపిపూర్ వద్ద గట్లు తెంచుకొని ప్రవహిస్తున్నది ఘగ్గర్ నది మట్టం కూడా పెరుగుతూంది.

ఉత్తర బీహార్లో

పాట్నా, సెప్టెంబరు 2

ఉత్తర బీహారులో అధిక వర్షాల వల్ల అనేక నదులు పొంగాయి చాలా ప్రాంతాల్లో పంటలు మునిగిపోయాయి. మంగేర్ జిల్లా ఖగారియా సబ్ డివిజన్లో తగ్గుముఖం పట్టిన గంగా నది తిరిగిపొంగుతోంది. గండక నది పొంగడంవలన దాదాపు 25 చదరపు మైళ్ళ ప్రాంతం మునిగిపోయింది

ఒరిస్సాలో పరిస్థితి

కటక్, సెప్టెంబరు 2

ఒరిస్సాలోని సువర్ణరేఖ, సలంది, వైతరణి బ్రాహ్మణి నదులు మళ్లీ మూడోవసారి పొంగి అనేక గ్రామాలను ముంచి వేశాయి అయితే ఇప్పుడు వరద తీస్తున్నదని రెవెన్యూమంత్రి శ్రీ సత్యప్రియమహంతి తెలియజేశారు

ఒరిస్సాలో ఇటీవల సంభవించిన వరద కష్టాలు తీరి భర్తీకావాలంటే కనీసం 25 సంవత్సరాలైనా పడుతుందని ఇటీవల ఆ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎస్ ఎన్ ద్వివేది ఇక్కడ అన్నారు కేంద్రప్రభుత్వం ఒరిస్సా వరదల విషయంలో ఏమీ పట్టించుకోనందుకు తీవ్రంగా నిరసించారు

బ్రహ్మపుత్రలో వరదలు

డిబ్రూగర్, సెప్టెంబరు 2

బ్రహ్మపుత్రనది ఎగువభాగాన అధిక వర్షాలు పడడంతో బ్రహ్మపుత్రా, దాని ఉపనదులు పొంగుతున్నాయి

బ్రహ్మపుత్రలో నీటిమట్టం ప్రమాద స్థాయి దాటింది.

ప్రపంచశాంతికృషిలో చైనా చిత్తశుద్ధి

తాము ఆసియాదేశాలతో చేసుకొన్న స్నేహ ఒడంబడికలే రుజువని చౌఎన్ లై

పెకింగ్, సెప్టెంబర్ 2

ఆసియా రాజ్యాలతో ఇటీవల చైనా చేసుకొన్న స్నేహ ఒడంబడికలు "ప్రపంచ శాంతిని కాపాడటానికి చైనా ప్రజలు చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాలకు అత్యుత్తమ నిదర్శనం" అని నేడు చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఉద్ఘాటించారు.

ఉత్తరవియత్నాం 15వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జరిగిన విందుకు హాజరైన చైనా నాయకులలో చౌ ఒకరు. ఈ విందుకు చైనా ముఖ్యనాయకులంతా వచ్చారు.

వియత్నాం ఇంకా విభజింపబడి ఉండటానికి కారణమైన అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, వియత్నాం ప్రజలు సాగించే పోరాటాన్ని తమ ప్రజలు బలపరచుతారని చౌ-ఎన్-లై అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

జెనీవా ఒడంబడికను చైనా మొదటి నుండీ ఖచ్చితంగా అమలు జరిపింది వియత్నాం శాంతియుతంగా ఐక్యం కావాలని కోరింది. కాంబోడియా ప్రభుత్వం అవలంబించిన శాంతి తటస్థ విధానాన్ని బలపరచింది శాంతియుతమైన, తటస్థమైన లావోస్ తో స్నేహసంబంధాలను పెట్టుకోడానికి చైనా తన సంసిద్ధతను పదే పదే వ్యక్తపరచింది

యెమెన్, బర్మా, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్ లతో చైనా స్నేహఒడంబడికలు చేసుకోవడం, ఇరుపక్షాలకు లాభదాయకం మాత్రమేగాక, శాంతి ప్రదేశాన్ని విస్తరింపచేయడమేగాక, సామ్రాజ్యవాదుల దురాక్రమణను, విస్తరణను అణచివేస్తుంది.

ఆసియా శాంతినీ, ప్రపంచ శాంతినీ రక్షించడానికి చైనా ప్రజలు చిత్తశుద్ధితో కృషి చేశారనడానికి ఇవన్నీ అతి స్పష్టమైన ఉదాహరణలు - అని చౌ-ఎన్-లై అన్నారు.

'ఐక్, మాక్ లను కలుసుకోవడానికి సంతోషిస్తాను'

— క్రుశ్చేవ్

లండన్, సెప్టెంబరు 2

అమెరికా అధ్యక్షులు ఐసెన్ హోవర్, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ తదితర పశ్చిమ నాయకులు వచ్చే ఐరాస సర్వసభ్య సమావేశానికి వచ్చిన పక్షంలో వారిని కలుసుకోవడానికి సంతోషిస్తాను అని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు అన్నారు. హెల్సింకీకి వెళ్తూ క్రుశ్చేవ్ రైలు ఫిన్నిష్ సరిహద్దుల్లో ఆగినప్పుడు ఆయనను ఒక విలేకరి ప్రశ్నించగా పై సమాధానం చెప్పారు

సోషలిస్టు దేశాలతో లావోస్ మిత్రత్వం

కాంగ్ లీ ప్రకటన; కొత్త ప్రభుత్వ పదవీస్వీకారం

వియంటియాన్, సెప్టెంబరు 2

లావోస్లో తటస్థ విదేశాంగ విధానాన్ని అనుసరించే సౌవన్నా ఫౌమా నాయకత్వాన ప్రభుత్వం నేడు పదవీ స్వీకారం చేసింది. ఇందులో 14 మంది మంత్రులున్నారు. అయితే యీ పదవీ స్వీకరణ సందర్భంలో ఉపప్రధాన మంత్రి, పూర్వం విప్లవవ్యతిరేక ముఠా నాయకుడూ అయిన జనరల్ ఫౌమీనో సవాన్ ఆయనతోపాటు ఆర్థికవ్యవహారాల మంత్రి హాజరు కాలేదు.

గత మాసంలో పశ్చిమరాజ్యాలకు అనుకూలంగావున్న మంత్రివర్గాన్ని త్రోసిపుచ్చుతూ విప్లవ తిరుగుబాటును లేవదీసిన గాలిగుమ్మటపు సేనల నాయకుడు కెప్టెన్ కాంగ్ లీ నిన్న రేడియోలో ప్రసంగిస్తూ సోవియట్ దేశాన్ని సోషలిస్టు దేశాలకు ప్రతినిధిగా సౌవన్నా నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం గుర్తిస్తుందని చెప్పారు

చైనా, ఉత్తర వియత్నాం దేశాలతో ప్రస్తుతానికి న్యాయ నిబంధనల రీత్యా సంబంధాలు పెట్టుకోబోవడం లేదనీ, కానీ వాస్తవంలో యీ రెండు పొరుగు దేశాలతోను స్నేహసంబంధాలు ఏర్పరచుకోగలమనీ చెప్పారు

దేశ ఐక్యతను కాపాడడానికి గతాన్ని మరచిపోయి అందరు ఏకంగా కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు

నిన్న వియంటియాన్ రేడియో ఒక ప్రకటనచేస్తూ పాథెట్ లావో పార్టీ నాయకుడు ప్రస్తుతం అజ్ఞాతంలో వుంటూన్న విప్లవశక్తుల అధినేత అయిన సోఫానో వాంగ్ రాకుమారుడు సంప్రదింపులకు రావలసిందిగా ప్రధాని సౌవన్నా ఫౌమాను ఆహ్వానించారని తెలిపింది.

అస్సాంపై లోక్ సభ చర్చ

(8వ పేజీ తరువాయి)

ఆమోదించి వుండలేదు అయినా కొట్లాటలవల్ల జరిగిన విధ్వంసం మాత్రం ఎక్కువే గ్రామాలకు గ్రామాలే ధ్వంసం అయినాయి వేలాది ప్రజలు నిరాశ్రయులైనారు అనేక సందర్భాలలో ఈ చర్యలకు పూనుకున్నవారు విద్యాబుద్ధులున్నవారే అనేక ప్రాంతాలలో కల్లోల బాధితులకు ఆశ్రయమిచ్చింది అస్సామీయులే. ఈవిషయం నేను స్వయంగా చూశాను. పునరావాస కార్యక్రమం సక్రమంగా జరిగేటట్లు చూడ్డానికి కేంద్రంనుండి ఒకరిని అస్సాం పంపాలని ప్రధానమంత్రికి సూచించాను.

మాజీమంత్రి శ్రీ త్యాగి మాట్లాడుతూ, దేశంలో శాంతిభద్రతలంటే గౌరవం నశించినందుకు విచారం వెలిబుచ్చారు దేశంలో శాంతిభద్రతలు నెలకొనేందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన అర్థించారు.

అస్సాంఘటనలు దేశానికి ఏర్పడ్డ మహా విపత్తు అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల్ని నెలకొల్పలేక విఫలమయిన తరువాత కూడా అస్సాం మంత్రివర్గాన్ని పునర్నిర్మించనందుకు ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు

జీపు కేసు వ్యవహారం ఫైసలైందని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

జీపు కేసు వ్యవహారం పరిష్కారమైనట్లేనని ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో తెలియజేశారు.

రెండు కంట్రాక్టుల విషయమై ప్రభుత్వంపై ఆరోపణలు తెచ్చిన వారు ఈ పరిష్కారంక్రింద తమ వాదనలను వదులుకున్నారని ఆయన తెలిపారు ఈ వ్యవహారాన్ని రెండు మధ్యవర్తి సంఘాలు దీర్ఘకాలంగా చర్చించాయి ప్రతివాదులపై ప్రభుత్వం తన దావాలను కూడా ఉపసంహరించుకున్నది.

ఒలింపిక్ పందెములు

[మొదటి పేజీ తరువాయి]

భారత ఎథలెట్టుల వైఫల్యం

లాంగ్ జంపులో తొలిరౌండులోనే భారతీయులైన సత్యనారాయణ, మీర్వా సింగ్ నెగ్గలేదు. 24 అ 8½ అం దూకవలసిందానికి, సత్యనారాయణ 1 అ 7/8 అం తక్కువ దూకాడు. మీర్వా సింగ్ 22 అ ⅛ అం దూకాడు దీంతో భారత ఎథలెట్లల్లో సగం మంది అర్హత కోల్పోయినట్లే

లాంగ్ జంపులో అమెరికన్ గెల్పు

అమెరికన్ రాల్ఫ్ బోస్టన్ లాంగ్ జంపులో బంగారు పతకాన్ని సాధించాడు. రజిత పతకం మరో అమెరికన్ రాబర్ట్స్ న్ కూ, కంచుపతకం రష్యన్ ఇగార్ టెర్ ఓవనేస్యాన్ కూ దక్కాయి

మహిళల వందమీటర్ల రిలే ఈత పోటీలో అమెరికా జట్టుకు బంగారు పతకం లభించింది ఆస్ట్రేలియాకు రజిత పతకమూ లభించింది

జట్టుకత్తిసాములో రష్యాకు బంగారుపతకం

జట్టుకత్తి సాములో సోవియట్ రష్యా జట్టుకు బంగారు పతకమూ, ఇటలీకి రజితపతకమూ, జర్మనీకి కంచు పతకమూ లభించాయి

ఈతలో అమెరికాకు బంగారు పతకం

పురుషుల రెండు వందల మీటర్ల సీతాకోకచిలుక తరహాయీతలో అమెరికన్ ట్రాయ్ కు బంగారు పతకం లభించింది రజిత పతకం ఆస్ట్రేలియన్ హేస్ కూ, కంచుపతకం అమెరికన్ జిలాండర్ కూ లభించాయి

హర్డిల్సులో అమెరికన్ల ఘనత

పురుషుల 4 వందల మీటర్ల హర్డిల్సు పరుగులో బంగారుపతకం అమెరికన్ గ్లెన్ డేవిస్ కు లభించింది రజిత కంచు పతకాలూ అమెరికన్లకే లభించాయి

న్యూజిలాండుకు ప్రథమ బంగారు పతకం

పురుషుల 8 వందల మీటర్ల పరుగులో న్యూజిలాండు దేశస్థుడు పీటర్ స్నెల్ కొత్త రికార్డు స్థాపించి తన దేశానికి ప్రథమ బంగారు పతకాన్ని సంపాదించాడు. బెల్జియన్ కు రజిత పతకమూ, వెస్టిండియన్ కు కంచు పతకమూ లభించాయి

ఫుట్ బాల్ లో సెమి ఫైనల్ దశ

ఫుట్ బాల్ పోటీలో సెమిఫైనల్సు దశ వచ్చింది. ఈ సెమి ఫైనల్సు పోటీలకు అర్హత సంపాదించిన వాళ్లు కేవలం హంగరీ, ఇటలీ, యుగోస్లావియా, డెన్మార్కు. హంగరీ, డెన్మార్కుతోనూ, ఇటలీ, యుగోస్లావియాతోనూ ఆడవలసి ఉంది

రెండవ రౌండులో భారతవస్తాదులవిజయం

రోమ్, సెప్టెంబరు 2

మిడిల్ వెయిట్ తరగతి కుస్తీ పోటీల రెండవ రౌండులో భారత ప్రతినిధి మాధవసింగ్ ఇటలీకి చెందిన జి గరపానిని ఓడించాడు

లైట్ వెయిట్ తరగతి కుస్తీపోటీల రెండవ రౌండులో భారతవస్తాదు గ్యాన్ ప్రకాష్ పాయింట్ల తేడాతో క్యూబాకు చెందిన ఓ. యానెజ్ ను ఓడించాడు.

ఇంకొక భారతీయ వస్తాదు ఉదయ్ చంద్ పాయింట్ల తేడాతో రష్యాకు చెందిన బలావద్జే చేతిలో ఓడిపోయాడు.

ఒలింపిక్ పోటీలలో వివిధ దేశాలకు లభించిన పతకాలు

రోమ్, సెప్టెంబరు 3

	బం	ర	కం
రష్యా	15	5	10
అమెరికా	14	11	6
ఇటలీ	5	8	1
ఆస్ట్రేలియా	4	2	8
జర్మనీ	5	10	4
హంగరీ	8	5	2
టర్కీ	8	1	0
రుమేనియా	1	1	2
స్వీడన్	1	0	2
బ్రిటను	1	0	8
డెన్మార్కు	1	0	1
బల్గేరియా	1	0	1
జపాను	0	8	1
పోలెండు	0	1	2
బెల్జియం	0	2	1
హాలెండు	0	1	1
అరబ్బు రిపబ్లిక్	0	1	0
యుగోస్లావియా	0	1	0
బ్రెజిల్	0	0	1
మెక్సికో	0	0	1
చెకోస్లోవేకియా	0	0	1
ఇరాన్	0	0	1
ఫ్రాన్సు	0	0	1
న్యూజిలాండ్	1	0	0
వెస్టిండీస్	0	0	1

(గమనిక బం - బంగారం, ర - రజతము, కం - కంచు)

అమెరికా యువతి ఘనత

రోమ్, సెప్టెంబర్ 2

శైశవకాలంలో రోగ బాధపడి ఏడేళ్ల వరకూ నడవలేక పోయిన విల్మా రుడాల్ఫ్ అనే అమెరికా నీగ్రో విద్యార్థిని నేడు ప్రపంచంలో కల్లా అతివేగంగా పరుగెత్తగల వనితగా ఘనత కెక్కింది. ఈమె వయస్సు 20 ఏళ్ళు రోమ్ లో ఒలింపిక్ పోటీలలో 100 మీటర్ల పరుగులో ఈమె విజయం సాధించింది.

రష్యాకు మరో రెండు బంగారు పతకాలు

రోమ్, సెప్టెంబరు 2

రష్యావనిత తమారాప్రెస్, మహిళల షాట్ పుట్ పోటీలో బంగారు పతకం గెల్చుకుంది.

20 కిలోమీటర్ల నడక పోటీలో వ్లాదిమిర్ గొలుబ్నిచీ బంగారుపతకం సంపాదించుకున్నాడు.

800 మీటర్ల పోటీ

800 మీటర్ల పోటీలో న్యూజిలాండ్ కు చెందిన పీటర్ స్నెల్ బంగారు పతకాన్ని పొందాడు

ఈతలో అమెరికన్ల ప్రతిభ

పురుషుల హైడైవింగ్ పోటీలో అమెరికాకు చెందిన బాబ్ వెబ్ స్టర్ కు బంగారు పతకం లభించింది.

మరో అమెరికన్ టోబియాన్ కు రజిత పతకమూ, బ్రిటను బాలుడు (16 ఏండ్లు) బ్రియాన్ ఫెల్ప్స్ కు కంచుపతకమూ లభించాయి

మిల్ఖాసింగ్

మిల్ఖాసింగ్ 2 వందల మీటర్ల పరుగులో నేడు పాల్గొనలేదు.

మూడో ప్రణాళికలో రు.140 కోట్లు

చేనేతకు కేటాయించాలని ప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గం సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 2

చేనేత అభివృద్ధికై తృతీయ ప్రణాళికలో రు. 140 కోట్లు కేటాయించాలని ఇక్కడ రెండు రోజులుగా సమావేశమవుతున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గం నేడు తీర్మానించింది. నూలు మిల్లులను జాతీయం చేసేందుకు కేంద్రప్రభుత్వం ఒక సంఘాన్ని వేయాలని కోరారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేటితో ముగిసింది

చేనేతపరిశ్రమకు అఖిలభారత స్థాయిలో జాతీయమండలిని ఏర్పాటు చేయాలనీ, నూలుమిల్లులను జాతీయం చేసేందుకై కేంద్రప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించాలనీ కార్యవర్గం విజ్ఞప్తిచేసింది చేనేతకు కేటాయించిన రు. 31 కోట్లు ఎంతమాత్రం చాలదనీ, ఈ మొత్తం రెండో ప్రణాళికలో కన్నా తక్కువనీ, అందువేత తృతీయ ప్రణాళికలో కనీసం రు 140 కోట్లయినా కేటాయించాలనీ సూచించింది.

జౌళిమిల్లుల్లో 7 లక్షలమంది పని చేస్తుండగా చేనేత పరిశ్రమక్రింద 3 కోట్లమంది పనిచేస్తున్నారని అందువల్ల ఈ మొత్తం అవసరమని కార్యవర్గంభావించింది ఉత్పత్తిఎంత, ఉపాధిసౌకర్యాలు ఎంత అన్న విషయాన్ని ఎక్కువ కల్పించే కేంద్ర ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవడం అవసరం. చేనేత పరిశ్రమలో మరమగ్గాలు ప్రవేశపెట్టరాదని కూడా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. నూలు ధరలు తగ్గించడానికి ప్రభుత్వం ఏ చర్యలూ తీసుకోనందుకు విమర్శించింది.

అస్సాం కల్లోలంలో జరిగిన దారుణ విధ్వంసం

సిగ్గుచేటైన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

రాష్ట్రనాయకుడు శ్రీ ఫణిబోరా జరిపిన గోష్ఠిలో, పరిస్థితి వివరణ

అస్సాం రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఫణిబోరా 'అస్సాం రాష్ట్రము'లో ఏర్పడిన భీకర పరిస్థితికి తీవ్రంగా ఆందోళన చెందారు. బ్రహ్మపుత్రానది కలుగచేసిన దారుణ విధ్వంసానికన్నా, సోదర కలహం మరింత దారుణంగా ఉందని ఆయన అన్నారు. ఆయన కళ్లు విచారంతో నిండి ఉన్నాయి. అయినప్పటికీ, నేనాయనను పలకరించినపుడు మాట్లాడారు. వెర్రి ఆవేశంతో నిండి ఉన్న జన సందోహం నుండి, నెమ్మది నెమ్మదిగా ఉదాత్త భావంతోనూ, ఆత్మవిశ్వాసంతోనూ, ప్రశాంతంగానూ బయట పడుతున్నవారి ఉదాహరణలు ఆయన నాతో చెప్పారు,

శ్రీ ఫణిబోరా భారత కమ్యూనిస్టుతప్ప మరో గత్యంతరంలేని రీతిలో సమితి కార్యనిర్వాహక సభ్యులు అస్సాం పరిస్థితిని స్వయంగా ఆయన దిగి తెలుసుకునేందుకు వెళ్ళినప్పుడు, ఆయన నాతో అస్సాం కల్లోలాన్ని గురించి ఈ విధంగా చెప్పారు

అస్సాం నుండి బెంగాలీలు తరలిపోవడం ఆగిపోలేదు వారిలో చాలామంది, చివరకు వ్యక్తిగతంగా ఏ విధమైన నష్టం జరగని వారు కూడా, అస్సాంలోను నుండి తరలిపోతున్నారు తమది అనుకున్న వాటిని వదలి, ఎక్కడికో దూరంగా పోతున్న వారి విషాదపూరితగాథ కొనసాగుతూనే ఉంది

అయినప్పటికీ, తనకుగల శక్తికి భూమిమాత్రం, కాందిశీకుల శిబిరాల్లో ఉన్న వారిని తిరిగివచ్చేందుకు ఆతృతను కల్గిస్తోంది. ఇది 'అస్' పంట తరుణం. తమ భూముల్లోకి వచ్చి తమ శక్తినంతటినీ భూమిపై ధారపోసి, పండించాలని రైతుల కుండి. నేను నాటికి 75 శిబిరాలను చూచాను అక్కడ ప్రతిచోట ఈ ఆతృత వారిలో కన్పిస్తూంది

కాని, అన్నిటికన్నా సిగ్గుచేటయిన విషయమేమంటే, కావలసిన అత్యవసర ఏర్పాట్లు కూడాచేయకపోవడం. అందువల్ల వారెలా తిరిగివస్తారు? సహజంగా అందువలన యీ తరలిపోవడం కొనసాగుతూనే ఉంది.

అస్సామీల వైఖరిపై ప్రశ్నించగా, ఈ విషయం తాను తర్వాత చెప్తాననీ, కాని ఇప్పుడుమాత్రం వారిలో మార్పు వచ్చిందని తాను చెప్పగలనని శ్రీ ఫణిబోరా అన్నారు. ఆయనింకా యీ విధంగా చెప్పారు

ఆగస్టు మొదటి వారంలోనే, గ్రామస్థుల్లోనూ, విద్యార్థుల్లోనూ ఏర్పడిన సంకోచం తొలగి, క్రమ క్రమంగా పునరావాస కార్యక్రమానికి తోడ్పడాలన్న వైఖరి వారిలో గోచరించిందని చెప్పవచ్చు. అది చాల శుభదాయక లక్షణం ఆ లక్షణాన్ని గురించి ఏమాత్రం బయటకు తెలియడంలేదు.

ఆర్థిక పునాది ఛిన్నాభిన్నం

పునరావాస కార్యక్రమాన్ని త్వరితగతిని ముందుకు తీసుకు పోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడం వల్లనేగాక, అస్సాంనుండి తరలిపోయే వారి సంఖ్య పెరుగుతూండడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి అస్సాంలో చాలమంది బెంగాలీల ఆర్థిక వనరులు పూర్తిగా ధ్వంసంచేయబడ్డాయి. ఉదాహరణకు, పట్టణంగుల్లో చాలామంది తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చిన కాందిశీకులు. వారికిగల సర్వస్వమూ - పనిముట్లూ, యిండ్లూ, అన్నీ ధ్వంసం చేయబడ్డాయి. వారు తిరిగి ఎలా వస్తారు?

కోటువారీ కార్మికుల్లో బెంగాలీలు చాలమంది ఉన్నారు వారు అస్సామీలవద్ద పనిచేసేవారు వారికున్నదంతా పోగొట్టుకున్నారు. అంతే కాదు. ఒకవేళ తిరిగివచ్చినా తాము సురక్షితంగా ఉంటామనే విశ్వాసమూ, తిరిగివస్తే ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మిక వారికి సహజంగానే లేదు.

అదే విధంగా దుకాణదారులు చిన్న వ్యాపారస్థులసంగతి అంతే చిన్న చిన్న పట్టణాల్లోనూ, మార్కెట్టు ప్రాంతాల్లోనూ, జనసంఖ్యలో చాల ఎక్కువభాగంవారే. లూటీలు చేసిన వారికి, విధ్వంసకుల ప్రత్యేక లక్ష్యానికి వీరంతా గురిఅయ్యారు. వారికికూడా తిరిగిరావాలంటే చాల కష్టమైనపనే ఇక బెంగాలీ మధ్యతరగతివారిసంగతి వారిలో యిండ్లూ, ఆస్తి పోనివారి విషయం చూడాలంటే, పారిపోవడం వారిని దారుణ అవమానాలకు గురిచేశారు తత్ఫలితంగా, యావత్తు విద్యావిధానమంతా, స్తంభించిపోవడం బాధాకరం. పాఠశాల భవనాలు యధాతథంగా ఉన్న వాటిల్లో కూడా ఉపాధ్యాయులు లేరు.

ఈ సంఘటనల మొత్తం ఫలితం ఏమంటే, స్వయంగా ఏమీ నష్టపోని బెంగాలీలు కూడా, ఇప్పుడు వెళ్ళిపోతూండడం. భయమూ, జీవన విచ్ఛిత్తి ఈ వలసకు తోడ్పడే కారణాలు

శ్రీ ఫణిబోరా, ఆగ్రహపూరితులై యీ విధంగా చెప్పారు

ఇంకా కొనసాగుతూన్న వలసకు కారణాలివి మాత్రమే కాదు అస్సామీల్లో ఉన్న సాంఘిక వ్యతిరేక, రాడికల్ శక్తులు కూడా కారణం ప్రశాంతత, శాంతి ఏర్పడాలన్న వాంఛ, అవి ఏర్పడలేదన్న ఆతృత వాళ్ళకేకోశానా లేదు బెంగాలీలు తిరిగి రావడానికి తోడ్పడాలన్న బాధ్యత వాళ్లకేముంది? ఆ రాడికల్సు భాషాసమస్యలో గాని, చివరకు రాజకీయాల్లో గాని ఆసక్తిలేదు. వాళ్లకున్న ఆసక్తి అల్లా ఒకటే ఒకటి లూటీలకు అవకాశాలు కావాలి వాళ్ళకు

మరీ విచారకరమైన విషయమేమంటే, పి. యస్. పి, కాంగ్రెసు పార్టీల్లోకొంతమంది, అస్సాం పత్రికల్లో కొన్ని ఈ రాడికల్సూ, సాంఘిక వ్యతిరేక శక్తులనూ తమ వైపు ఉంచుకోవడానికి ఆతృత పడుతున్నాయి జరిగిన కొట్లాటలేమీ చెడ్డవిగావనీ, కాకపోతే అతిగా జరగటమే మంచిది కాదనేది వారివైఖరి వారు బోధించిన ఈ 'శ్రుతిమించిన చర్యలు' నివారించదలచుకుంటే, అంతా బాగానే ఉండేది.

కమ్యూనిస్టుపార్టీ, ఒకవర్గం కాంగ్రెసువాదులూ తీసుకున్న సిద్ధాంతవైఖరి పురోగమనంలో యీ సాంఘిక వ్యతిరేక శక్తులకు కల్గుతూన్న నిరుత్సాహాన్ని నిలబెట్టేందుకు వారు నీచమైన ప్రయత్నం చేస్తున్నారు. ఈ సిద్ధాంత కార్యక్రమం అస్సాం మంచిపేరును తగులబెట్టినవారిని ఎదుర్కొంటుంది. మామూలు పరిస్థితి ఏర్పడేందుకు కవసరమైన భౌతిక, మానసిక పరిస్థితులను సృష్టించేందుకై అస్సామీలు సంసిద్ధం కావాలని ఆ సిద్ధాంత కార్యక్రమం పిలుపిచ్చింది.

నిరంకుశ యంత్రాంగం పాత్ర

నిరంకుశ ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యమూ, దానికిగల అసహ్యభావమూ, అస్సాం సమాజపు చెత్తాచెదార శక్తులకు ప్రోత్సాహమిస్తున్నాయి. బెంగాలీలకున్న భయాన్ని పోగొట్టి, ఈ విధ్వంసానికి గురైనవారికి తోడ్పడం పోయి, అధికారులు శిబిరాలను మూసివేయడంలో చురుగ్గా పని చేసి, శిబిరాల్లో ఉన్నవారిని బలవంతంగా బయటకు పంపివేయడమో, లేక వారికి రేషన్లు ఆపివేయడమో చేస్తున్నారు. స్వస్థలానికి తిరిగి వచ్చేటందుకు సహాయపడకపోగా, అటువంటి చర్యలు శరణార్థులు పశ్చిమ బెంగాలుకు పోయేటట్లు చేశాయి దాంతో పరిస్థితులు మరింత అధ్వాన్నమైనాయి.

ఈ ఉద్రిక్తతను నిలబెట్టుటకూ, గాయం మానకుండా ఉండేందుకూ పశ్చిమ బెంగాల పత్రికలుకూడా, అస్సాం పత్రికల్తో పోటీ పడుతున్నాయి అవి, ఏవో వార్తలను, అసంభవమైనవీ, ఘోరంతలు చేసినవాటినీ ప్రకటించాయి కొన్ని అసంబద్ధమైన కథలను కూడ కల్పించి ప్రచురించాయి.

ఉదాహరణకు హిందూస్తాన్ స్టాండర్డ్' పత్రిక వార్తతో పాటు, ఒక బొమ్మ ప్రచురించింది తమ కళ్లముందే తమ బిడ్డలను కాల్చి చంపేస్తుంటేవలన మహారాష్ట్ర దంపతులకు మతి చలించినట్లు ఆ పత్రిక ప్రకటించింది ఈ వార్త, శుద్ధ అబద్ధం. అంతేకాదు. ఆ విధమైన అబద్ధవార్తలు ప్రచురించి, ఉద్రేకాలను రెచ్చగొట్టటం నీచమైన నేరంకూడాను

అలాంటివార్తలు ప్రచురించి ప్రజల్లో నిరుత్సాహాన్ని, భయాన్ని కల్గించి, పశ్చిమ బెంగాల్లోకూడా యీ అన్నదమ్ములమధ్య యుద్ధాన్ని లేవాలన్నదే వారిలక్ష్యం. యీవిధంగా, అస్సాంలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలన్న వారి లక్ష్యప్రకటనను యీవిధంగా సాధించుకోవచ్చుననుకున్నారు అదే విధంగా పశ్చిమ బెంగాల్లోకూడా రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టే పరిస్థితిని తీసుకురావాలంటే అక్కడకూడా కొట్లాటలు తీసుకురావాలనేది వారి యత్నం

జాతిదురభిమానంగల పశ్చిమ బెంగాలు పత్రికలు కమ్యూనిస్టు పార్టీపై ప్రత్యేకంగా దాడి తలపెట్టాయి. చివరకు నెహ్రూ కూడా, తన పార్టీవారినీ, పి. యస్. పి వారినీ ఖండించారేగాని, కమ్యూనిస్టు పార్టీని అనలేకపోయారు, కమ్యూనిస్టుపార్టీ బలహీనంగా ఉండుటవలన కొట్లాటలను ఆపలేకపోయింది. అయినప్పటికీ, జాతీయదురభిమానంలేని శక్తిగా కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రంలో చాలమంది ప్రజల మన్ననలనూ, విశ్వాసాన్ని చూరగొన్నది. ప్రజలకు కమ్యూనిస్టు పార్టీపై కల్గిన యీ సద్భావాన్ని, అంతనూ తుడిచివేయాలని పశ్చిమ బెంగాల్ పత్రికలు ప్రయత్నిస్తున్నాయి. దాని ఫలితం బెంగాలీలపై అభిమానం పేరుతో సాగుతున్న ఈ పత్రికా దాడి వలన వాస్తవంగా జరిగేది ఏమిటనగా అస్సాంలోగల బెంగాలీలకు మరింత కష్టాలను కల్గించడమూ, వారిలోగల విశ్వాసాన్ని పోగొట్టడమూ

రచన.
శ్రీ మోహిత్ సేన్

సిగ్గూ ఎగ్గూ లేని నింద

దుర్బుద్ధితో కొంతమంది పాత్రికేయులు శ్రీ ఫణిబోరాను వ్యక్తిగతంగా విమర్శించటం మొదలుపెట్టారు అస్సాంలో శ్రీ ఫణిబోరాను బెంగాలీలకు చెందిన దళారీ అనీ, అందుకు నిదర్శనం ఆయన బెంగాలీని వివాహమాడడమేననీ సిగ్గులేకుండా ఉదహరించారు. ఇక, పశ్చిమ బెంగాల్లో అభివృద్ధి నిరోధక పత్రికలు, ఆయన తన నియోజక వర్గమైన నౌగాంగ్‌లో కొట్లాటలు జరిగినపుడు కనపడలేదన్న విషయంపై పెద్ద రాద్ధాంతాన్ని లేవదీశాయి ఆ కొట్లాటలు పిచ్చెకాన్ని ఆపేందుకు కాయన ఆందోళన చెందలేదని ఆ పత్రికల దెప్పిపొడుపు.

అయినా, ఈ విషయంలో వివరణ ఎక్కువగా అక్కర్లేదు జూలైమాసం తొలి రోజుల్లో గౌహతిలో జరుగుతున్న రాష్ట్రకమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశంలో శ్రీ ఫణిబోరా ఉన్నారు ఈ కల్లోలాన్ని ఎట్లాగైనా ఆపాలని సహజంగా కమ్యూనిస్టు పార్టీకి ఆదుర్దాగానేఉంది నగరంలో తీవ్రమైన సంఘటనలు జరుగకుండా చూచేందుకు శ్రీ ఫణిబోరా రాత్రింబగళ్ళు ఆయన యించుమించు నగరంలోనే గడిపారు గౌహతిలో మరీ అధ్వాన్నంగానున్న రోజులవి

బలిష్ఠమైన పార్టీ నాయకత్వం వలన, అన్ని పార్టీల్లోనూఉన్న మంచి శక్తులను సమీకరించడం సాధ్యపడింది శాంతిని కాపాడవలసిందిగా, ఈ శ్వేత కల్లోలం పిచ్చిలో పడకుండా ఉండవలసిందిగా ప్రజలకు, కమ్యూనిస్టుపార్టీ, పి. యస్. పి, కాంగ్రెసు పార్టీలు సంయుక్తంగా ప్రకటన చేశాయి విద్యార్థులను సమీకరించి, శాంతి దళాలను నిర్మించారు విద్యార్థుల హాస్టళ్ళలో పోలీసుల కాల్పులవలన, ఈ ప్రజానురంజకమైన కార్యక్రమం ధ్వంసమైంది.

పరిస్థితి నానాటికి అధ్వాన్నమవుతోంది. పరిస్థితిని అదుపులో పెట్టలేని అధికారుల అసమర్థత కనపడింది. అప్పుడు కమ్యూనిస్టు పార్టీ, శ్రీ ఫణిబోరాను షిల్లాంగ్ పంపి ముఖ్యమంత్రినీ, హోంమంత్రినీ కలుసుకుని, ఈ విషయంలో ప్రభుత్వం సత్వరం కదిలేటట్లు చేయడానికి నిర్ణయించింది. అనాడు జూలై 5 వ తేదీ నౌగాంగ్ కూడ కల్లోలంలో ఉందని ఆ జూలై 5 వ తారీఖున ముఖ్యమంత్రి శ్రీ ఫణిబోరాకు చెప్పారు. రవాణా సౌకర్యాలు భగ్నమైనప్పటికీ, శ్రీ బోరా ఏదో విధంగా నౌగాంగ్ వచ్చారు. అప్పటికేముంది? పరిస్థితే చేయి దాటి పోయింది.

పైన చెప్పిన వాస్తవాలను తేలిగ్గా తెలుసుకోవచ్చు. కాని పశ్చిమ బెంగాల్‌లో ఉన్న శ్వేతస్వాముల వాస్తవాలను తెలుసుకునేందుకు బాధలేకపోయింది సరికదా కల్లోలప్రాంతాలకు అస్సాం కమ్యూనిస్టు నాయకుడు ఎక్కడో దూరంగా ఉన్నాడని నమ్మించడానికి ప్రయత్నించాయి ఆ పత్రికలు ప్రకటించే తప్పుడు వార్తల్లో యీతరహా వార్త ఒక నమూనా.

ప్రధాన సమస్య

అస్సాంలోగల సమస్యలపై శ్రీఫణిబోరా యీ విధంగా చెప్పారు.

ఇక యిప్పుడు ప్రధాన సమస్య పునరావాస కార్యక్రమం, త్వరితంగా, ప్రశాంతంగా సాగడం కాని ఈ సమస్యలో ఆర్థిక సమస్య ఒక్కటే యిమిడిలేదు. అది చాలావరకు రాజకీయ సమస్య ఈ సందర్భంలో భారత కమ్యూనిస్టు సమితి కార్యవర్గం చేసిన తీర్మానం ఆయన ఉదహరించి, యీ విధంగా చెప్పారు

ఆ తీర్మానంలోగల ప్రధాన నినాదాలను అస్సాంలో ప్రవేశపెట్టి, పెద్ద రాజకీయోద్యమం నిర్మించాలి. ఆ విధంగా చేస్తే, రాష్ట్రంలో జాతి దురభిమానంగల శక్తులను అడ్డుకొని, వారిని ప్రజలనుండి వేరుచేసి, అంతిమంగా ఓడించవచ్చు.

ప్రస్తుత అస్సాం రాష్ట్రానికి అస్సామీయే ప్రధాన అధికార భాషగా ఉండాలనే కోరికను కమ్యూనిస్టుపార్టీ గుర్తించిందని ప్రజలకు స్పష్టం చేయవల్సిన అవసరంఉంది అదే సమయంలో ప్రస్తుత విషాదకర సంఘటనలు ఈ మధ్య కాలంలో పెంపొందుతూన్న ప్రజాస్వామిక ఉద్యమాన్ని పెద్ద దెబ్బ తీశాయి "ప్రజాస్వామికమూ, జాతి దురభిమానమూ సహజీవనం చేయలేవు అస్సాంలో ప్రజాస్వామిక శక్తులు, బయటనుండి లభించు సహాయంతో ఈ జాతి దురభిమానాన్ని ఎదుర్కొని, జయం సాధిస్తాయి"

ఇది కేవలం విశ్వాస ప్రకటన మాత్రమే కాదు. ఈ మధ్య వారాల్లో స్పష్టంగా మంచి మార్పు కన్పిస్తోంది. భద్రతనూ, స్నేహాన్నీ పునరుద్ధరించడానికి ప్రజలను, అస్సామీలను బెంగాలీలను సమీకరించడానికి సంపూర్ణావకాశాలు కన్పిస్తున్నాయి.

మామూలు పరిస్థితి, సోదర భావం తిరిగి ఏర్పడుతున్న దానికి ఉదాహరణలు.

1 శ్రీ ఫణిబోరా నౌగాంగ్ జిల్లాలో సత్‌గోవాన్ గ్రామం వెళ్ళారు. బయటనుండి వచ్చిన విధ్వంసక మూకలు ఆ గ్రామాన్ని పూర్తిగా తగులబెట్టాయి. ఇళ్ళు తిరిగి కట్టుకొని బెంగాలీలను తిరిగితీసుకురావడం స్థానిక ప్రజల విధి అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 8 వ తేదీ కల్లా, లెక్కలేనన్ని వెదుళ్ళు ధర్మం చేశారు వెంటనే యిళ్లు లేచాయి అస్సామీలే స్థానికాధికారులవద్దకు వెళ్ళి, సోదర బెంగాలీ గ్రామస్థులకోరకు విత్తనాలను అడిగారు.

2 గౌహతి బస్సు స్టాండు చుట్టూ, ఆయన అనేకమంది శరణార్థులను చూచారు. వారిని కొంతమంది ప్రశ్నిస్తూండడం చూచి, ఏమైన గొడవ జరుగుతుందేమోనని ఆయన వారివద్దకు వెళ్ళారు తీరా, శరణార్థులను తిరిగి తమ గ్రామం తీసుకుపోవడానికి వారంతా తమ గ్రామం నుండి పట్టణం వచ్చినట్లు చెప్పారు. ఆ సంగతి శ్రీ ఫణిబోరాకు అమితానందం కల్గించింది శరణార్థులింకనూ భయపడుతున్నారు. కాని సరైన ఏర్పాట్లుచేస్తే తిరిగి వస్తామని వారంటున్నారు.

3 నౌగాంగ్‌కుఅయిదు మైళ్ళదూరములో బెబెజియా అన్న గ్రామముంది. అక్కడ పాడుచేయబడిన యిండ్లను ఆ గ్రామస్థులు మరమ్మతు చేస్తూండడం ఆయన చూశారు ఆ గ్రామంలో యిద్దరు పేదలు, బియ్యమూ, కూరలూ తీసుకుని కాందిశీకుల శిబిరానికి వచ్చారు నిజానికి అవివారు భరించలేని దానం. స్థానిక ప్రజలు బెంగాలీలకు అపకారం చేయలేదనీ, అందువల్ల తామిస్తున్నదాన్నీ, తమ ఆహ్వానాన్నీ నిరాకరించ కూడదనీ వారు కోర్తున్నారు.

నిజమైన అస్సామీలు

ఆయనింకా యీ విధంగా చెప్పారు

నేను వెళ్ళిన చోటికల్లా అస్సామీలకు ఈ కథ చెప్పేవాణ్ణి పేదరికంలో బాధపడే యీ రెండు జాతులకు చెందిన పేదరైతులే, అస్సాం సంస్కృతికి నిజమైనప్రతినిధులు అస్సాం గడ్డకుచెందిన నిజమైన పుత్రులు వారే. అంతేకాని దహనాలూ, అస్సాంభాషపేరుతో హత్యలూ, చేసేవారు అస్సాం పుత్రులు కానేకాదు." అటువంటి కథ సత్కార్యాలు చేయుటకు ప్రజలను కదలిస్తోంది.

జూలై 26 వ తారీఖున శ్రీ ఫణిబోరా నౌగాంగ్ జిల్లాలో సెల్లిగ్రామం వెళ్ళారు ఆగ్రామాన్ని సంపూర్ణంగా దగ్ధం చేశారు అక్కడ ఒక మనిషి కూడా లేదు. కాని ఆగస్టు 9 వ తేదీ నాటికి, సెల్లిపట్టణంలో కళాశాల విద్యార్థులు సమిష్టిగా ముందుకు వచ్చారు. తలదాచుకునేందుకు వారు షెడ్డులను నిర్మించారు. బెంగాలీల్లో చాలమంది పురుషులు తిరిగివచ్చారు

అస్సాం ప్రజల పేరున ఎన్ని దారుణ ఘాతుకాలు జరిగాయో వారికిప్పుడే జ్ఞానోదయమవుతోంది. ఈ జ్ఞానోదయం ఏదో ఆకాశంనుండి ఊడిపడలేదు.

అక్కడ ఏర్పడిన కల్లోల ప్రవాహంలో తమకు తెలియకుండానే వారు కొట్టుకుపోయినట్లుగా ఉంది. ఘాతుక కృత్యాలను చేసిన హంతకులను సరిగా ఎదుర్కొనలేక పోయామని వారిలో అధికసంఖ్యాకులు పశ్చాత్తాపం వెలిబుచ్చారు.

అది చిత్రమైన లక్షణమని శ్రీ ఫణిబోరా అన్నారు. ఆయన యింకా యిలా చెప్పారు.

దోపిడీ కార్యక్రమ పథకం

ఒకేరోజున అస్సాం అంతటా అగ్నిజ్వాలలు రగుల్కొనలేదు ఒకజిల్లాలో కొట్లాటలు కొన్నిరోజులుజరిగిన తరు

(తరువాయి 6 వ పేజీ)

స్వేఛ్ఛా - స్వాతంత్ర్యం

పోస్టర్ చిత్రకారులు: వి. కెరిన్స్, వి. ష్కోర్నీ (సోవియట్ రష్యా)

విశాలాంధ్ర

"ఈనాడు యుద్ధం అనివార్యం కాదు"

'ప్రావ్దా'లో యూరీఫ్రాంట్సెవ్ వ్యాసం

సామ్రాజ్యవాదం యింకా దురాక్రమణ తత్వాన్నే కలిగి వున్నప్పటికీ దాని ఆచరణలో పెట్టే అవకాశాలు సన్నగిల్లిపోతూ వుండడం నేటి అంతర్జాతీయ పరిస్థితికి ప్రధాన లక్షణమని సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు కరస్పాండింగ్ సభ్యుడు యూరీఫ్రాంట్సెవ్ ప్రావ్దా పత్రికలో "మన కాలపు యుద్ధమూ - శాంతి" సమస్యల గురించి ఒక వ్యాసంలో తెలియజేశారు.

సామ్రాజ్యవాద దురాక్రమణ వాంఛలను అణచివేసేందుకు ప్రపంచ సామ్యవాద వ్యవస్థ నానాటికీ బలవత్తరమవుతూంది. ఈ సమస్యను ఒకవైపు మాత్రమే చూస్తూ రెండవవైపు చూడకుండా కళ్లు మూసుకునే వారు మాత్రమే నేటి అంతర్జాతీయ పరిస్థితిని సరిగ్గా అంచనా వేయలేరు అని ప్రావ్దా రీవ్యాసకర్త

ఫ్రాంట్సెవ్ యింకా యిలా వ్రాశారు ఇటీవల బయలుదేరిన రివిజనిస్టులూ, సంస్కరణ వాదులూ, సామ్రాజ్యవాద దురాక్రమణ తత్వాన్ని గమనించకుండా కళ్ళు మూసుకుని సామ్రాజ్యవాదం మారిపోయిందనీ, తోడేళ్ళు గొర్రెలుగా మారిపోయాయనీ, బాకాలూది చెబుతున్నారు. అలా అయితే మరి శాంతి కోసం పోరాడడమే అవసరముండదు

ఇంకోవేపు పిడివాదులూ సాక్షిక వాదులు (సెక్టేరియన్లు) సామ్రాజ్యవాదం వున్నంతకాలమూ దాని దురాక్రమణ స్వభావం అలాగే వుంటుందనీ, యుద్ధమూ శాంతా అనే విషయం దాని చిత్తచాపల్యంపై ఆధారపడి వుంటుందనీ అంటున్నారు ఇందువల్ల శాంతి పోరాటం లక్ష్యమే దెబ్బతింటుంది.

మన కాలంలో యుద్ధం అనివార్యమైన ప్రమాదంకాదు కాని పోరాటం లేకుండా సుస్థిరశాంతిని సాధించవచ్చుననుకోవడం పొరబాటు శాంతి పోరాటంలో కమ్యూనిస్టులు చారిత్రక పరిస్థితి నిర్దిష్టమైనఅవకాశాలపై ఆధారపడతారు. యీ అవకాశాలను ఆచరణలో అమలుజరుపుతారు

ఆయుధబలంతోనూ, యుద్ధం ద్వారానూ తమ ప్రపంచ విధానాన్ని కొనసాగించడానికి సామ్రాజ్యవాదులకు తగు సాధనాలు, అవకాశాలూ వుండి తీరాలి. గతంలో సామ్రాజ్యవాదులు తాము విజయం సాధిస్తామనుకున్నప్పుడే బలాబలాలుగాంచి తమ కైవసంగా యుద్ధాలు ప్రారంభించేవారు. ఈనాడు బలాబలాల తూకం వారి కనుకూలంగా లేదు.

ఉత్పత్తిగా [illegible]మైన సృజనాత్మక కృషి ద్వారా, సామ్యవాదం తన [illegible] రమైన శక్తిని పెంపొందిస్తూంది, నూతన సమాజ [illegible] ధాన లక్ష్యాన్ని లెనిన్ అంతర్జాతీయం [illegible] గుతున్న స్పర్ధ స్పష్టం [illegible] మారాయి; విభిన్న సాంఘిక వ్యవస్థల [illegible] జ్యాల శాంతియుత సహజీవన సూత్రాన్ని లెనిన్ ప్రతిపాదించి, కారణాలు చూపి బలపరిచారు. శాంతికోసమూ, శాంతియుత సహజీవనం కోసమూ పోరాడడం సామ్యవాద శిబిరం విదేశాంగ విధానానికి ప్రాతిపదికగా వుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థతో సాగే శాంతియుత పోటీలో సామ్యవాదం ఘనవిజయాలు సాధిస్తోంది. గత ఆరేళ్ళలోనూ అమెరికా పారిశ్రామికోత్పత్తి 15 శాతం మాత్రమే పెరిగితే సోవియట్ దేశంలో అది 90 శాతం పెరిగింది. యుద్ధానంతరం సామ్యవాద దేశాలలో మొత్తం పారిశ్రామికోత్పత్తి దాదాపు [illegible] పైగా ఎక్కువైంది పెట్టుబడిదారీ దేశాలలో అది సుమారు రెండు రెట్లు మాత్రమే పెరిగింది.

సామ్రాజ్యవాదులు సామ్యవాద దేశాలపై ప్రత్యక్షయుద్ధం ప్రారంభించకుండా "ప్రచ్ఛన్న యుద్ధం" సాగించడానికి కారణం, సామ్యవాద శిబిరం ముఖ్యంగా సోవియట్ దేశం శక్తి పెరుగుతూండడమే సోవియట్ దేశం పట్టువిడువకుండా శాంతివిధానం అనుసరిస్తున్నందువల్ల సామ్రాజ్యవాదులు తమ "శాంతిప్రియత్వపు" ముసుగు తుత్తునియలై దురాక్రమణదారులుగా బయటపడ్డారు. కమ్యూనిజం ఒక సృజనాత్మక సిద్ధాంతమూ, విధానమూ అనీ, ప్రజాస్వామ్యపు శాంతియుత కృషి విధానమూ అనీ సాధారణ జ్ఞానమున్న ప్రజలంతా గుర్తిస్తున్నారు

సోవియట్ దేశం పెట్టుబడిదారీ దేశాలతో సంబంధాలు పెట్టుకోవడం సామ్రాజ్యవాదాన్ని "శాంతియుతసమ్మతమైనదిగా" పరిగణించడమేనని 1918లో అతివాద పదప్రయోగవాదులు గట్టిగా నొక్కిచెప్పారు ప్రస్తుత పరిస్థితులలో యీ భావాలను పునరుజ్జీవింపజేయడం, సామ్రాజ్యవాదులకు అనుకూలమై, "కమ్యూనిజం దురాక్రమణ స్వభావంతో కూడినది"ని వారు దుష్ప్రచారం సాగించడానికి ...... తోడ్పడుతుందంతే

ఈ నాయకత్వ సంకుచిత భావాలను వల్లించటం సకలమానవ నిర్మాతలకు నిరుత్సాహాన్ని మాత్రమే కలిగిస్తుంది. 'నీ శ్రమఫలమంతా యుద్ధజ్వాలలలో నాశనం కానున్నదని నీకు ముందుగానే తెలిసిన నీవు సృష్టించడమెందుకు? నిర్మించడమెందుకు?' అనే నిస్పృహా కలిగిస్తుంది.

సామ్యవాదం ప్రపంచ రాజకీయాలలో తన పలుకుబడిని విస్తరింపజేస్తూ, ఎక్కువచేస్తూ దురాక్రమణదారులు యుద్ధం [illegible] ప్రజలను కష్టాలపాలు చేయడమూ మృత్యువాత వేయడమూ అసాధ్యం చేసేందుకు అంతర్జాతీయ సంబంధాలలో సామ్రాజ్యవాదుల కార్యకలాపాలను పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తోంది'

సామ్రాజ్యవాదులు నిరాయుధీకరణ [illegible] చినట్లయితే వారి కార్యకలాపాల విషయంలో అత్యంత జాగరూకతతో వుంటూ వారు సాగించే విచ్ఛిన్నకర చర్యలను గట్టిగా తిప్పికొట్టేందుకు సిద్ధంగా వుండడం అవసరం

(టాస్)—

దొంగతనంగా దిగుమతి చేయబడిన జపాను కర్పూరాన్ని మదురైలో కస్టమ్సు అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

తెనుగు : శ్రీ అట్లూరి పిచ్చేశ్వరరావు

పూర్వకథ

పత్రికలు చదివే దురలవాటు పట్టుకున్న గాడిద ధోబీ రాము సహాయార్థం అనేక ప్రభుత్వ కార్యాలయాలను దర్శిస్తుంది. ఫలితం కలుగక పోయేసరికి ప్రధాని నెహ్రూ యింటికి వెళ్తుంది. దేశంలో పేదల బాధలు గురించీ, ప్రణాళిక ఫలితాలు పేదల కందడంలేదనీ, నెహ్రూ వంటి మంచి వ్యక్తి ఒకరున్నంత మాత్రానే సరిపోదనీ చెబుతుంది. తరువాత పాశ్చాత్య పత్రికల విలేకరులు ప్రచ్ఛన్నయుద్ధంపై అభిప్రాయాన్ని తెలుపమని గాడిదనుకోర్తారు. వ్యతిరేకాభిప్రాయం యిస్తుంది. సేట్ బర్జూటియా గాడిదను తన యింటికి తీసుకు వెళ్తాడు.

"ఆ మాట్లాడిన అసలు రహస్యం యేమిటో యిప్పుడు నాతో చెప్పయ్యండి"

"మాట్లాడినవన్నీ రహస్యాలే, జాతీయ విషయాలు, అంతర్జాతీయ వ్యవహారాలు, పంచవర్ష ప్రణాళిక"

"పరిశ్రమల్ని గురించేమైనా మాట్లాడారా?"

పండిట్‌జీతో నాకు బుద్ధి కర్మాగారాన్ని గురించి మాట్లాడిన సంగతి జ్ఞప్తికొచ్చింది నాకు "ఆఁ అవీ మాట్లాడా" అన్నా నేను.

"యేమాత్రం వుంటుంది? పది పదిహేను లక్షలుంటుందా?"

"అంతకంటే యెక్కువే"

"ఒక కోటి వుంటుందా?" అంటూ కుర్చీ దరిదాపు ముందుకు జరిపాడు సేట్ బర్జూటియా.

"ఇంకా యెక్కువ"

"ఐదుకోట్లా?"

"లేదు, లేదు, మరీ యెక్కువ!"

"పదికోట్లా?" అంటూ కుర్చీ యింకా ముందుకు జరిపి నామూహంలో ముఖం పెట్టి మాట్లాడం ప్రారంభించాడు అతని శరీరంతోపాటు గొంతుకూడా కంపించిపోవడం ప్రారంభించింది

"ఇరవై కోట్లకంటే కూడా యెక్కువ" అన్నా నేను

"ఆఁ ఆగండి!" అంటూ నా నోరతని చేత్తో మూశాడు. "గోడలకి చెవు లుంటాయ్!"

"చెప్పేది వినండి!"

"ష్!" అంటూ యీసారి తన పెదవులమీద వేలానించాడు "నాకంతా తెలిసింది చాలు, మీరు చెప్పింది చాలు ఇరవయ్యైదుకోట్లు! భళే, భళే! వినండి గార్ధభరావు గారూ! యివ్వాళ్టినుంచి మీరూ, నేనూ పార్టనర్లం! భాగస్థులం!?"

"భాగమా? భాగంయేమిటి?" అన్నా నేను విస్తుపోయి.

(మిగతా 4 వ పేజీలో

దర్శకుడుగా శ్రీ కొండారెడ్డి

ఇప్పటివరకూ కెమెరామాన్‌గా మాత్రమే వ్యవహరిస్తున్న శ్రీ బి కొండారెడ్డి త్వరలోనే వాహినీ పతాకంక్రింద తీయనున్న ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వాన్ని నిర్వహించ బోతున్నారని నమ్మకంగా తెలియ వస్తోంది.

శ్రీ కొండారెడ్డి ప్రఖ్యాతదర్శకుడు శ్రీ బి యన్. రెడ్డి, విజయ - వాహినీ స్టూడియోస్ అధిపతి శ్రీ బి. నాగిరెడ్డి గార్ల సోదరుడు.

ఒక కన్నడ చిత్రాన్ని అధారం చేసుకొని ఈ తెలుగు చిత్రాన్ని ఆయన నూతనరూపంలో రూపొందించ దలచినట్లు తెలుస్తోంది ఈ చిత్రానికి శ్రీ బి. యన్. రెడ్డి పర్యవేక్షకులుగా వుంటారు.

టైగర్ రాముడు

"శభాష్ రాముడు" చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ సి యస్. రావుగారు శ్రీ శ్రీనివాస ప్రొడక్షన్స్ అధ్వర్యాన "టైగర్ రాముడు" అనే తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించ బోతున్నారు

"అగ్గిరాముడు", "శభాష్‌రాముడు", "బండరాముడు" చిత్రాల్లో నాయకపాత్రను నిర్వహించిన శ్రీ యన్ టి రామారావు గారే ఈ చిత్రంలోకూడా నాయకుడుగా నటిస్తారు అయనతో పాటు రాజసులోచన, రంగారావు, రేలంగి, యస్ వి. జగ్గారావుగార్లు నటిస్తున్నారు.

హేమారెడ్డి మల్లమ్మ

"హేమారెడ్డి మల్లమ్మ" అనే తెలుగు చిత్రానికి ఇంతకుముందు "అపూర్వ చింతామణి" చిత్రానికి దర్శకుడుగా వున్న శ్రీ యస్ జె లాల్ దర్శకత్వం వహించబోతున్నారు

విశ్వరూపా పిక్చర్స్‌వారి తొలి సాంఘిక చిత్రానికి అగస్టు 15వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. జగపతివారి 'అన్నపూర్ణ' చిత్రదర్శకుడైన శ్రీ మధుసూదనరావుగారే ఈ చిత్రానికికూడా దర్శకత్వం వహించుచున్నారు ఈ చిత్రంలో జమున, జగ్గయ్య, దేవిక, కాంతారావు, చలం, సూర్యకాంతం, రమణారెడ్డిగార్లు నటిస్తున్నారు. రచన ఆత్రేయ, సంగీతం వేణు

పి. ఎ. పి. వారి తదుపరి చిత్రం

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్‌వారి కొత్త చిత్రానికి, ఇటీవలనే వాహినీ స్టూడియోస్‌లో, శ్రీ తాతినేని ప్రకాశరావు గారు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వానతయారవుతున్న ఈచిత్రంలో నాగేశ్వరరావు, గుమ్మడి, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం నటిస్తున్నారు. రచన. శ్రీశ్రీ, పి.విశ్వేశ్వరరావు.

త్వరలో విడుదల కాబోయేతెలుగుచిత్రాలు

హైద్రాబాద్ మూవీస్‌వారు ఆంధ్ర రాజధానిలోని సారధి స్టూడియోలో నిర్మించిన "జల్సారాయుడు" చిత్రం ఈనెల తొమ్మిదవ తేదీనే దాదాపు 20 కేంద్రాల్లో విడుదల కాబోతున్నది శ్రీ కాపీ చాణక్య దర్శకత్వాన తయారైన ఈ చిత్రంలో జమున, జగ్గయ్య, కన్నాంబ, గుమ్మడి, ముక్కామల నగ్గిరాజు నటించారు.

* * *

అశ్వరాజ్ వారి "దీపావళి" కూడా ఈ నెలలోనే 30 వ తేదీన అన్ని ప్రధాన కేంద్రాల్లోనూ విడుదల చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యన్. టి రామారావు, సావిత్రి, రంగారావు, గుమ్మడి, కృష్ణకుమారి కాంతారావు, యస్ వరలక్ష్మి మొదలుగాగలవారు నటించిన ఈ చిత్రానికి శ్రీ రజనీకాంత్ దర్శకత్వం వహించారు.

పొన్నలూరిబ్రదర్స్‌వారి 'కాడెద్దులు ఎకరం నేల' కూడా ఈనెల 16 వతేదీన విడుదల అవుతుంది ఈ చిత్రంలో యన్. టి. రామారావు, జానకి నటించారు.

* * *

ఈనెల 30 వ తేదీన యమ్ ఎ వి పిక్చర్స్‌వారి "మాంగల్యం" విడుదల కాగలదని తెలుస్తోంది ఈ చిత్రంలో దేవిక, కాంతారావు, రాజనాల, రామకృష్ణ నటిస్తున్నారు.

“కొరడా” చలన చిత్ర పక్ష పత్రిక

శ్రీ వి బి. రమణమూర్తిగారి సంపాదకత్వాన మద్రాసునుండి వెలువడుతున్న సినిమా పక్షపత్రిక మా కార్యాలయానికి అందింది

ఈ పత్రిక యింతకు ముందు 1938 నుండి 1942 వరకూ మాసపత్రికగా వెలువడి ఆగిపోయింది ఈ పత్రిక మరల నేటికి పునరుద్ధరించ బడింది

ప్రతి నెలా ఒకటి, పదిహేను తేదీల్లో వెలువడే ఈ పత్రిక వెల. 15 నయాపైసలు. అడ్రసు, 5 గాంధీ స్ట్రీట్, త్యాగరాయనగర్, మద్రాసు

ఎ. వి. యమ్. చిత్రంలో బెంగాలీ నర్తకి భారతిరాయ్

ఎ వి యమ్ ఫిలింస్ వారు మద్రాసులో తీస్తున్న హిందీచిత్రంలో బెంగాలీ ప్రముఖ నర్తకి, సినీతార శ్రీమతి భారతిరాయ్ ఒక ప్రధాన పాత్రను నిర్వహించబోతున్నది శ్రీ హృషికేశ ముఖర్జీ దర్శకత్వాన తయారవుతున్న ఈ చిత్రంలో సునీల్ దత్, ఆశాపరేఖ్ నాయక నాయికి పాత్రలను నిర్వహిస్తారు. సునీల్‌దత్ చెల్లెలుగా శ్రీమతి భారతిరాయ్ నటిస్తుంది.

భారతిరాయ్ ఇంతకుముందు చాలా బెంగాలీ చిత్రాల్లో నటించింది అయితే యిప్పుడు నిర్మాత శ్రీ మెయప్పన్, దర్శకుడు హృషికేశ ముఖర్జీల ప్రోత్సాహంతోనే మొదటి సారిగా అమె హిందీ చిత్రంలో నటించబోతోంది.

నూరు చిత్రాలు తీసిన ఫిలింసంస్థ

సేలంలోని మోడరన్ థియేటర్స్ వారు ఇంతవరకు 99 చిత్రాలను నిర్మించారు తాము తీయబోయే వందో చిత్రాన్ని పెద్ద ఎత్తున, వీలైతే వర్ణ చిత్రంగా తీయడానికి సన్నాహాలు జరుపుతున్నారు

సేలం థియేటర్స్‌వారు శ్రీ టి ఆర్ సుందరం నాయకత్వాన అనేక విజయవంతమైన తమిళ చిత్రాలను తీశారు వారి మొదటి తమిళ చిత్రం "సతీ అహల్య"

మన భారత దేశంలో వంద చిత్రాలవరకూ నిర్మించగలిగిన మొదటి ఫిలిం సంస్థ మోడరన్ థియేటర్స్‌వారే మన దేశంలో మొట్టమొదటి వర్ణచిత్రం "ఆలీబాబా-40 దొంగలు" తీసిందికూడా ఈ సంస్థ వారే

శ్రీ ఫిలిమ్స్‌వారి “అభిమానం” చిత్రంలో కృష్ణకుమారి

లవకుశ

లలితా ఫిలిమ్స్‌వారు తెలుగు, తమిళ భాషల్లో నిర్మించుతున్న లవకుశ వర్ణ చిత్రం సగానికిపైగా పూర్తిఅయింది శ్రీ సి పుల్లయ్య దర్శకత్వం వహించుతున్న ఈ చిత్రంలో రాముడుగా యన్ టి రామారావు, సీతగా అంజలీదేవి నటిస్తున్నారు

కొత్త సోవియట్ ఫిలించిత్రాలు

ప్రసిద్ధ వాగ్గేయకారునిపై చిత్రం

ప్రసిద్ధ వాగ్గేయకారుడు సెర్గీ ప్రొకోఫీవ్ (1891-1953) ను గూర్చి ఒక పూర్తి నిడివి వర్ణచిత్రం నిర్మించ బడుతుంది. అనేక సంగీత చిత్రాలకు దర్శకత్వం వహించిన లిడియా స్టెపనోవా ఆధ్వర్యంక్రింద యిది తీయబడుతూంది

1930 - 1950 వరకూ యీ వాగ్గేయకారుని జీవితం ప్రధానంగా యిందులో చూపబడుతుంది ఈ చిత్రంలో "యుద్ధమూ, శాంతి" "రోమియో జూలియట్" "సిండ్రెల్లా" "శిలాపుష్పం" గేయ, నృత్య నాటకాల లోని దృశ్యాలుంటాయి

ఐసెన్‌స్టీన్ తీసిన "అలెగ్జాండర్ నెవ్‌స్కీ" "ఇవాన్ ది టెరిబుల్" చిత్రాలకు ప్రొకోఫీవ్ ఎలా సంగీతం సమకూర్చారో యీ చిత్రంలో చూపబడుతుంది. ఈ కళాకారులిద్దరూకలసి కృషిచేస్తున్న దృశ్యాలుకూడా అందులో వుంటాయి

ప్రొకోఫీవ్ మిత్రుడూ ప్రముఖ వాగ్గేయకారుడూ అయిన డిమిత్రీకోబలెవ్‌స్కీ, వాగ్గేయ కారిణి అయిన ప్రొకోఫీవ్ భార్య యీ చిత్ర నిర్మాణంలో తోడ్పడుతున్నారు

"పక్షులిక్కడున్నాయి"

ఇటీవల లెనిన్ బహుమతి పొందిన ("మానవుని పాట్లు" చిత్రానికి) ప్రసిద్ధ ఫిల్మ్ డైరెక్టరూ, నటుడూ అయిన సెర్గీబండార్‌చుక్ "పక్షులిక్కడున్నాయి" అనే కొత్తచిత్రాన్ని నిర్మించనున్నారు.

ఇది సోవియట్ సమిష్టి వ్యవసాయదారుల జీవితాన్ని గురించిన చిత్రం. యిందులో సమిష్టిక్షేత్ర అధ్యక్షుని పాత్ర దర్శకుడే ధరిస్తారు. ఈచిత్రంలో నాయకుడు వ్యవసాయ విద్య నభ్యసించి, మొదట్లో జర్నలిస్టుగా పని చేస్తాడు తరవాత సమిష్టి క్షేత్రంలో పనిచేయడానికి వెళ్లి, శాశ్వతంగా అక్కడేవుండి పోతాడు కొంతమంది రైతులు యీ చిత్రంలో నటిస్తారు

సెర్గీబండార్ చుక్, రాబర్ట్ రోసెలినీ తీసిన "రోమ్‌లో ఒకనాటిరాత్రి" అనే చిత్రంలో ఒక సోవియట్ సైనికోద్యోగిపాత్ర ధరించాడు. ఈచిత్ర నిర్మాణంలో బ్రిటన్, అమెరికా, ఇటలీ, సోవియట్ దేశాల ఫిలిమ్ వర్కర్లు పనిచేశారు.

చలనచిత్రంగా "ఒథెల్లో" నృత్య నాటకం

ప్రఖ్యాత సోవియట్ నర్తకుడు వక్తాంగ్ చబుకియానీ "ఒథెల్లో" నృత్యనాటకాన్ని చలనచిత్రంగా నిర్మించాడు. దీనికి జార్జియన్ వాగ్గేయకారుడు అలెక్సీ మచవరియానీ సంగీతం కూర్చారు చబుకియానీ ఈ చిత్రానికి దర్శకుడే కాకుండా అందులో నాయకపాత్రకూడా ధరించాడు.

నృత్య నాటకంగా "ఒథెల్లో" చాల ప్రసిద్ధికెక్కింది' ఇది చబుకియానీకి 1958లో లెనిన్ బహుమతిని సంపాదించింది. నృత్య నాటకంలోని కొన్ని దృశ్యాలను మార్చి కొత్తవాటిని ప్రవేశపెట్టామనీ, సినిమా, నృత్య నాటక కళలను మేళవించి, నూతన కళా సృష్టి చేయ ప్రయత్నించామనీ యీ ఫిల్మ్ దర్శకుడు టాస్ విలేకరికి తెలియజేశాడు.

తైలవర్ణచిత్రంగా స్టాలిన్‌గ్రాడ్ సమర దృశ్యం

"స్టాలిన్‌గ్రాడ్‌లో జర్మన్ ఫాసిస్టు సేనల ఓటమి" అనే బ్రహ్మాండమైన తైలవర్ణ చిత్రానికి స్కెచ్‌లు సిద్ధమైనాయి ప్రపంచంలోని అత్యంత పెద్ద చారిత్రక చిత్రాలలో యిదొకటి కాగలదు. దీని పొడవు 120 మీటర్లు, ఎత్తు 16 మీటర్లు వుంటుంది ఇందులోని బొమ్మలు మనుషుల సైజులోనే వుంటాయి.

జింబో నగర ప్రవేశంలో నటించిన చిత్ర

స్వీకారం

'చిన్నారిలోకం'

రచన శ్రీ ఆ.తి. ఉమా ప్రచురణలు పార్వతీపురం వెల రు 1.

* * *

'సంఘశక్తి'

(సాంఘిక నాటకం)

రచన, శ్రీ కె. నర్సింహులు, పోస్టు వెలిదండి, జనగాం తాలూకా వరంగల్లుజిల్లా వెల రు. 1-25 న. పై

* * *

'తోటపనీ - వ్యవసాయమూ'

రచన · శ్రీ ద్వారంపూడి ప్రకాశ రెడ్డి యం. యస్ డి జిల్లాపరిషత్తు హైస్కూలు, అరవల్లి (ప. గో. జిల్లా) వెల రు 1/-

* *

'మన రాజకీయాలు'

రచన - శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్య - తెలుగు విద్యార్థి ప్రచురణలు - మచిలీపట్నం, వెల న పై 75/-

'అరుంధతి'

రచన, శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి- అధ్యాత్మ ప్రచార సంఘం, రాజమండ్రి వెల 25/- న. పై

* * *

'మేలుకొలుపు - యేలికలకు'

రచన శ్రీ మాదిరాజు లక్ష్మీనరసింహారావు, ఖమ్మం. వెల 50 న పై

* * *

'పరిశ్రమ'

(మాసపత్రిక)

సంపాదకుడు శ్రీ మాచర్లజగన్నాథం, వరంగల్, సంవత్సర చందా రు 10/-

* * *

'కర్షక ప్రబోధము' (కావ్యం)

రచన శ్రీ చలసాని లక్ష్మీనారాయణ వర్మ- క్యాంటుపేట-కలవపాముల పోస్టు వయా ఇందుపల్లి కృష్ణాజిల్లా వెల 50/- న. పై.

* * *

'ప్రసన్నాంజనేయం'

రచన. శ్రీ తిరుమాయి రాఘవసూరి, 8. పాండురంగరెడ్డి వీధి, పెరవళ్ళూరు, మద్రాసు వెల రు 1/-

గాడిద ఆత్మకథ

[3 వ పేజీ తరువాయి]

“అవే, పండిట్ జీతో మీరు మాట్లాడిన సంగతులే.”

“కాని ..” అని అన్నానే కాని, తర్వాత నన్ను మాట్లాడనివ్వ లేదాయన

“కానీ గీనీ అనబోకండి మీరు తెలివిగలవారు. మీ దగ్గర డబ్బులేదు నాదగ్గర వుంది, కావలసి నంతుంది డబ్బంతా నేనే పెడతాను లాభాల్లో మీకు మూడోవంతు!”

నేను అడ్డంగా వూపుతూ, “కాని, చూడండి మరి ... ” అన్నానో లేదో మళ్లీ నా మాట మధ్యలోనే తుంచి అయనే మాట్లాడ్డం ప్రారంభించాడు

“సరే, సరే, మీకు సంతృప్తిగా లేదన్న మాట పోనీ, చెరిసగం చేసుకుందాం. ఫిఫ్టీ, ఫిఫ్టీ! యిక మాట్లాడొద్దు. యిదుగో, యీ కాగితంమీద సంతకం చేసెయ్యండి నేను టెలిఫోన్ చేసి, సొలిసిటర్‌తో మాట్లాడి, అంతా ముందే తయారు చేయించు కాను. చూశారా, నే ననుకున్నది నిజమే అయ్యింది”

“మీరు పొరబడుతున్నారండీ నేను సంతకం చెయ్యను”

నాతంక మిర్రిమిర్రి చూశాడు బర్జాటియా, “యింకా మీరు గాడిదలనుకున్నాను, మీరు నాతల దన్నేట్టున్నారు. సరే, కానివ్వండి నాకున్న వ్యాపారాలన్నింటిలోనూ సగం వాటామీది. యిక నాదనకండి నిజం చెబుతున్నా, యింతకంటే మించి యింకెవ్వరూ యెక్కువివ్వరు నా వ్యాపారాల్లో భాగస్థులు కావడం అంటే అదొక పెద్దగౌరవం”

“చూడండి! నేనొక మామూలు గాడిదని ”

“ఐతే యేం? వ్యాపారంలో భాగస్థులు గాడిదలైతేనే మంచిది లేకుంటే అసలు వాళ్లకింతింత లాభాలెక్కణ్ణుంచొస్తాయి? ఇదులో మీకు తెలియందేముంది?” అంటూ గది అదిరిపోయేట్టు నవ్వాడు సేఠ్ బర్జాటియా చిన్నప్పట్నుంచీ నాతో కలిసి గడ్డి మేస్తూ తిరిగినగాడిదలా ఎంతో స్వతంత్రంగా వీపు మీద చెయ్యి వేసి నిమరడం మొదలెట్టాడు

నాతంక చూచి, కన్ను గిలిపి, “మీకు నేనొక గది ప్రత్యేకం చేస్తాను ఫస్టు క్లాసుగా వుంటుంది ఎయిర్ కండిషన్డ్ గది! పెద్ద పెద్ద గుర్రప్పందాల్లో తిరిగే మహారాజుల గుర్రాలు కూడా కనీవినీ యెరుగనిగది. రాత్రికి ముజ్రా బాయి ఆటా, పాటా యేర్పాటు చేస్తాను..”

“లేదండీ, నేనొక బీదవాణ్ణి గాడిదని. పాపం, వాళ్లు నాకోసం యింటి దగ్గర యెదురు చూస్తుంటారు ప్రధాన మంత్రి వాళ్ళకిమ్మని నా చేతికి డబ్బిచ్చారు ' ఆ డబ్బు వాళ్ళకివ్వాలి ”

“ఎక్కడికివ్వాలని?”

“యమునానది కవతలి వొడ్డున, కృష్ణనగరం ”

“అక్కడికి మీ రెళ్ళడమెందుకు? నా బ్యాంక్ వారుపంపి వాళ్ళనే యిక్కడికి తీసుకొస్తాను వాళ్ళొచ్చి యిక్కడే వుంటారు యిదిగో మన అవరణలోనే ఇంకొక యిల్లుంది మాకు చాకలిలేదు మొన్నే వాడొకదొంగని వెళ్ళగొట్టేశాం మాయింటి చాకిరీ చేసుకుంటూ బ్రతుకుతారు. ఏంఫర్వాలేదు అంతా నేనుసరిచేస్తాగా మీరు నిశ్చింతగా వుండండి. కాగితం మీద సంతకం ఇప్పుడే చెయ్యనవసరం లేదు. కాస్సేపింకా బాగా ఆలోచించుకో. నాబలవంతం యేమీలేదు కాని నా మాట తీసేయ్యక, మా అతిథిగా యింకొన్నిరోజులుండాలని నా మనవి ”

ఆ కాగితం తీసి జేబులో పెట్టుకుని, నాతంక దీనంగా చూచాడు నాకూ జాలేసింది. “పోనీ, యింకొక నాలుగు రోజులిక్కడేవుంటే పోయిందేముంది. రాముా భార్యాబిడ్డల కిక్కడింత నీడ దొరుకుతుంది మంచిదే' అనుకున్నా

విశ్వ విఖ్యాతి

మర్నాడు—

మంచి గాఢనిద్రలో వుండగా చక్కని సంగీతం వినిపించింది ఆ సంగీత మాధుర్యానికి నా గాడిద నిద్ర, (మనుషులు దీన్ని కుంభకర్ణుడి నిద్ర అంటారేమో) దూరంగా పారిపోయింది దోమతెర తీసి చూద్దును గదా, నౌకర్లు ఫలహారం తీసుకొని నిలబడున్నారు పుడకేసిన ఆ సన్న జొన్నలు చూస్తే నా నోరూరింది అవసరంవస్తే వసుదేవు డంతటివాడు గాడిద కాళ్లు పట్టుకున్నాడట ఈ రోజుల్లోనూ, లాభం వుందనుకుంటే 'గాడిదే నా తండ్రి' అని సాగిలబడి మొక్కేవాళ్ళు, కొందరున్నారని విన్నాను "కాని" యింతవరకు చూడనోచుకోలేదు. ఈ నాటితో ఆకోరికా తీరింది ఇంకా నేను ఫలహారం చెయ్యడం పూర్తిగానే లేదు, సేఠ్ బర్జాటియా గంపెడు పత్రికలు చంకనబెట్టుకు వొచ్చాడు వచ్చీ రావడంతోనే, నేనతని 'స్వయంగా' తమ్ముణ్నో తండ్రినో అయినట్టు భావించుకున్నాడు. “చూశారా మీపేరు ప్రపంచంలోవున్న పత్రికలన్నింటిలోకీ యెక్కింది. ప్రతి పత్రికలోనూ మొదటి పుట వార్త మీది! తైవాన్ సమస్య, చర్చిల్ ఉపన్యాసం అన్నీ లోపలి పేజీల్లోకి నెట్టి, మీవార్తకే ప్రధానప్రాధాన్యం యిచ్చారు” అన్నాడు

'డెయిలీ మిర్రర్' పత్రిక ఏడు కాలాల పతాక శీర్షిక యిచ్చింది, 'భారత ప్రధానితో మాట్లాడే గాడిద భేటీ!' 'ప్రపంచంలోని అద్భుతమింత!!' అంటూ.

'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో నా బొమ్మ, ఫ్రాన్సిస్ (హాలీవుడ్ 'గాడిద' తార) బొమ్మ ప్రక్క ప్రక్కనే వేశారు ఆ పత్రిక ఒక సంపాదకీయం కూడా వ్రాసింది.

ఆ సంపాదకీయంలో సారాంశం యిది భారత ప్రధాని ఆ మాట్లాడే గాడిదతో మాట్లాడగాలేనిది, మన మెట్రో గోల్డ్విన్ మేయర్ (హాలీవుడ్ సినీ సంస్థ)కి చెందిన యీ ఫ్రాన్సిస్‌తో యెందుకుమాట్లాడగూడదు? అనతికాలంలో ఫ్రాన్సిస్‌తో భారతప్రధాని భేటీజరిగితే సరేసరి, లేకుంటే మొత్తం అసియాలోనే మన పేరు ప్రతిష్ఠలు దెబ్బతినిపోతై

ప్రపంచంలోవున్న గాడిదలుకూడా యుద్ధానికి వ్యతిరేకంగా మాట్లాడ్డం ప్రారంభించినై. వచ్చిన దేశాలకిదొక కొత్త విపత్తు!'

ఫ్రాన్స్‌లోని మితవాద పత్రిక 'లామాండే' శీర్షికలో కొంత వ్యంగ్యం తొంగి చూచింది

“నెహ్రూగారి గాడిద- పంచశీల పక్షం !”

'లామాండే' అంతకంటే గొప్పగా రాస్తుందని నేనూ అనుకోలేదు. మన దేశంలో పత్రికలు దాదాపన్నీ పెద్దపెద్ద అక్షరాలతోనే ప్రకటించినై నా వార్త కొన్ని పత్రికలు సంపాదకీయాలూ వ్రాశినై పండిట్ జీ ఒక మామూలు గాడిదతో మాట్లాడవలసిన ఖర్మం పట్టిందని కొన్ని పత్రికలు వ్యాఖ్యలూ, విమర్శలూ, మరికొన్ని పత్రికలు తర్జన భర్జనలూ చేసినై.

ఒక్కమాట మట్టుకు నిజం ఇరవై నాల్గుగంటల్లో నా ఖ్యాతి ప్రపంచ మంతటా పర్యటించింది, ఎక్కడ చూచినా నన్నుగురించే చర్చ

టెలిగ్రాముల కుప్పతెప్పలు

“ఆ పత్రికలట్లావుండనీ, యిదుగో, యీ టెలిగ్రాములు చూడండి” అంటూ నాముందు టెలిగ్రాముల గుట్టలు పోశాడు సేఠ్ బర్జాటియా అందులో చాలావరకు నాకు ధన్యవాదాలర్పించినవే కాకపోతే, 'సాంతలాభం' కోసం వచ్చినవీ కొన్ని వున్నై

“యిది చూడండి యిది కాంచనగంగపర్వత శిఖరారోహణకి సన్నద్ధం అవుతున్న జర్మన్ దళానిది. మీరు మొదటి వేయి అడుగులూ వారితో పాటు వస్తే వారు చాలా ఆనందిస్తారట మీ మీదేమీ ఖరువులు పెట్టం అని హామీ యిస్తున్నారు ”

“ఇదుగో, యీ టెలిగ్రామ్ చూడండి ప్రసిద్ధహిందీ చిత్రదర్శకులు అమ్మార ఖ్యాన్ రమేష్, సైగలు యిచ్చారు నెలకు పదివేలు జీతం యిస్తారట రానూపోనూ విమానం, హోటలు ఖర్చులు వారివే. మీ ప్రక్కన నటించడానికి నళినీజయవంత్, నర్గిస్‌లతో సంభాషణలు నడుపుతున్నారట మీకు వీళ్ళిద్దరిలో యెవరు యిష్టమో వెంటనే తెలియ జేయవలసిందట అన్నారు.

ఈ వైర్ చూశారా! హిందీ హాస్య నటులు జానీవాకర్, భగవాన్ మీతోకలిసి, ఒకహాస్య చిత్రం తయారు చేయాలనుకుంటున్నారు మీపేరే పెద్దక్షరాల్లో వాళ్ళిద్దరిపేర్ల పైనా వేస్తారట యిష్టమేనా మీకు?

“యిది 'దిగ్రేట్ రాయల్ ఇండియన్ సర్కస్' వాళ్ళిచ్చారు మిమ్మల్ని తీసుకుని విదేశపు పర్యటన చెయ్యాలనుందట వారికి.”

అవన్నీ వింటూంటే నాకోపం వొచ్చింది చిరాకేసింది. ఆ టెలిగ్రాముల కాగితాలన్నీ తీసి, దూరంగా విసిరికొట్టేశా సేఠ్ బర్జాటియా ముఖం ముడుచుకుని, “జనం అంతా యిలాంటి పేరు ప్రతిష్ఠలు రావాలని తహతహలాడి పోతూంటే, మీరిలా చిరాకు పడతా రేమిటి? అయ్యో, యింతపేరు నాకు వొచ్చేట్టే వుండాలి గాని, గాడిదనైనా ఫర్వాలేదు, బురద గుంటలో పొర్లే పందినైనా ఫర్వాలేదు” అన్నాడు

నేను కోపంపట్టలేక వళ్లు మారానంతే, పల్లెత్తి మాట్లాడలేదు

“మిమ్మల్ని చూడాలని జనం తండోపతండాలుగా వస్తున్నారు. బయటి వరండాఅంతా నిండిపోయింది” అన్నాడు సేఠ్

“నేనిప్పు డెవర్నీ కలుసుకోను” అంటూ తోక గట్టిగా వూపా, కోపంతో.

“కనీసం ఢిల్లీ మునిసిపల్ కమిటీ చైర్మన్‌గారికన్నా అవకాశం యివ్వండి !”

“ఆఁ! వారూ వచ్చారా?”

“ఊఁ, రేమిటనుకున్నారు మరి!” అంటూ, యిదంతా తానే చేశాననట్టు, నన్నుచూచి కన్ను కొట్టాడు బర్జాటియా “ఢిల్లీ మునిసిపల్ కమిటీ వారు మీకొక సన్మానపత్రం కూడా సమర్పించదలచుకున్నారు”

“నాకా?!” అంటూ ఆశ్చర్యం పట్టలేక అరచేశా “ఒక మామూలు గాడిదకా?! ఈ ఢిల్లీ మునిసిపాలిటీకి పిచ్చెత్తలేదుగద!”

“మీరిప్పుడు మామూలు గాడిద లటండీ!” అన్నాడు బర్జాటియా సంతోషంతో మొహం చేటంత చేసుకుని “ఇప్పుడు మీరు సంపూర్ణభారత దేశంలో, విశ్వవిఖ్యాత గార్ధభంగారు!”

“యింత ఖ్యాతి యెందుకొచ్చినట్టు? పొరపాటునో, గ్రహపాటునో, నేను ప్రధానిగారింటికి వెళ్లితే, ఆయన ప్రేమగా నావీపునిమిరి, నా మీదెక్కి సవారీ చేసినందుకేనా?! ఎవరండీ గాడిదలు? నేనా? మీరా !”

“మీరు 'ఊఁ' అంటే, పెళ్లి పిలుచుకొస్తారు.”

“వొద్దొద్దు అయ్యా! నాకా అక్కరలేదు ఢిల్లీ మునిసిపల్ కమిటీ యేమిటి? నాకు సన్మానం చెయ్యడం యేమిటి?”

“అదేమిటండీ అలా మాట్లాడతారు? ఇప్పుడు కాదనంటే మనిద్దరి పరువూ పోతుంది మీతరపున నేను వూఁ అనేశాను అసలీపాటికి వాళ్ళేర్పాట్లన్నీ పూర్తిచేసుకునే వుంటారు వీధులన్నింట్లో పోస్టర్లేశారు పట్టణప్రముఖులందరికీ ఆహ్వానాలు పంపారు. మీ రిప్పుడు సన్మానం వొద్దంటే యెట్లా? అంతా నిరుత్సాహపడి పోతారు చూడండి అదీ గాక యింకోటుంది” అంటూ సేఠ్ బర్జాటియా నాదగ్గరకు జరిగి, “నా కోసమన్నా, నన్ను చూసైనా ఒప్పుకోండి! నా పార్టనర్‌షిప్ కిది చాలా మంచిదీ లాభప్రదమూనూ” అని అతి మెల్లిగా చెప్పాడు

“పార్టనర్‌షిప్పేమిటి?” అంటూ విసుక్కున్నా నేను

“అరెరే, పొరపాటై పోయింది ఆ మాటెత్తవలసింది కాదు. నాదే తప్పు” అంటూ పళ్లికిలించాడు “సరే ఐతే మరి నే వెళ్ళి మీ యిష్టమేనని చెప్పేస్తా” అంటూ లేచాడు

“అది కాదు, యిటు చూడండి ”

ఇటు చూడనూ లేదు, నే చెప్పేది వినలూ లేదు. గదిలో నుంచి వెళ్ళి పోయాడు

రూపవతి సందర్భం

రెండు నిమిషాలైనా గడిచాయో, లేదో, యింతలో ఆడపిల్లల గుంపొకటి వొచ్చిపడింది గదిలోకి అందరూ కాలేజీల్లో చదువుకునే ఆడపిల్లలే అనిపించారు నవ్వుతూ, కేరింతలు కొడుతూ నాచుట్టూ మూగారు. ప్రతీ ఆడపిల్ల చేతిలోనూ ఒక 'ఆటోగ్రాఫ్' పుస్తకం వుంది. ఆపుస్తకాల్లో షీలారమణి, దేవానంద్, రాజ్‌కపూర్, దిలీప్ కుమార్, సినిమాతారల సంతకాలున్నై. వాళ్ళందరూ వచ్చి నా సంతకం కూడా ఆ పుస్తకాల్లో ఎక్కించుకోవాలని తహతహలాడుతున్నారు దిలీప్‌కుమార్‌నీ, గాడిదనీ ఒకే గాట కట్టేసే ఘనమతులు వీళ్ళు! ఈ కృత్రిమ ఖ్యాతిమూలాన్న అంతచక్కని కళ్ళు కింతచిక్కని కంతలా!

సరేసని సంతకాలు చేయడం ప్రారంభించా. సేఠ్ బర్జాటియా, ఒక మ్యానేజరు వెంటపెట్టుకుని పూరికే నాచుట్టూ కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. కాస్సేపున్న తర్వాత, “మా అమ్మాయి - రూపవతి అమ్మాయి పుస్తకంలో సంతకంతో పాటింకేమైనా వ్రాయండి”అన్నాడు సేఠ్

రూపవతి నిజంగానే రూపవతి, సన్నగా, పొడుగ్గా, నున్నగా, సుకుమారంగావుంది. ఆ చూపుల్లో అదో రకమైన గర్వం, గడుసుదనం. గొంతులో దర్పం, మర్యాదలో కృత్రిమం కలగూరి, రూపమూ చూస్తే గిరుక్‌తిరిగే బొమ్మలా వుంటుంది ....

“యేం రాయను?” అనడిగా రూపవతిని.

“నాకేంతెలుసు? రాయాలనుకుంటే రాయండి, లేకుంటే మానెయ్యండి” అని విసుక్కుంటూ పుస్తకం మూసేసింది.

“అమ్మా!” అని ఆప్యాయంగా సంబోధిస్తూనే, కూర్చున్న ముదల కించాడు సేఠ్ బర్జాటియా అమ్మాయి చల్లబడింది అంతవరకూ ఆ కళ్ళల్లో పుట్టిపడిన గడుసుదనం మాయమైంది లేడికళ్ళల్లా కదుల్యాడినై

రూపవతిలో యెలాస్తం చూపులన్ని తాకింది “మీ యిష్టమండీ” అంది ఒకదీర్ఘ నిశ్వాసం విడిచింది. మలయమారుతం వీచింది నాచుట్టూ పచ్చని పచ్చిక పరచి ఒత్తుగా పెరిగినట్లుంది. నవనవలాడే పైరు చేయెత్తి పిలిచి ఆహ్వానిస్తోందని పించింది చెట్లగుబురులోంచి లేతయెండ చదరంగం ఆడింది. ఆకాశంలో తెల్లని మబ్బుతునకలు దూదిపింజల్లా తేలి ఆడినై

నేనిక ఆ ఆనందాన్ని ఆపుకోలేక పోయాను ఒక్కసారి, ఓండ్ర పెట్టేశాను తీరలేని గొంతుతో, మనస్ఫూర్తిగా! నిర్విచారంగా వున్న గాడిద, ఆత్మ సంతృప్తితో నలుదిశలా ప్రతిధ్వనించేట్టు ఓండ్ర పెడుతుండే, అలా! ఆ ఉత్తమ సంగీతం!!

ఆ ధ్వని విని ఆడపిల్లలంతా గదిలోంచి పరుగెత్తుకుపోయారు చాలా మంది పుస్తకాలక్కడే వదలిపోయారు. నేనొక్కడాన్నే, ఏకాకిగా, నిలబడి పోయా ఆ గదిలో.

నిజంగానే, యీ మనుషులు చాలా వింతైన మనుషులు. వాళ్ళ కంతో మనకే వాళ్ళ కానందం, ఆ ఆనందంలోనే సంగీతం వినగలుగుతారు వాళ్లు; యితరుల ఆనంద సంగీతాన్ని వినిభరించలేరు, పారిపోతారు!

సన్మాన ఏర్పాట్లు

చాందినీ చౌక్ నుంచి మన గాడిద ఊరేగింపు ప్రారంభం మేడలమీదనుండీ, మిద్దెలమీది నుండీ పుష్పవర్షం. ఢిల్లీ మునిసిపల్ కమిటీ సమర్పించిన సన్మానపత్రం. దానికి మన గాడిద సమాధానం.

పాఠక మహాశయులారా! ఢిల్లీ మునిసిపల్ కమిటీ నాకెంత గొప్ప సన్మానం చేసిందో యెలా చెప్పను! ఎంత పెద్ద వూరేగింపు లేవదీశారని! లక్షలాదిజనం వీధుల కిరువైపులా బారులుతీరి నిలబడ్డారు ఇక స్త్రీల సంగతి చెప్పవలసిన పనేలేదు మాధవ నమ్మకాలకు మాలవిరాట్టులకే ప్రఖ్యాతి వారికుండనే వుంది అందులో నేను మాటలు నేర్చిన గాడిదని. ఇదంతా యేదో దైవ మహిమని చెప్పారటకొందరు వారికి ఇంకేముంది, చాందినీచౌక్‌గుండా నా వూరేగింపు జరుగుతుందేంటో లేదో, మహిళామణులంతా కిటికీలనిండా కిటకిటలాడి పోయారు, పుష్పవర్షం కురిపించారు నామీద

ఆ ఊరేగింపులో మాటిమాటికీ 'గాడిదకీ జేయ్' అని చెవులు గింగురు

[మిగతా 6 వ పేజీలో]

మూల పదార్థాలు :

9. తగరం

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

మానవుడి సాంఘిక పరిణామం రాతియుగం నుంచి ముందడుగు వెయ్యటానికి తోడ్పడినదిలోహ పరిశ్రమ అని మనకు తెలుసు. మనుషులు మొదట ఉపయోగించిన లోహం, కంచు కంచు శుద్ధమైన లోహంకాదు, మిశ్రలోహం. తొమ్మిది వంతుల బరువుగల రాగిలో ఒక వంతు బరువుగల తగరం కలిపితే కంచు తయారవుతుంది.

కంచుద్వారా మానవులకు ఏడెనిమిదేల ఏళ్ళుగా తగరంతో పరిచయం ఉన్నది. కంచుయుగంనాటి మనుషులు ఆమిశ్రలోహంతో పనిముట్లూ,కత్తులూ, ఈటెలూ, డాళ్ళూ, కవచాలూ, చెంబులూ, తప్పాలాలూ, అలంకరణ వస్తువులూ మొదలయినవన్నీ తయారు చేసేవారు

ఆకాలపు మానవులు కంచుచేసే పద్ధతి ఎలా కనిపెట్టారో మనకు తెలియదు. ముడిరాగితో కలిసి ముడి తగరం కూడా వారికి దొరికిందేమో పురావాస్తు పరిశీలకులు భూమిని తవ్వి ప్రాచీనుల నివాసాలను కనుగొనే టప్పుడు వారికి ఎన్నో కంచు వస్తువులు దొరికాయి. ఈ వస్తువులలోని కంచులో "మాలిన్యాలు" చాలా ఉంటాయి.

ఇనుము పరిశ్రమ వచ్చినాక కంచు బొత్తిగా వెనుకపడి పోలేదు. పోత వస్తువులూ, నాణాలూ, విగ్రహాలూ, మువ్వలూ, గంటలూ, ఫిరంగులూ చెయ్యటానికి కంచు ఉపయోగపడింది "కంచు మ్రోగినట్టు కనకంబు మ్రోగునా?" అన్నాడువేమన బాగా ఖంగుమని పలికే కంఠాన్ని మనంకంచు కంఠం అంటాం.

నాగరికత పెరిగినకొద్దీ మానవుడు ఎన్నోవేల మిశ్రమ లోహాలయొక్క ఉపయోగాన్ని కనిపెట్టాడు. ఈనాడు కంచులో ఎన్నో రకాలు, ప్రత్యేక ప్రయోజనాలుగలవి ఉన్నాయి మూల పదార్థాలలో లేని అనేక గుణాలు మిశ్రమ పదార్థానికి లభించటం జరుగుతుంది.

తగరం ఆధారంతో తయారయే మిశ్ర లోహాలు యిందుకు మంచి ఉదాహరణ తగరం "మెత్తని"లోహాలలో ఒకటి, రాగి తగరంకన్నా ఆరింతలు గట్టిది. కాని ఈ రెంటి కలయిక చేత ఏర్పడిన కంచు రాగికన్న కూడా నాలుగైదింతలు గట్టిగా వుంటుంది!

మెత్తని లోహాలతో తయారైన మిశ్రలోహాలు ఒక్కొక్కప్పుడు చాలా గట్టిగా ఉంటాయి తగరమూ, సీసమూ కలిపితే వచ్చే మిశ్రలోహాన్ని "కందెనలాగా" వాడతారు. ఒక యంత్రంలో ఒక ఇనపకడ్డీ అతివేగంగా తిరగవలసి ఉంటుందనుకుందాం. ఆ తిరిగే కడ్డీని తాకివుండే యంత్ర భాగం అరిగిపోకుండా ఉండగలందులకు ఈ మిశ్రలోహాన్ని వాడుతారు. ఈ మిశ్రలోహాన్ని "బాబిట్" అంటారు, ఇది ఇనప కడ్డీని స్వేచ్ఛగా తిరగనిస్తుంది.

తగరానికి ఇతర లోహాలను కరచుకునేగుణం ఉన్నది.అందుకే మాట్లు వేసేవాళ్లు తగరం ఉపయోగిస్తారు తగరం, సీసం, ఆంటిమొనీ లోహాలతో తయారు చేసిన మిశ్ర లోహాలు ఇంజనీరింగులో విరివిగా వాడుతారు

పుస్తకాలు అచ్చువేయటానికి ఉపయోగించే "టైపులలో తగరం కూడా ఉంటుంది రబ్బరు పరిశ్రమా, పింగాణీ పరిశ్రమా, రంగుల పరిశ్రమా, వివిధ యుద్ధ పరిశ్రమలూ తగరంపైన ఆధారపడి వున్నాయి.

శుద్ధమైనతగరాన్ని అతిపలచని రేకులుగా తయారు చేయవచ్చు ఇటువంటి తగరపు రేకును సిగరెట్టు పెట్టెలలో వాడతారు

మనం ఈనాడు అనేక వస్తువులను "డబ్బా"లలో కొంటాం ఈడబ్బాలు తెల్లగా ఉంటాయి తళతళా మెరుస్తాయి. ఒకంతట తుప్పుపట్టవు, ఈ డబ్బాలలో ఉంచిన వస్తువులు-ద్రవరూపంలో ఉండేవి, కండెన్స్‌డ్ మిల్కులాటివి సహితం చెడవు. ఈ డబ్బాలు (డబ్బీలు) ఇనపరేకుతో చేసినవే

ఏటా ప్రపంచంలో తయారయే రెండు లక్షల టన్నుల తగరంలో దాదాపు సగం ఈ డబ్బాల కోసమే ఉపయోగపడుతున్నది ఇనపరేకు పైన పూయటానికి తగరంతో పోటీ చెయ్యగల లోహం మరేదీలేదు. "డబ్బా" సరుకుల వినియోగం అంతకంతకూ హెచ్చుతున్నది గనక; ఈ పరిశ్రమలో తగరానికి మంచి భవిష్యత్తు ఉన్నది

నేటి ప్రపంచం

* ఐరాస నిష్పాక్షిక సంస్థగా వ్యవహరిస్తోందా ?

"పశ్చిమ దేశాలన్నీ కలసి క్యూబాపై ఆర్థిక దిగ్బంధనం అమలు జరుపుతున్నాయి. చివరకు ఐరాస సహితం క్యూబాకు సాంకేతిక సహాయాన్ని ఇవ్వడానికి నిరాకరించింది. నేడు ఐరాస చాలా వ్యవహారాలను నిర్వహించే కార్యాలయాలలో కొన్ని వర్గాలున్నాయి. వారు అమెరికాకు తైనాతీలుగా వ్యవహరిస్తున్నారు. సమస్త ప్రజల ప్రయోజనాలకై కృషి చేసే సమిష్టి సంస్థగా [illegible] తేరు. ఇది సత్యం. ఈ విషయాన్ని [illegible] అధికారయుతంగా ఉల్లేఖించవచ్చు" అని క్యూబా జాతీయ బ్యాంకు అధ్యక్షుడూ, ప్రముఖవ్యక్తి అయిన మేజర్ ఎర్నెస్టో చీగువేరా "హిందూ" పత్రిక ప్రత్యేక విలేఖరి శ్రీ కె బలరామన్‌కు ఇటీవల యిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలియజేశారు

"హిందూ" ఆగష్టు 29

నేడు ఐరాస వహిస్తున్న పాత్రను గురించి మేజర్ గువేరా చేసిన పై విమర్శ సహేతుకమైనదనే అనిపిస్తుంది. ఇందుకు నేడు ప్రధానంగా క్యూబా, కాంగోల విషయంలో ఐరాస అనుసరిస్తున్న అస్పష్టమైన విధానాలను ఉదాహరణగా పేర్కొనవచ్చు

ఏ అల్పోన్నత దేశమైనా సరే అది స్వాతంత్ర్యం పొంది వలస పెత్తందార్ల ఆర్థిక దాస్యంనుండి బయటపడాలని తీవ్ర కృషి చేస్తున్నప్పుడు, తన రాజకీయాధికారాన్ని పదిలపరచుకొని సార్వభౌమాధికారాన్ని రక్షించుకోవడంకోసం ప్రయత్నించినప్పుడూ ఆ దేశంపై సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికా ప్రభుత్వమూ విరుచుకుపడుతున్నాయి. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో సామ్రాజ్యవాదులు [illegible] తిరిగి వాటిని స్వప్రయోజనాలకు వినియోగించుకునేందుకు సామ్రాజ్యవాదదేశాలు ముఖ్యంగా అమెరికా [illegible] ఇందుకు వారు అంతర్జాతీయ కమ్యూనిజం 'నూతన ప్రాంతాలకు (ఇది తమ పైనట్లు!) ఎక్కడ వ్యాపిస్తుందోనని' కారణం చెప్పుతున్నారు! ఇంతకంటే హాస్యాస్పదమైన విషయం మరొకటి ఉండబోదు. స్వయంనిర్ణయాధికారాన్ని, స్వంతపాలనాధికారాన్ని స్వాతంత్ర్య పోరాటాలను [illegible] అందరికీ తెలుసు. [illegible] సామ్రాజ్యవాదులు స్వతంత్ర దేశాల్లో [illegible] ఆందోళన కారణం [illegible] భారతదేశం లాంటి స్వతంత్ర దేశంలోని కొన్ని వర్గాల పత్రికలు కూడా స్వతంత్ర దేశాలు ఎక్కడ సోషలిస్టు దేశాలతో సంబంధాలు పెట్టుకున్నా వాటిని తెగడటం ప్రారంభించాయి [illegible] చివరకు ప్రధాని నెహ్రూ సహితం [illegible] ఇది [illegible]

ఇటీవల కాంగోలో జరిగిన పరిణామాలే ఇందుకు [illegible] ఐరాస [illegible] "బెల్జియన్ దురాక్రమణను ఖండించు" [illegible] కాంగో భద్రతా సంఘం [illegible] భద్రతా సంఘంలో అమెరికా పలుకుబడిగల అత్యధిక సంఖ్యగల మెజారిటీతో కాంగోలో "ఐరాస సేనల్ని" తెచ్చిపెట్టారు. [illegible] హామర్‌షోల్డ్ కాంగోలో [illegible] అనుసరించాడు కాంగో ప్రధాని లుముంబా కోరింది, ఐరాస సేనలు [illegible] బెల్జియం సేనల్ని దేశంనుండి వెళ్ళగొట్టడానికి మాత్రమే [illegible] ద్రోహి షోంబే కాంగోలో భాగమైన కటాంగా రాష్ట్రాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించి, [illegible] ఆ ప్రాంతాన్ని కాంగోలో [illegible] ప్రయత్నించే [illegible] ఐరాస సేనలు పరోక్షంగా ద్రోహి షోంబేకి తోడ్పడ్డాయి పైగా [illegible] హామర్‌షోల్డ్ అస్పష్ట వైఖరివల్ల భద్రతా సంఘం [illegible] వచ్చింది. వాస్తవానికి [illegible] భద్రతాసంఘం తీర్మానాన్ని అమలు జరపడానికి హామర్‌షోల్డ్ ప్రభుత్వానికి ఇష్టంలేక [illegible] జరిగింది పైగా కటాంగాలో [illegible] ఐరాస కార్యకలాపాలు, కాంగో ప్రభుత్వంతో [illegible] ప్రధాని లుముంబా చేసిన ప్రధాన విజ్ఞప్తిలో కూడా [illegible] ఇది సహించరాని విధానం

పైగా భద్రతా సంఘ తీర్మానంలో, కాంగో ప్రభుత్వానికి అవసరమైన సహాయాన్ని ఐరాస యివ్వాలని ఎక్కడాలేదని హామర్‌షోల్డ్ బూకరించాడు

కాని గతనెల 16న లుముంబా హామర్‌షోల్డ్‌కు వ్రాసిన లేఖలో యిలా ఉంది. "తీర్మానంలో సూచించబడిన విధంగా [illegible]" [illegible] హామర్‌షోల్డ్ [illegible] స్పష్టం చేసింది.

అంతేగాదు, హామర్‌షోల్డ్ [illegible] ప్రధాని నెహ్రూ [illegible] భారతప్రభుత్వానికి [illegible] వాస్తవ సమాచారం అందుతోందా అన్న [illegible]

స్వతంత్రదేశాలు, ముఖ్యంగా నూతన స్వతంత్రదేశాలు [illegible] సామ్రాజ్యవాదుల ఎత్తుగడలను భారతదేశంలాంటి [illegible]

కాంగో భద్రతా [illegible] కోసం 14 ఆసియా - ఆఫ్రికా రాజ్యాల [illegible] (పోలండ్, [illegible]) [illegible] భద్రతా సంఘం నిరాకరించింది హామర్‌షోల్డ్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లూ [illegible] కాంగోలో ఐరాస [illegible] అట్లాంటిక్ సైనిక కూటమికి చెందిన కొన్ని సేనలు [illegible] ఐరాస [illegible]?

అంతేగాదు, [illegible] హామర్‌షోల్డ్ కాంగోలో ఐరాస [illegible] ప్రధాని [illegible] బెల్జియం సేనలు [illegible] ఐరాస సేనలు కూడా [illegible] సోవియట్ సహాయాన్ని పొందుతున్న కాంగో [illegible] అమెరికా, బెల్జియం సామ్రాజ్యవాదులు [illegible] ఆఫ్రికా దేశాలపైనే ఐరాస కంట్రోలు [illegible]

అమెరికాలోని [illegible] "న్యూయార్క్ టైమ్స్" [illegible] "కేంద్ర ఆఫ్రికా [illegible] కొత్త పద్ధతుల్ని అవలంబించాలి కొత్త మార్గాలలో [illegible] ఆఫ్రికాలో ఏ ఎడ్డ నూతన ప్రభుత్వం (కాంగో) పై కంట్రోల సంపాదించడానికి అమెరికాకు ఐరాస అత్యంత అనుకూలమైన సాధన"

అలాగే ఆగష్టు 21వ తేదీన "న్యూయార్క్ టైమ్స్" అనే అమెరికన్ పత్రిక యింకాస్త ముందుకుపోయి యిలా అన్నది "అమెరికా [illegible] అనుసరించాలి ఆఫ్రికాపై [illegible] ఐరాసపై ఆధారపడుతోంది తన విధానాన్ని ఆఫ్రికాపై అమలు జరపడానికి అమెరికాకు ఐరాస [illegible] సాధనం దొరికింది."

అంతేగాదు, [illegible] అమెరికా రాయబారిగా పనిచేసి ఇప్పుడు [illegible] డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షఅభ్యర్థి కెన్నడీ విదేశవ్యవహారాల సలహాదారుగా [illegible] చెస్టర్ బౌల్స్ ఆగష్టు 21న "న్యూయార్క్ టైమ్స్" ఆదివారం సంచికలో [illegible]

[illegible]

అందువల్ల ఎసరు ద్దేశాలతో ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ఐరాసను ఏర్పరచిందో ఆ ఉద్దేశాలు [illegible] ప్రపంచ [illegible] నూతనమై [illegible] స్వతంత్ర దేశాలు [illegible] సామ్రాజ్యవాద [illegible]

ఆర్థికరంగం

2. మన దేశంలోనే మనమాట చెల్లుబడి అవదా ?

నూనె ధరలు నిర్ణయించడంలో విదేశ కంపెనీల సర్వం సహాధికారం

బర్మాషెల్, కాల్టెక్స్, స్టాన్‌వాక్ మొదలైన విదేశీ నూనెకంపెనీలు శుద్ధి చేసి [illegible] సోవియట్ ప్రాగా [illegible] మన ప్రభుత్వ [illegible] గతవారం [illegible]

గనులు, నూనె శాఖా మంత్రి శ్రీ మాలవీయ ఆగష్టు 8వ తేదీన లోక్‌సభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఈ విదేశీ నూనె కంపెనీలు [illegible] ప్రాగా [illegible] ధర 14 శాతం [illegible] సడలించింది. [illegible] ఈ నూతన దేశాలు [illegible] సామ్రాజ్యవాదుల ప్రభావం [illegible] అందుకే సామ్రాజ్యవాదులు [illegible] ఐరాసలోని [illegible]

స్వతంత్ర దేశాల సభ్యత్వం [illegible] ఐరాస [illegible] "మోతుబరీలు" [illegible]

— ప్రసాద్

సెప్టెంబరు-9 60

[illegible] తెలిపారు. అంతే ఈ ధర సోవియట్ ప్రాగాయిలు ధరతో పోల్చితే కిఫాయితీగా ఉంటుందా? అన్న ప్రశ్నకు సమాధానం అవారు చెప్పలేదు

కాని మూడు వారాల అనంతరం ఆగష్టు 29వ తేదీన ప్రభుత్వం నూనె విధానంపై లోక్‌సభలో చర్చ జరిగినప్పుడు శ్రీ మాలవీయ ఇందుకు సమాధానం చెప్పారు సోవియట్ ప్రాగాయిలు ధరకే కిఫాయితీగా ఉంటుందని అంగీకరించారు. ఈ విదేశ నూనె కంపెనీలు తమ విధానాలు మార్చుకొని ధరలను తగ్గించుకపోతే భారతదేశం ఇతర ఎక్కడ తక్కువ ధరలకు నూనె దొరికితే అక్కడే తెప్పించుకుంటుందని హెచ్చరించారు

శ్రీ మాలవీయ చేసిన ఈ హెచ్చరికను భారత ప్రజలందరూ తప్పక హర్షించుతారు. ఎందుకంటే ఈ విదేశ కంపెనీలు అటు ప్రాగాయిలు దిగుమతి ధరను ఇటు శుద్ధిచేసిన సరకులధరను ఏ న్యాయసూత్రానికీ కట్టుబడకుండా నిర్ణయించుతూ అపారమైన లాభాలను తీస్తున్నాయి. ఇందులో మన ప్రభుత్వానికి [illegible] మనకు ఒడంబడికలు కుదుర్చుకున్నాయి అటు ప్రపంచంలోనూ, ఇటు భారతదేశంలోనూ ఇంతవరకు నూనె పరిశ్రమలో ఈవిదేశ గుత్తకంపెనీలకే ఆధిపత్యం గనుక, వీటికి యెదురు లేదుగనుక ఇటువంటి సర్వం సహాధికారాన్ని చెలాయిస్తున్నాయి.

దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లే!

ప్రపంచంలోని మొత్తం నూనె వర [illegible] బ్రిటిష్ అమెరికాలకు చెందిన ఆయిదారు కంపెనీల చేతుల్లో ఉంది. ఈ కంపెనీల లాభాలు [illegible]

ఈ గుత్త సంస్థలు ఒకదానితో ఒకటి పోటీపడకుండా అందరూ కలిసి ప్రజలను దోచుకోడానికి కార్టెల్స్‌గా ఏర్పడ్డాయి [illegible] ప్రపంచ మార్కెట్లను పంచుకున్నట్లుగానే ప్రపంచ మార్కెట్లను [illegible] ఈ కంపెనీలు [illegible] ఒకొక్కప్పుడు ఈ గుత్తకంపెనీల మధ్య పోటీలు, స్పర్ధలు రావచ్చు, అప్పుడు ధరలతో [illegible] ఇప్పుడు స్టాండర్డ్ ఆయిల్ [illegible] కంపెనీలను దెబ్బకొట్టడానికి తన ప్రాగాయిలు ధరలను తగ్గించింది దీంతో బ్రిటిష్ పెట్రోలియం కంపెనీ తన లాభాలను దెబ్బకొట్టినందుకు ఎంతో విచారం ప్రకటించింది అంతేకాక ఇటీవల ప్రపంచ మార్కెట్టులో నూనె ధరలు తగ్గాయి సోవియట్ కూడా ప్రపంచ మార్కెట్టులోకి రావడం కూడా ఇందుకు ఒక ప్రధాన కారణ

భారతదేశంలో నూనె ధరల నిర్ణయం

భారతదేశం నూనె కంపెనీలతో మన ప్రభుత్వం గతంలో చేసుకొన్న ఒడంబడికలలో ధరలను నిర్ణయించే బాధ్యత కూడా ఈ కంపెనీలకే వదలబడింది [illegible] దిగుమతి [illegible] దిగుమతి [illegible] అధికంగా [illegible] అంగీకరించలేదా ఈ మూడు శుద్ధి కర్మాగారాల్లో తయారైన పెట్రోలును [illegible] ప్రపంచ గుత్తకంపెనీలు నిర్ణయించిన ధరకుబట్టి ఉంటుంది ఈ విధంగా భారతదేశంలో శుద్ధి కర్మాగారాలు పెట్టిన [illegible] శుద్ధిపరచిన నూనెలు [illegible] దిగుమతి [illegible] ధరలను [illegible] కంపెనీలు పొందారు

ప్రాగాయిలు దిగుమతి చేసుకొన్న ధరకు, శుద్ధిచేసిన ఉత్పత్తులు [illegible] లాభం [illegible] పెట్రోలు, గ్యాసోలిన్ మొదలైన శుద్ధిపరచిన సరకులపై [illegible] కంపెనీల ప్రభుత్వాన్ని [illegible] ధర [illegible]

మనకు ప్రాగాయిలుగాని లేక శుద్ధి కర్మాగారాలుగాని [illegible] ఈ విదేశకంపెనీలు [illegible]

ఉదాహరణకు స్టాన్‌వాక్ కంపెనీ 1950-59 మధ్యకాలంలో వ్యాపారం 609 కోట్ల 40 లక్షలు పొందిన లాభం 33 కోట్ల 30 లక్షలు

ప్రపంచ మార్కెట్టులో సోవియట్ పోటీ

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ మార్కెట్టులో సోవియట్ ప్రవేశించడంతో పశ్చిమ దేశాల గుత్త కంపెనీలపోటీకి [illegible] అడ్డంకి ఏర్పడింది. సోషలిస్టు దేశాలకే గాక ఇటలీ, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, [illegible] ఆరబ్ రిపబ్లిక్, [illegible] దేశాలకు కూడా చౌకధరలకు పెట్రోలు, ప్రాగాయిల్ కూడా ఎగుమతి చేసే స్థితిలోకి వచ్చింది. అందువల్ల పశ్చిమదేశాల గుత్తకంపెనీలు తమ నూనె ధరలను తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడింది.

సోవియట్, ఈనాడు భారతదేశం దిగుమతి చేసుకుంటున్న ప్రాగాయిలు ధరకంటే నూటికి 20-25 వంతులు తక్కువధరకు ఇవ్వడానికి సిద్ధపడింది [illegible] కంపెనీలు 11 శాతం తగ్గించినంత మాత్రాన మనకు లాభం లేదు సోవియట్ యిస్తున్న ధరకే ప్రాగాయిలును ఈ విదేశీ కంపెనీలు దిగుమతి చేసేటట్లుచూడాలి; లేకపోతే సోవియట్ ప్రాగాయిలుపైనే దిగుమతి చేయాలి శ్రీ మాలవీయ హెచ్చరిక ప్రకారం ప్రపంచ కొనుగోలుదార్ల మార్కెట్టులో కొనాలి. ధరల నిర్ణయంలో ఈ కంపెనీల [illegible] అరికట్టాలి

అస్సాం కల్లోలం

[8వ పేజీ తరువాయి]

వారి ప్రక్క జిల్లాలకు ప్రాకుతూ ఉండేవి అక్కడ ఘాతుకాలు కొన్ని రోజులు జరిగేవి తరువాత ఆ జిల్లాకు పాకాయి.

ఆ విధంగా, ముందుగా పథకం వేసుకొని, నిర్మాణ యుతంగా ఉన్న వందారికి దళాలు కూట సాగించి, జరిపిన ఘాతుకాలే యివన్నీ అని చెప్పడానికి కావలసినంత కారణ కన్పిస్తోంది. ఎందువల్లనంటే ఆ దురాచార ఘాతుకదళాలు ఒకే విధమైన ఘాతుకాలను, తగులబెట్టడమూ, లూటీలు చేయడమూ, వాటి నడుమున్నప్పుడు హత్యలు చేయడమూ రాష్ట్రమంతటా ఒకేతీరున జరిగాయి

భావి కార్యాచరణకు ప్రాతిపదిక

ఎక్కడైతే ప్రజలు నిర్మాణయుతులైవుంది, ముందుగా జాగ్రత్తగా ఉన్నారో, అల్లరిమూకలు పెద్దగా ఏమీ చేయలేకపోయాయి.

గౌహతికి ఇరవైమైళ్ళ దూరంలో ఉన్న బెల్టాల్లా గ్రామంలో కమ్యూనిస్టు పార్టీకి రైతుల్లో బలీయమైన ప్రాబల్యం ఉంది అక్కడ కమ్యూనిస్టులు శాంతి ఊరేగింపు చేసినప్పుడు, దానిని భగ్నం చేయడానికి అల్లరిమూకలు సిద్ధపడ్డారు. అప్పుడు కమ్యూనిస్టులు వాళ్ళను తరిమికొట్టారు బెంగాలీ కాందిశీకులున్న ఫటసిల ప్రాంతాన్ని దుండగులనుండి వారు రక్షించారు.

కామరూప్ జిల్లాలో కృవితిలో ఒక పెద్ద బెంగాలీ కాలనీ ఉంది అక్కడకూడా, అల్లరి జరుగకుండా పాలన పకడ్బందీ కమ్యూనిస్టులు కాలం [illegible] ఒక్కబెంగాలీ కైనయినా దెబ్బతగలకుండా కాపాడారు

గౌహాటీ జిల్లాలోగల కాలవారాము గోలక్‌గంజ్, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఏర్పడిన వాలంటీర్లు గ్రామాన్ని సంరక్షించి, రాడీమూకలను [illegible] అస్సాం విద్రోహులుగా, ఈ రాడీలు ప్రబుద్ధులను బలపరిచే [illegible] ఆ జిల్లాలోని [illegible] గ్రామంలో కూడా, ఎంతో శ్రమపడి అలసి పాలనిన [illegible] వాలంటీర్లను ప్రశంసిస్తున్నారు

సిబ్‌సాగర్ జిల్లాలో రంపూర్ గ్రామ కమ్యూనిస్టుల స్థానిక అస్సామీలను సమీకరించి, గూండా మూకలతో పోరాటం సాగించి, చివరకు పారద్రోలారు.

నౌగాంగ్ జిల్లానుంచి ఉత్సాహకరమైన వార్తలు వస్తున్నాయి

పోరాట గాథలూ, ఐక్యతకు ప్రదర్శించే గాథలూ వినవస్తున్నాయి. జిల్లాలోని స్థానిక కమ్యూనిస్టులూ, కాంగ్రెసు వాదులూ ఉద్రేకం చెప్పనున్న పుకారులను సంరక్షించడానికి ముందుకు వచ్చారు [illegible]

కాలం ఏది? ప్రభుత్వరంగంలో శుద్ధి కర్మాగారాలు ఇంకా తయారుకాలేదు కదా! కాల్టెక్స్, బర్మాషెల్, స్టాన్‌వాక్ శుద్ధికర్మాగారాల ప్రస్తుత ప్రమాణం సరిపోదు అందుచేత ఈ శుద్ధికర్మాగారాల ప్రమాణం పెంచడానికి అవకాశం యివ్వరాదా?" అని వీరి వాదన.

కాని కేంద్రప్రభుత్వం ఆమోదించిన పారిశ్రామిక విధానతీర్మానం ప్రకారం ప్రభుత్వరంగంలో తప్ప నూనె పరిశ్రమను విస్తరింపచేయరాదు స్వదేశీ నూనె శుద్ధికర్మాగారాలను విస్తరింపచేయడానికి అనుమతించడమంటే ఈ తీర్మానానికి తిలోదకాలివ్వడమే అవుతుంది ఈ తీర్మానానికి ఈ విధంగా తిలోదకాలివ్వరాదని చెప్పేందుకు మనదేశంలో విదేశీ గుత్తకంపెనీలు [illegible] ప్రభుత్వరంగం [illegible] [illegible] మనదేశంలో [illegible] పెట్టుబడిదారీవర్గ దీనికి మద్దతు

నూనె పరిశ్రమలో [illegible] సంస్థలు

కోట్ల డాలర్లు

కంపెనీ	దేశం	వ్యాపారం	లాభం
స్టాండర్డు ఆయిల్ (న్యూజెర్సీ)	అమెరికా	754-26	56-25
సోకొనీ మొబిల్ ఆయిల్	,,	288-57	15-68
గల్ఫ్ ఆయిల్	,,	276-84	32-95
రాయల్ డచ్ షెల్	బ్రిటన్, హాలెండ్	547-29	42-16
బ్రిటిష్ పెట్రోలియం	బ్రిటన్	67-52	17 84

కాని అప్పుడే ఈ విదేశీ కంపెనీలూ, వాటికి యీదేశంలో మద్దతు నిచ్చే బడా బూర్జువావర్గమూ, వారిపత్రికలూ ఒక ప్రచారాన్ని లేవదీస్తున్నాయి "సోవియట్ ప్రాగాయిలుతో రాగా నాతప్పు వానిని శుద్ధిపరచడానికి అవ యున్నాయి. ఇతర అన్ని పరిశ్రమలలో బాటు నూనె పరిశ్రమలో కూడా ప్రైవేటు రంగం ప్రారంభించిన ఈ ఉద్యమ్యం యుద్ధ గురించిచర్చిద్దాం. ఆగష్టు 2

—పరకాల

[illegible] ఎంతమంది రక్షించారో అంతమందిని రక్షించారు

ఆ జిల్లాలో ఉన్న పార్టీ నాయకులలో శ్రీ ఫణిబోరా సోదనను నిలిపినవారు బెంగాలీలూ, అస్సామీలలో విశ్వశాంతి సమితి స్థాపించటానికి స్థానిక కమ్యూనిస్టులూ, కాంగ్రెసువాదులూ కృషి చేశారని ఆయన చెప్పారు. వారు [illegible] నిబంధనలను రూపొందించారు.

ప్రజాస్వామ్యం తిరిగి బలపడుతుంది

ఆ నివేదనల ప్రకారం, పేటక్కురూ గ్రామాన్ని వదలి వెళ్ళడంగాని, తిరిగి గ్రామంలో ప్రవేశించడంగాని జరగదు [illegible] ప్రమాదకరమైన [illegible] సమస్యలకు [illegible] ఏర్పాటు చేయాలి అన్నారాయన.

అస్సాం తిరిగి ఆ పూర్వ ప్రశాంత వాతావరణానికి ఈ ప్రాతిపదికపై కార్యాచరణ కొనసాగించాలి.

ఈ [illegible] ప్రజాస్వామ్య [illegible] సహాయం [illegible] శ్రీ ఫణిబోరా [illegible] ప్రభుత్వాధికారులు [illegible] సంప్రదాయాలతో, [illegible] కన్నవారికి [illegible]

గోష్ఠి ముగిసిందే తడవు అస్సాం కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఫణిబోరా ఒక పెద్ద పత్రికా ప్రకటన చేశారు. తన రాష్ట్రములో కొంతవరకు ప్రశాంతత ఏర్పడిందని, కాని సమస్యలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని ఆయన చెప్పి, యీ విధంగా అన్నారు: ఉద్రేకాలు కొంతవరకు చల్లబడ్డాయి కాని వాటి నిరసనలు, రాజుకుంటున్న దేవులు వచ్చు. ఈ విషయంలో పేరుకుపోయిన [illegible] వార్తలపట్ల ఆందోళన ఉత్పన్నమవుతుంది వ్యక్తం చేశారు. అటువంటి సంఘటనలూ, అస్సాం-బెంగాలీ పత్రికల్లో కొన్ని సాగిస్తున్న విషపూరిత ప్రచారమూ, [illegible] భయంకరమయిన, దారుణ సంఘటనలకు దారితీయవచ్చునని ఆయన ఆందోళన

గోష్ఠి ముగిస్తూ ఆయన ఈవిధంగా చెప్పారు.

అస్సాంలో ప్రజాస్వామ్యం తప్పక పొందుతుందని యిచి చెడం కష్టం కష్టం. 1948 సంవత్సరంలో పశ్చిమబెంగాల్లో చెలరేగిన కల్లోలాలు, త్వరలోనే అక్కడ ప్రజాస్వామ్యం పునఃస్థాపనకు దారితీసాయని. అటువంటి కర్తవ్యదీక్ష పరిస్థితి అస్సాంలో తప్పక నశించిపోతుంది [illegible]

కొద్దిగా దుష్ప్రచారాలు జరుగుతున్నా, నిరీక్షణ [illegible] సంపూర్ణమైన ఆశాభావంతో [illegible] ప్రజాస్వామ్య అస్సాం [illegible] ఉద్యమాలు తెస్తారు"

కాఫీ పై ముదరుడ

[illegible]

కడపజిల్లా [illegible] అధ్యక్షులు శ్రీ పెద్ద శిద్దారెడ్డి గారు యిలా వ్రాస్తున్నారు

కడపజిల్లా లక్కిరెడ్డిపల్లె తాలూకా రాయచోటి గ్రామం, కల్లూరిపల్లె గ్రామంలోని ప్రజలు కంకి కాయ కాఫీవ్యాపారమునందు దేవుళ్ళను వడ్డమ [illegible] ఆరోపణ [illegible] [illegible] భూమిలో [illegible] కొందరు ప్రజలు [illegible] "[illegible]" [illegible] కొనుచున్నారు [illegible] [illegible] ప్రభుత్వానికి [illegible]

వినోదం : విజ్ఞానం:



నిప్పుకోడి

జాగాకొనగల పక్షులు కాడ జాతి మూలంగా ఎగిరే శక్తిని కోల్పోయాయి. తర్వాత క్రమంగా వాటి రెక్కలు కూడా చిన్నవి అయిపోయాయి. బలమైన కాళ్లు అభివృద్ధి చెందాయి. పరుగెత్తే శక్తి అభివృద్ధి చేసుకున్నాయి ఈ జాతికి చెందిన పక్షులలో మేటి నిప్పుకోడి ఆస్ట్రేలియాలోని "కాసావరీ" "యాము", న్యూజిలాండు లోనిని చెందిన "కివి" యీజాతికి చెందినవే. అయితే అవి నిప్పుకోడికంటె చిన్నవి

నిప్పుకోడి ఆఫ్రికా ఖండంలోనూ అరేబియాలోనూ నివసిస్తుంది. ఇది నిప్పుల ఎక్కువ కలిసిన యిసుక ప్రాంతాల్లో నివసించడంవల్ల దీనికి నిప్పుకోడి అనే పేరు వచ్చింది. దీని గ్రుడ్డు చూడటానికి పెద్దదిగా ఉంటుంది అడపక్షి 9 వరకు గ్రుడ్లను పెడుతుంది మగపక్షి, అడపక్షి కలసి వాటిని పిల్లలను చేస్తాయి మగపక్షి యీకలరంగు నల్లగాను, అడపక్షి యీకలరంగు బూడిదరంగుగాను వుంటుంది రెండూ పక్షులూ మైన సైజులో వుంటాయి

బాగా ఎదిగిన నిప్పుకోడి 8 అడుగుల ఎత్తు వుంటుంది ఇవి గంటకు 40 మైళ్ళ వేగంతో పరుగెత్తగలవు వేగంగా పరుగెత్తేటప్పుడు వీటి అడుగుకూ, అడుగుకూ మధ్యదూరం 12 అడుగులవరకూ వుంటుంది. దీనికాలికి రెండు వ్రేళ్ళుమాత్రమే వుంటాయి వాటిచివర బలిష్టమైన గోరు వుంటుంది

ఈ కాలిగోళ్ళతోనే శత్రువులనుండి ఆత్మరక్షణ చేసుకొంటుంది నిప్పుకోడి దీని కాలితన్ను ఎంతబలంగా వుంటుందో ఒక ఉదాహరణ చెబుతాను. ఆఫ్రికాలో ఒక నిప్పుకోడిని పట్టుకోబోయిన ఒక శ్వేతజాతీయుని పొట్ట ఎముకలు విరిగి ముక్కలు అవాని మొదలయినవి [illegible] మాంసం [illegible] వచ్చిందట ఆతడు [illegible] మరణించాడని చెప్పారు

అయితే నిప్పుకోడి చాలా పిరికిది ఆందుచే యిది ఆత్మరక్షణకే ఎవరైనా [illegible] అలసిపోతుంది [illegible] అలసిపోయినపుడు భయంవల్ల తెలివితేటల్ని కోల్పోయి తలను యిసుకలో దూర్చి నిశ్చలంగా వుండిపోతాయి. అప్పుడు శత్రువు వీటిని సులభంగా పట్టుకుంటాయి

వీటి యీకలు ఎంతో విలువైనవి అందుచే వీటిని [illegible] పెంచి వీటి యీకలతో వ్యాపారం చేస్తారు యీ యీకలతో తయారుచేయబడిన [illegible] పులు, దిండ్లు, కాలీనులు ఎంతో ఖరీదైనవి పూర్వకాలంలో చక్రవర్తులు, రాజులు మాత్రమే వీటిని ఉపయోగించే వారు

ఆహారం జీర్ణం చేసుకోవడానికి, యివి రాళ్ళను మింగుతాయి. ఒకసారి ఒక నిప్పుకోడిని చంపి దాని పొట్టలో [illegible] ఖరీదైన వజ్రాలు దొరికిందట. ఆఫ్రికా ఖండం వజ్రాలకు ప్రసిద్ధి [illegible] వజ్రాలతో కొంతకాలం వీటిని వేటాడి చంపారు [illegible] ఏదో తలవని తలంపుగా దొరికే వజ్రాన్ని తినడం సంభవించిందని తెలుసుకున్నారు

నిప్పుకోళ్ళు యీనాడు ఆఫ్రికా ఖండపు అరణ్యాల్లో అసంఖ్యాకంగా వున్నాయి

వీరపనేని కుటుంబరావు

31 8-60



నిప్పుకోడి గుడ్డు - ప్రక్కన కోడిగుడ్డు

ఒలింపిక్ పోటీలనుండి, భారత ఫుట్‌బాల్ జట్టు నిష్క్రమణ

ఒలింపిక్ ఫుట్‌బాల్‌లో భారతజట్టు, పెరూ జట్టుతో రెండు గోలుల తేడాతో ఓడిపోయి, భారతీయుల ఆశా భంగం కల్గించింది. ఈఓటమితో, ఇక ఒలింపిక్ రంగంనుండి నిష్క్రమించినట్లే అయినప్పటికీ, భారతజట్టు, గతంతో పోల్చిచూస్తే, ఈ పోటీల్లో ఎక్కువ నైపుణ్యాన్ని, సమర్థతనూ ప్రదర్శించిందనే చెప్పాలి.

క్రామర్ ప్రత్యేకత

ఇంతవరకూ జరిగిన ఒలింపిక్ పోటీల్లో, మరో విశేష మేమిటనగా, తూర్పు జర్మనీకి చెందిన కెమిస్ట్రీ విద్యార్థిని, వరుసగా రెండు బంగారు పతకాలను సంపాదించి ఒక ప్రత్యేక ఘనతను సంపాదించుకుంది. 17 సంవత్సరాలుగల ఆ విద్యార్థిని పేరు ఇంగ్రిడ్ క్రామర్. ఆమె స్ప్రింగుబోర్డు డైవింగ్‌లోనూ, హై డైవింగులోనూ ప్రథమంగావచ్చి, ఈ పోటీల్లో కొన్ని సంవత్సరాలుగాఉన్న అమెరికా గుత్తాధిపత్యాన్ని పోగొట్టింది. ఆమెకు జేజేలు.

ఇంగ్రిడ్ క్రామర్

రెండు బంగారు పతకాలను పొందిన తూర్పు జర్మనీ యువతి

డాన్ ఫ్రేజర్



బంగారు పతకాన్ని పొందిన ఆస్ట్రేలియా యువతి

ఒలింపిక్ కమిటీ తూర్పు జర్మనీని ప్రత్యేకదేశంగా గుర్తించలేదు. అందువలన తూర్పు జర్మనీ క్రీడాకారులూ, పశ్చిమ జర్మనీ క్రీడాకారులూ కలసి, జర్మనీ పేరున ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. పీపుల్స్ చైనా అసలు పాల్గొనలేదు.

భారత ఫుట్‌బాల్ జట్టు ఆటతీరు

క్రీడానిపుణులెవ్వరూ కూడా భారత జట్టు ఫైనల్సుకు వచ్చే అవకాశమున్నదని అనుకోలేదు. అయినా భారత ఫుట్‌బాల్ జట్టు హంగరీ, ఫ్రాన్సులతో ఆడినప్పుడు, బ్రహ్మాండమైన ఆటను ప్రదర్శించి ప్రశంసలను పొందింది.

కాని, ఫ్రాన్సు జట్టుతో ఆడినప్పుడు భారతజట్టు గనుక కొంచెం శ్రద్ధతో ఆడివుంటే, నెగ్గే అవకాశం ఉండేది. ఆనాటి వైఫల్యానికి ప్రధానంగా భారతజట్టు కెప్టెన్ బెనర్జీ, గోస్వాములు కారణమని చెప్పవచ్చు. వారు అనాయాసంగా కొట్టగలిగిన బంతులను గోలు చేయకుండా పాడుచేశారు. దాంతో ఫ్రాన్సుతో ఆడిన ఆట డ్రా అయింది. లోగడ అనేకసార్లు వ్యాఖ్యానించినట్లు గానే భారతజట్టు ఆటగాండ్రకు గోలు చేసే శక్తి లోపించింది. ఆలోపమే ఈ పోటీల్లోనూ ప్రస్ఫుటంగా బయటపడి చివరకు పెరూ జట్టుతో ఓడిపోవడంకూడ జరిగింది. పెరూతో ఓటమి అన్న వార్త భారతీయులను సహజంగానే నిస్పృహ పరుస్తుంది. ఈ ఓటమితో యిక యీ ఒలింపిక్ పోటీల్లో భారత ఫుట్‌బాల్ జట్టు పాల్గొనే అర్హతను కోల్పోయింది. ఈసారి జట్టులో ఎక్కువమంది కొత్త యువకులుండడం విశేషం.

ఇన్ని పోటీలు జరిగినా, భారత దేశానికి ఒక కంచుపతకమైనా రాలేదే అన్న నిరాశ నిస్పృహలు భారతీయులను వేధిస్తున్నాయి. ఆ నిరాశ నిస్పృహలకు తోడుగానే భారత క్రీడాకారులు వంద, 15 వందల మీటర్ల పరుగుల్లో తొలి రెండులోనే అర్హతను కోల్పోవడం మరింత ఆశాభంగం కల్గించిందని చెప్పవచ్చు. ఈ దుస్థితికి, క్రీడాకారులను నిందించడం కన్నా, స్వాతంత్ర్యం వచ్చి 12 సంవత్సరాలైనా, క్రీడారంగం పై అశ్రద్ధనూ, నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ కనీసప్రోత్సాహాన్నైనాయివ్వని భారతప్రభుత్వ విధానాన్ని నిరసించాలి. నిజానికి క్రీడాకారులకివ్వవలసిన సదుపాయాలపట్ల గానీ, వారికి చూపవలసిన ఆదరణను గానీ ప్రభుత్వం ఏం చూపుతోంది?. యిప్పటికీ క్రీడలు దేశవ్యాప్తంగా అభివృద్ధిచెందడానికి ఒకనిర్దిష్టమైనపథకమూ కార్యక్రమమూ లేనప్పుడు, కేవలం ఉత్సాహంతో వ్యక్తిగతంగా శ్రమపడుతున్న మన క్రీడాకారులను నిందించడం ఏమంత న్యాయం?

వందమీటర్ల పరుగులో భారతీయుడేగాక, ఏ ఆసియావాసీ అర్హత సంపాదించలేకపోయారు.

ఆసియా ఆర్థిక బడుగు దేశాలకి చిహ్నమే ఈ దుస్థితికూడా. ఈ దుస్థితి తొలగించు కోవడానికి ఇప్పటికైనా పట్టుదలతో ప్రభుత్వాలు స్వతంత్రంగా పనిచేయడం అత్యవసరం

సైకిల్ పోటీల్లో ఇటలీకి 6 బంగారు పతకాలు

ఒలింపిక్ సైకిలు పందాలు జరిగినవి ఆరు తరహాలు, ఆ ఆరింటిలోనూ, ఇటలీ సైక్లిస్టులు అయిదింటిలో ప్రథమస్థానం సంపాదించి 6 బంగారు పతకాలను యిటలీ దేశానికి సంపాదించారంటే వారిది సామాన్య ప్రజ్ఞ కాదు. ఆ విధంగా యిటలీదేశానికి క్రీడా ప్రపంచంలో మంచి గౌరవం లభించింది. అరవ పోటీలో కూడా అరచక్రం తేడాలో ఇటలీ సైక్లిస్టుకు ప్రథమస్థానం లభించక ద్వితీయస్థానం లభించింది. ఇటలీ సైక్లిస్టుల గుత్తాధిపత్యాన్ని పోగొట్టిన కీర్తి సోవియట్ సైక్లిస్టు కాపిటనోవకు దక్కింది. అటువంటి ఘనతను సాధించిన ఇటలీ సైక్లిస్టులకు అభినందనాలు. అదేవిధంగా, సైకిలు పందాల్లో వరుసగా రెండు బంగారు పతకాలను సంపాదించిన యిటాలియన్, సాంటే గియార్డోనీకు అభినందనాలు.

జాన్ డెవిట్



బంగారు పతకాన్ని పొందిన ఆస్ట్రేలియా యువకుడు

ఈతపోటీల్లో అమెరికాకు 6 బంగారు పతకాలు

వివిధ రకాల పురుషుల, మహిళల యీత పోటీల్లో, ఎక్కువ భాగం బంగారు పతకాలు ఆస్ట్రేలియా ఈతగాండ్రకూ, అమెరికా యీతగాండ్రకూ లభించాయి

రెండురకాల రిలే ఈతపోటీల్లోనూ అమెరికా జట్టుకే బంగారు పతకాలు లభించాయి 16 ఏండ్ల వనిత వాన్ సాల్జా 4 వందల మీటర్ల ఫ్రీస్టయిలు ఈతలో బంగారుపతకం పొంది కొత్తరికార్డు స్థాపించింది, అదేవిధంగా మరో అమెరికన్ బిల్ మల్లికెన్‌కు ఒక బంగారుపతకంలభించింది వందమీటర్ల సీతాకోకచిలుక తరహా యీతపోటీలో అమెరికన్ వనితకారోలిన్ స్కూలర్‌కు బంగారుపతకం లభించింది కొత్త రికార్డు స్థాపించింది.

టోబియన్ అనే మరో అమెరికన్ ఈతగానికి లభించాయి. ఈ విధంగా యిప్పటికి (శుక్రవారంనాటికి) అమెరికాకు లభించిన 7 బంగారుపతకాల్లోనూ 6 ఈత పోటీల్లో లభించినవే. మరో బంగారు పతకం షాట్‌పుట్‌లో అమెరికన్ బిల్ నీడర్‌కు లభించింది

ఆస్ట్రేలియాకు 4 బంగారు పతకాలు

ఆస్ట్రేలియాకు చెందిన పురుష ఈతగాండ్రు జాన్ డెవిట్, మర్రే రోజ్, డేవిడ్ థీల్‌కు వివిధ ఈతపోటీల్లో 3 బంగారుపతకాలూ లభించాయి. మర్రే రోజ్ కొత్తరికార్డును స్థాపించాడు ఆస్ట్రేలియా వనిత డాన్ ఫ్రేజరు స్త్రీల ఈతపోటీలో ఒక బంగారు పతకం సంపాదించుకుంది, ఆవిధంగా ఇప్పటికి ఆస్ట్రేలియాకు లభించిన 4 బంగారు పతకాలు ఈతపోటీల్లో దక్కినవే. 56 ఒలింపిక్ పోటీల్లో (1956), ఈ దేశానికి ఈత పోటీల్లో 8 బంగారు పతకాలు లభించాయి

రష్యను క్రీడాకారుల విశిష్టత

ఈ ఒలింపిక్ పోటీల్లో వివిధరంగాల ఆటల పోటీల్లో తమ వ్యక్తిగత జట్టు ప్రతిజ్ఞ ప్రదర్శించి, తమ దేశానికి కీర్తి ప్రతిష్టలను చేకూరుస్తూన్న క్రీడాకారులకు అభినందనములు. ఇంతవరకూ రష్యను క్రీడాకారులు తమ దేశానికి 12 బంగారుపతకాలు సాధించిపెట్టారు పరుగుపందాల్లో 3, సైకిలుపందెంలో 1, కుస్తీలలో 3, హైజంపులో 1, కత్తిసాములో 1, మహిళల పోటీల్లో, లాంగ్‌జంప్‌లోనూ, 80 మీటర్ల హార్డిల్సులోనూ, జావెలిన్ త్రోలోనూ 3 బంగారు పతకాలు యిప్పటికి (శుక్రవారంనాటికి) లభించాయి

చిన్న సోషలిస్టు దేశాలైన రుమేనియా, హంగరీలకు కూడా బంగారు పతకాలు లభించాయి హంగరీ కిప్పటికి మూడు బంగారు పతకాలూ, రుమేనియాకు ఒకటీ లభించాయి. ఆ దేశ ప్రభుత్వాలు క్రీడారంగాలపై చూపుతున్న శ్రద్ధ, ఆదరాభిమానాలే, ఆ దేశపు క్రీడాకారుల విజయాలకు ఎక్కువ కారణం

హాకీ పోటీలు

హాకీ పోటీల్లో, పాకిస్తాన్ క్వార్టరు ఫైనల్సుకు చేరుకుంది. భారతదేశం కూడా యిప్పటికి డెన్మార్కు, హాలెండు దేశాల నోడించి నాలుగు పాయింట్లు సంపాదించింది హాకీలో భారతదేశానికి ఒక బంగారం పతకం లభిస్తుందన్న ఆశను నిలబెట్టవలసిన భారం మన హాకీ జట్టుమీద ఉంది మన జట్టు పాకిస్తాన్ జట్టుతో క్వార్టరు ఫైనల్సులో ఆడవలసి రావచ్చునంటున్నారు. ఈ ఆటలో మన దేశాధిక్యతను సవాలు చేయగలిగింది పాకిస్తాన్, జర్మనీ దేశాలు అయినప్పటికీ మన జట్టు, ఈ పోటీల్లో విజయం సాధించి, మన ఆశలను నిలబెట్టుందని ఆశిద్దాం

ఇకపోతే జర్మనీజట్టు కెన్యాతో ఓడిపోవడాన్నిబట్టి చూస్తే, మన జట్టు జర్మనీజట్టుకు పెద్దగా భయపడవలసిన పని కన్పించదు కెన్యా జర్మనీని 7 గోలుతో ఓడించడం గమనించదగింది ఇప్పటికి కెన్యాకు జర్మనీ కన్నా ఎక్కువ పాయింట్లు లభించాయి

ఇంతవరకూ ట్రాక్ ఫీల్డు పోటీల్లో పైచేయిగా ఉండే అమెరికాకు ఇప్పటికి ఆశాభంగం కల్గిందని చెప్పవచ్చు వందమీటర్ల పరుగులో పశ్చిమ జర్మను యువకుడైన హారీకి బంగారు పతకం లభించింది ప్రపంచంలో వేగంగా పరుగెత్తేవానిగా ఇతడు పేరుపొందాడు. హైజంపులో సోవియట్ యువకుడు షావ్లేకాడ్జెకు బంగారు పతకం లభించింది ప్రపంచ రికార్డును స్థాపించాడన్న అమెరికా నీగ్రో యువకునికి కనీసం ద్వితీయ స్థానమైనా లభించలేదు ద్వితీయస్థానం కూడా లభించకపోవడం ఆశ్చర్యం!

అమెరికన్ థామస్ కాంస్యంతో గెల్పును కాలదన్నుకున్నాడు.

మహిళాలోకం

ఉత్తేజం పొందాలి

వివిధ దేశాలకు చెందిన యువతులు తమకూ, తమ దేశాలకూ కీర్తిప్రతిష్ఠలు సంపాదించడంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నారని చెప్పడానికి ఈ ఒలింపిక్ పోటీలే తార్కాణం యువతులు కూడా కొత్త కొత్త రికార్డులను స్థాపించి, అసామాన్య ప్రతిభను సంపాదిస్తున్నారు ఈ మహిళా క్రీడాకారులను చూచి మహిళా లోకమూ నిజంగా గర్వపడాలి భారత మహిళా లోకము ఉత్తేజంపొంది ముందడుగు వేయాలి.

మూడవ ప్రణాళికలో ఏడు కొత్త రైలు మార్గాల నిర్మాణాన్ని మద్రాసు ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేసింది.

ఒలింపిక్ బహుమాన పతకము

ప్రథమ స్థానమునకు బంగారు పతకమూ, ద్వితీయ స్థానమునకు రజత పతకమూ, తృతీయ స్థానమునకు కంచు పతకమూ క్రీడాకారుల కివ్వబడుతుంది ఎడమవైపు చిత్రం: విజయ చిహ్నంగా ఒక మహిళ ఒక మాలను పుచ్చుకొన్న చిత్రం కుడివైపు చిత్రం: గెలుపొందిన క్రీడాకారని తోటిమిత్రులు సంతోషంతో చేతుల మీద కూర్చొ పెట్టుకుని పైకెత్తుతున్న చిత్రం.

గ్రంథ పరిచయం

లంకెలబిందెలు

వెల రు. 1-50 న. పైసలు
ప్రచురణ. రఘు బుక్ షాప్
మెయిన్‌రోడ్, తెనాలి.

గండభేరుండం గంగయ్య, ముక్కోటి ముత్తయ్య ఇద్దరూ పెద్ద ఆస్తులు కలవారు. ఒకరికి రెండో వారికి ప్రతిస్పర్థవున్నా ఇతరుల్ని బాధించడంలో ఇద్దరూ దొంగలు. వీరిపాలాల మధ్యనున్న గాడిదపాటి రైతు కాంతయ్య ను 'ఉద్ధతుల మధ్యమున పేదకుండదరము' అన్నట్లయింది వాళ్ళను సాధించడానికై కాంతయ్య తన పొలంలో పెద్దనిధి ఉన్నదనే పుకారుపుట్టించి, భూస్వాములిద్దర్నీ పోటీగా పాటలోకి తెచ్చి అధికమైన ధరకు భూమిని వారికి అంటకడతాడు ఆ పొలంలో నిధి దొరకక వారు కాంతయ్యను చంపడానికి సిద్ధమౌతారు. అంతకు పూర్వం నుంచీ వారి నేరాలను కనిపెట్టివున్న ఒక పోలీసు ఆఫీసరు సమయానికి వచ్చి కాంతయ్యను కాపాడాడు గంగయ్య ముత్తయ్యలు తమ అనుచరబృందంతో సహా అరెస్టయ్యారు.

ఎవరిని నమ్మకు

వెల: 75 న పైసలు

గంగాధరం చిన్నవాడే ప్రేమించి పెళ్ళిచేసుకొన్న పడుచును (సత్యవతి) ఆమె బిడ్డ అర్జునరావును వదలి ధనాశతో మరో పెళ్ళి చేసుకొన్నాడు రెండో వివాహానికి కలిగిన బిడ్డ భీమారావును ధనాశతో దూరం చేసుకొన్నాడు. తన తప్పు తెలుసుకొన్నా, కన్న కొడుకులే నమ్మలేని స్థితికి వచ్చాడు

త్యాగమూర్తి

వెల: 75 న పైసలు

మదన్ శుద్ధ మోసగాడు అతని వలలో పడి పార్వతి, ఎంతో ప్రేమిస్తున్న అన్నను, మర్యాదను కూడ త్యజించి గృహత్యాగిని కాసిద్ధమయింది మదన్ ద్రోహమయ జీవితాన్ని ఎరిగిన ఆదే ఇల్లు (ఆయింటినౌకరు) పార్వతిని కాపాడడానికి ప్రాణాలొడ్డేసి ప్రాణత్యాగంచేసి మదన్‌నే దోషచింతనను బయటపెట్టాడు. ఈ రెండింటినీ ప్రచురించినది

పై మూడింటిని శ్రీ కొడాలి గోపాలరావు రచించారు

ఉదయసాహితీ పబ్లికేషన్సు
విజయవాడ-1.

ఇదేనా ధర్మం

రచన జానశ్రీ
వెల: రూపాయి
నిర్మలానంద కుటీరం,
సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా.

రఘురామయ్య చనిపోతూ తన కూతురు లలిత, రెండో కొడుకు గోపీని, కొంత ఆస్తిని తన మిత్రుడైన రంగయ్యకు అప్పచెప్పాడు రంగయ్య ఆ ఆస్తి కాజేసి లలితా, గోపీలను హింసపెడుతూంటే వారు తన వాళ్ళ చేతులు కట్టేసి, తన ఆస్తి తీసుకొని పారిపోయారు. రంగయ్యగారూ, రాఘవయ్య పెద్దకొడుకు రాజా కలిసి తనను కట్టేసి తన ఆస్తికోచుకున్నారని పోలీసు రిపోర్టిచ్చాడు.

రాఘవయ్య చనిపోక పూర్వమే ఆయన పెద్ద కొడుకు రాజా ఉద్యోగాన్వేషణకు పట్టణం పోయాడు ఒక మిల్లు మేనేజరూ, బంట్రోతూ అతని వద్దనున్న ధనాన్ని కాజేస్తే పిచ్చివాడై పోయాడు

ఈ కుటుంబాన్ని రాజా మిత్రుడు వేణు అనే యువకుడు ఆదుకుని రంగయ్యనూ మేనేజరునూ, బంట్రోతునూ బయటకు తెచ్చి అరెస్టు చేయించాడు.

* * *

పిరికిగుండెలు

వెల. 75 నయాపైసలు.
వెంకటేశ్వర పబ్లికేషన్సు
పులిపాటివారి వీధి, విజయవాడ-1.

శ్రీ కొడాలి గోపాలరావు గారి నాటికలలో ఇదొకటి

మశూచికం పడి కురూపిగా తయారైన చంద్రశేఖరం ఇతరుల ముఖాలు చూడలేక, బంధువుల యిళ్ళకు పోలేక ఒంటరి తనంతో బాధపడతాడు భార్యకు దుఃఖం కలిగిస్తాడు చివరకు అది పిరికిదనం తప్ప వేరే కాదని గ్రహించి తన తప్పు సవరించుకొంటాడు.

సంస్కృత సామెతల్ని, ఇంగ్లీషు పదాల్ని యధాశక్తి ఖూనీ చేసే ప్రయత్నం ఇందులో హెచ్చుగా కనిపిస్తోంది

* * *

నవోదయం

రచన : పాపోలు పెద అరవాలు
వెల. 1 25 న పైసలు
ప్రతులకు॥ ఆంధ్రస్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ ఆఫీసు, రాజమండ్రి

సహకార పరపతి సంఘాల వలన రైతులకు కలిగే మేళ్ళను ప్రబోధించే నాటకం రత్తయ్య అనే రైతును మాధవరావు అనే ఒక వ్యాపారస్తుడు వడ్డీపై వడ్డీలుకట్టి, ఇచ్చింది జమకట్టక అప్పుపెంచి ఆస్తి కాజేశాడు కాని వారి కొడుకులు పరపతి సంఘాన్ని నెలకొల్పారు దానిని నిర్మూలించడానికి ఎన్నో అఘాయిత్యాలు చేసిన మాధవరావు పశ్చాత్తాపంతో నాటకం ముగుస్తుంది.

* * *

లోగుట్టు

రచన: రవిశ్రీ
వెల 0 75 న పైసలు
ప్రతులకు మల్లాది సూర్యనారాయణ,
కోలమూరు పోస్టు.
భీమవరం తాలూకా ప. గోదావరి

సైంటిస్టు చంద్రమోహన్ ఏదో గొప్ప పరిశోధనలు సాగిస్తున్నానంటూ తలుపుమూసి పరిశోధనశాలలో దొంగనోట్లు చేస్తున్నాడు అప్పుల్నీ, స్నేహితుల్నీ అందర్నీ మోసగిస్తాడు ద్రోహం బయటపడి, విషంత్రాగి మరణిస్తాడు నాటకం అసందర్భ సంభాషణల పుట్టగా వుంది.

* * *

రౌడీ మల్లన్న

రచన ఎం. ఎ ఖాదర్ (శివశ్రీ)
వెల 75 న పైసలు
ప్రతులకు ఉషానంద పబ్లికేషన్సు
శ్రీనివాస అగ్రహారం.
నెల్లూరు.

దొంగనోట్ల ముద్రణలో అనుమానింపబడుతున్న శంకరదాస్, హరి, శెట్టి వగైరాలు తమను వెంటాడుతున్న సి ఐ డి ని చంపించడానికి రౌడీ మల్లన్నను నియమిస్తారు. కాని సి ఐ డి ఆఫీసరు ఆవిధంగానే మల్లన్నను తనవైపు త్రిప్పుకొని, అతని సహాయముతో దొంగనోట్ల ముఠాను అరెస్టు చేశాడు

నాటిక బాగానే వుంది

* * *

దొంగల్లో దొర.

రచన. రతన్
వెల 8' నయాపైసలు.
మహతీ పబ్లికేషన్స
సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా.

రాఘవయ్య పూజారి, భగవాన్ పెద్దమనుష్యుల్లా వ్యవహరిస్తూ తమచేతి చిక్కిన సంచిలోవున్న ధనాన్ని ఎవరికి వారే కాజెయ్యడానికి ప్రయత్నిస్తారు అది కుదరక పంచుకొనేటందుకు పూనుకుంటారు కాని కోటయ్య అనే పేదకూలీ నిజాయితీ ఫలితంగా ఆ సంచి దాని స్వంతదారుకు చేరుతుంది భగవాన్ దొంగగా పట్టుబడ్డాడు పూజారి, రాఘవయ్యలు అవమానం పొందారు

నాటిక బాగానే వుంది

* * *

గతానుగతం

రచన. బెల్లంకొండ రామదాసు
వెల. 0-75 నయాపైసలు,
ప్రచురణ ఉదయసాహితి పబ్లికేషన్సు
విజయవాడ

ఇందులో అమృతం, గతానుగతం అనే చిన్న నాటికలు రెండున్నాయి

* * *

మానవత్వం

వెల. 50 నయాపైసలు.

పరిష్కారం

వెల 50 నయాపైసలు
ప్రచురణ పులిశెట్టి రామకృష్ణ
కోడూరు, (కడప జి.)

కులవ్యవస్థ అంతరించాలనీ, అస్పృశ్యత తొలగాలనీ కోరడం చాల ఉదాత్తమైనదే వాటిని ప్రతిపాదిస్తూ ప్రబోధాత్మకంగా నాటకాలు వ్రాయాలనే సంకల్పం కూడా ఉదాత్తమైనదే

కాని, కష్టాల బాధలు పోవాలన్నా, జాతిలో పరస్పర గౌరవ మర్యాదలు పెంపొందాలన్నా, ఉద్యోగాలలో సమత్వభావం ఏర్పడాలన్నా వర్ణాంతర వివాహాలే జరగాలని ప్రతిపాదించడం కొంచెం అతిగా సాగతీస్తున్నట్లనిపించక మానదు.

ఈ రెండు నాటికలలో సిద్ధాంతాల కోసం పాత్రలూ, కథా కల్పించబడినాయి గాని, కథలో, పాత్రలలో సిద్ధాంతాలు కలిసిపోకపోవడం బాగా కన్పిస్తూంది

ఎల్విరా ఓజోలినా (సోవియట్ మహిళ)

జావెలిన్ త్రోలో ఛాంపియన్

గాడిద ఆత్మకథ

[4 వ పేజీ తరువాయి]

మొకోట్లాట నినాదాలు. దారిలో మధ్యమధ్య ఊరేగింపు ఆపడం దర్శనాభిలాషు లందరికీ నా దర్శనంచేయించడం నేను మామూలు గాడిదని కానని నిరూపించేందుకు నన్ను మాట్లాడమని కోరడం. నేను మాట్లాడగానే కొంతమందిమూర్ఖులు విభ్రములైపోయినా, మరికొంతమంది మూర్ఛ పోయారు ఇంకొందరు అక్కడే మోకరించి, సాష్టాంగదండప్రణామం చేసి, నా నామసంకీర్తన దండకం ప్రారంభించారు. మొత్తంమీద పట్టణం అంతటా అదో రకమైన మత ప్రాబల్యం, ధార్మిక ప్రభావం వ్యాపించినట్లనిపించింది ఇదంతా సేఠ్ బద్రీనాథ్‌గారి చలవేనని తర్వాత గాని తెలియలేదు నాకు.

ఊరేగింపుకి వెళ్ళేముందు నాకు చక్కగా సబ్బుపెట్టి, వాసనసబ్బుతో స్నానం చేయించారు. నా జీవితంలో అంతకుముందెప్పుడూ అంత శుభ్రంగా వుండలేదు. వీపుమీద రంగురంగుల పట్టు జీను పరచారు. నా నుదుటి మీద తళతళ మెరిసేట్లు ఒక ముత్యాల కుచ్చు కట్టారు మెడనిండా యింత లావు పూలమాలలు నా కటూయిటూ ఇద్దరు సేవకులు. వాళ్ళిద్దరి చేతుల్లోనూ రెండు బ్రష్షులు జనసమ్మర్దంవల్లా, అందుకని వీధుల్లో దుమ్ము రేగింది ఆ ధూళి నామీద వాలకముందే, వాళ్ళుబ్రష్షుల్తో దాన్ని వాస్తూ దులిపి పక్కకు పారేసేవారు ఇంకో యిద్దరు సేవకులు వాళ్ళ నాలుగు చేతుల్లోనూ నాలుగు అత్తరుబుడ్లు, నాలుగు పన్నీరు పాత్రలూ పట్టుకుని, నిత్యం నామీద జల్లుతూ నిలబడ్డారు అసలు సంగతి చెప్పటం మరచిపోయాను ఉదయం ఇంకా తెలతెలవారకముందే సేఠ్ బద్రీనాథ్ ఒక మంగలిని పిలిపించి, నా తోకకి చక్కగా కత్తెర వేయించారు, కాలిగోళ్ళు తీయించాడు, నిజంగానే, యీనాడు యీనాటి ప్రపంచంలోనూ సుందరాతి సుందరమైన, గాడిదని నేనే! అందులో అణుమాత్రంకూడా సందేహం లేదు

సన్మానం

ఇలా అలంకరించి నన్ను పురమందిరానికి (టౌన్ హాలుకి) తీసుకెళ్ళారు నేను పురమందిరంలోకి అడుగు పెట్టగానే అంతవరకూ అక్కడ నా కోసం వేచి కూర్చున్న మహామహులూ, మహాశయులూ అంతాగౌరవపురస్సరంగా లేచి, చేతులుజోడించి భక్తితత్పరులవుతూ స్థానాల్లో ఉపవిష్టులయ్యారు. నన్ను వేదికమీదకి తీసుకెళ్ళి ఉన్నతాసనం అలంకరింపచేశారు. తర్వాత అనేక సంఘాల తరపున ప్రతినిధులొచ్చి పూలమాలలు వేశారు బహూకృతులు అందచేశారు. మునిసిపల్ కమిటీ అధ్యక్షుడులేచి సన్మానపత్రం చదవడం ప్రారంభించారు.

"తమరు ప్రప్రథమంగా మా మునిసిపల్ కమిటీ భవనంలో కడుగిడినప్పుడు తమరెవరో మాకు తెలిసినదికాదు అతి మామూలైన గాడిదేననుకొని తన్ని బయటికి కొట్టాం. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తమరిని ఆవిధంగా అవమానించినందుకు మేం పశ్చాత్తాపులమైనాం. ఈనాడు తమకు మేము చేస్తున్న యీ సన్మానం ఆనాటి అవమానాన్ని తొలగించజాలదు. కాని యీ నిండుసభలో మేము తమరిని అర్థించే క్షమాపణకు తమ హృదయంలో తావుంచి స్వీకరిస్తుందని విశ్వసిస్తున్నాం. శ్రీమాన్ గార్దభంగారూ! మమ్మల్ని క్షమించండి ఇదే మా వేడుకోలు.

"తమరు తప్పక మమ్ము క్షమిస్తారనే మా ఆశ తమ హృదయం అంత విశాలమైనది తమరంత గొప్ప గాడిద లు మాకు తెలియదు. మహాశయా! చనిపోయిన చాలిరామూ కుటుంబాన్ని చూచి తమరు జాలిపడి, ఆకుటుంబానికి సాహాయ్యం చేసే నిమిత్తం, పాదయాత్రతో ఆఫీసులన్నీ గాలించిన విషయం వొక్కటే చాలు పేదలపట్ల మీకున్న సానుభూతినీ, ఆదరాభిమానాల్నీ చాటిచెప్పేదుకు తమరు గాడిదలయినప్పటికీ, మానవజాతిపట్ల మిక్కుటమైన ప్రేమాదరాలతో తమ హృదయాన్ని పరిపుష్టం చేసుకున్నారు. ప్రతి మానవుడూ తమరిలా గాడిదైతే యెంత బావుండును!

"తమ నిస్వార్థ సేవనీ, శాంతిప్రియత్వాన్నీ, సహనాన్నీ, సహానుభూతినీ, మానవ ప్రేమనీచూచి, తమరు చూపే ఉజ్జ్వలాదర్శాన్ని చూచి పులకించి, యీఢిల్లీ మ్యునిసిపల్ కమిటీ చంద్రుడికో నూలుపోగన్నట్లు తమరికీ పుర పౌరహక్కులు నిస్తున్నారు. కొత్త ఢిల్లీలో గాడిదలు ప్రవేశించకూడదనే నిషేధం వుండిపోయింది లేకపోతే ఆ పురభాగ పౌరహక్కులుకూడా ఇచ్చివుండేవాళ్లము

"అయ్యా, తమరిపట్ల మాకున్న గౌరవాన్ని యీ విధంగా వ్యక్తంచేసుకుంటున్నాం స్వీకరించండి! మమ్మల్ని ధన్యుల్ని చేయండి"

సభంతా పదినిమిషాలపాటు కరతాళ ధ్వనులతో ప్రతిధ్వనించి పోయింది

తర్వాత, మాంసజీవ కారుణ్య సంఘం వారూ, జట్కాగుర్రాల సానుభూతి సంఘంవారూ, మరికొందరూ తమ తమ సన్మానపత్రాలు చదివారు ఆ సన్మానపత్రాలన్నింటిలోనూ నా నిస్వార్థత్వాన్ని ప్రస్తుతించారు ఒక్కొక్కటే విన్నకొద్దీ నాలో వున్న లజ్జ కట్లు తెంపుకుని పారిపోవడం ప్రారంభించింది అది పూర్తయ్యేటప్పటికి వాటిల్లో ఉల్లేఖించిన విషయాలన్నీ వాస్తవాలే ననిపించింది. అందులో అంతిమ సన్మానపత్రంలో అంతిమ వాక్యం నా కిప్పటికీ గుర్తుంది

"తమరొక్క యీ ఢిల్లీ గాడిదలకే కాక, భారతీయగార్దభాల కన్నిటికీ యెనలేని యశస్సు సమకూర్చిపెట్టారు. ఈ దెబ్బతో భారతీయ గార్దభాలకే ప్రపంచంలో అనన్య సామాన్యమైన స్థానం లభించి తీరుతుంది తమరుచేసిన సేవలని భారతజాతి యెన్నటికీ విస్మరించదు. తమరిలాగే కలకాలం యీ దేశానికి సేవచేస్తూ వుండేట్టూ, తమ సానుభూతి ఛత్రచ్ఛాయలో మేమంతా నిర్విచారంగా మనగలిగేట్టూ భగవంతుడనుగ్రహించుగాక!"

మరి ఆ సన్మాన పత్రాల కన్నిటికీ సమాధానం యివ్వాలి నేను అందుకని లేచి, నిలబడి ముందున్న మైక్రోఫోన్‌ని తీసి ప్రక్క పెట్టబోయాను. ఇంతలో అగ్రాసనాధిపతి లేచి, "అయ్యా, అది మైక్రోఫోను!" అన్నారు

"ఇది మైక్రోఫోనని నాకూ తెలుసు కదండి. నేను గాడిదని నా గొంతు చాలా పెద్దది నాకీ మైక్రోఫోన్ అవసరం వుండదు" అని చెప్పాన్నేను.

అగ్రాసనాధిపతికి నామాట లక్ష్యమైనట్టే వెంటనే ఒక బంట్రోతుని పిలిచి, ఆ మైక్రోఫోన్నక్కడనుంచి తొలగించారు నేను నా ఉపన్యాసం మొదలెట్టాను

"మహాశయులారా! మహిళామణులారా! ఇది ఢిల్లీనగరం అనేకసార్లు నిర్మితమయి పదేపదే పాడైపోయిన నగరం పాడైపడి, మళ్లీ బాగైనది ఇక్కడి కెనేక మంది పాదుషాలొచ్చారు; తమ తమ ప్రతాపవిలాసాలుచూపి కాలగర్భంలో కలిసి పోయారు అనేక గాడిదలొచ్చినా, తాము చెప్పదలచుకున్నది చెప్పి వెళ్లిపోయినా ఈనాడు మీ ముందొక గాడిద నిలబడి వుంది గాడిద ఐనప్పటికీ మనుషుల్లామాట్లాడగలదన్న దొక్కటే యీ గాడిదలో వున్న విశేషం. కాని, నాదొక్క మనవి. ఇందులో విచిత్రమేమీ లేదు. మానవసంతానం తోడేళ్ల గుంపులో పెరిగి ప్రవర్ధమానమైతే, ఆ సంతానానికి తోడేళ్ల గుణాలే సంక్రమిస్తున్నై. అందుచేత మనుషులమధ్య పెరిగే గాడిద మనుషుల్లా మాట్లాడడంలో అబ్బురం ఏమీలేదు. నేను గాడిదనైనప్పటికీ మనుషుల్లా మాట్లాడగలుగుతున్నానని యీనాడు మీరు నాకీ సన్మానం చేశారు కాని మనుషులయ్యుండీ గాడిదల్లా మాట్లాడే వాళ్ళకి మీరు సన్మానం ఎందుకు చెయ్యనుంకించడంలేదో నాకర్థం కావడంలేదు.

"మీరన్న మాట నిజమే మానవుడు మానవుడే అతనిలో తెలివివుంది, బుద్ధివుంది, జ్ఞానముంది. ఈగుణాలన్నీ వుండడంవల్లనే అతను పశువులకంటే మిన్న అని అందరూ అంగీకరిస్తున్నారు.

"కాని మానవుడు తన సంప్రదాయాన్ని మరచిపోయాడు. తన జాతిని విస్మరించాడు తన చరిత్ర నేర్పిన గుణపాఠాన్ని ఉపేక్షించాడు భయంకర మృత్యు గృహాల్లోకి కళ్లుమూసుకుని ప్రయాణిస్తున్నాడు ఈనాడతని గమనం జీవితంలోకి కాదు, మృత్యువు లోకం! సుసంపన్నమైన జీవనమంతా సంకోచంగా నీ చేతుల వంక చూస్తోంది! ఉత్తమ జీవితంకోసం కాదు నికృష్టమైన చావు కోసం! కోట్లాది జన సమూహాన్నీ, మహత్తర సృష్టినీ దగ్ధంచేసి, దహించి పారవేసి, బూడిదపాలు చేసే భయంకర భయంకర మృత్యువు కొరకు ఈ భూతలాన్ని స్వర్గధామం చేసేందుకు బదులు, నరక యాతనల్ని సృష్టిస్తున్నాడు మానవుడు చేసే యీ ఘోరపు క్రియలవల్ల ఒక్క గాడిదలకే కాదు, ప్రపంచంలోని జంతుజాలానికంతటికీ ప్రమాదం యేర్పడింది ప్రతి చెట్టుకూ, ప్రతి లతకూ, ప్రతిపూవుకూ ప్రమాదం యేర్పడింది "ఓమానవుడా! ఓ నాగరికుడా!! నీవీనాడు తల పెడుతూన్న కార్యం మంచిదికాదు. నీస్వార్థంకోసం, నీ స్వసౌలభ్యంతో నీకిష్టం వచ్చినట్టు చేసే అధికారం నీకున్నమాట నిజమే కాని, యీ విశాల విశ్వంలో వున్న జీవరాశినంతా అణుమృత్యుధూళి కెరచేసే అధికారం నీకులేదు.

"నీలో మానవ సహజమైన బుద్ధి జ్ఞానాలు నశిస్తే, గాడిద బుద్ధి అరువు తీసుకో చెవులపిల్లి తెలివితేటలను అరువుతెచ్చుకో గాడిద నుంచి నేర్చుకోలేకపోతేమానె, కనీసం ఆ జంతువుని చూసైనా నేర్చుకో!

"ఓ మానవుడా! ఓ నాగరికుడా! మృత్యుముఖాన్నుంచి వెనక్కి తిరుగు భూమండలమంతటా భయభ్రాంతమైన ప్రాణి సమూహం నీవైపు చూస్తోంది నీ చేతుల వంక చూస్తోంది నువ్వేమి ప్రసాదిస్తావు మాకు? అణుబాంబులా? జీవితమా? ఆస్తిత్వమా? సర్వసంహారమా?"

సన్మాన సంరంభం ముగిసినది.

వచ్చేవారం: గార్దభంగారికి సేట్ సుఖలాల్ యింట్లో ఘనమైన విందు - విందు విశేషాలూ - విందు కరుదెంచిన కలవారి మహిళల జీవిత రహస్యాలు.

నాగాయలంక విద్యార్థి సాహితీ సమితి

నాగాయలంక, ఆగస్టు 31

నాగాయలంక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థుల సాహితీ సమితి ప్రారంభోత్సవం ఈ నెల 20 వ తేదీన జరిగింది. బందరు, ఆంధ్ర జాతీయకళాశాల ఆంధ్రోపన్యాసకులు, శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారు సాహితీసమితుల ప్రాముఖ్యతను గూర్చి ఉపన్యసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాయసం సుబ్బారావుగారు సభకు అధ్యక్షత వహించారు.

తెలుగు పండితులు శ్రీ డి. వి. గోపాలాచార్యులుగారు వందన సమర్పణ చేశారు.

రేడియో

సోమవారం, సెప్టెంబరు 5
శక 1882, భాద్రపద 14

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30కు భోదయం, ప్రసార విశేషాలు గణతంత్ర గేయాలు (పైడిపాటి వారి రచన), 6-40 భక్తి రంజని (హై. బి), 7-0 తె. వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా, 8-15 హిం. వా, మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 డి పాండురంగరాజు వయొలిన్, 1-50 తె. వా, 3-30 శ్రోతలు కోరిన పాటలు, సాయంత్రం. 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 గ్రాం. వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 అయ్యగారి సోమేశ్వరరావు వీణ, క్రొవ్విడి హనుమంతరావు మృదంగం, 9-0 ఆం. వా, 9-30 డి పాండురంగరాజు వయొలిన్, 9-45 రసమయి (మ. రి), 10-0 భక్తిరంజని, 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 కు ప్రభాత్ - కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని 7-0 తె. వా, 7-15 జదీద్ లతీఫే, సితార్, 7-30 కే ఎమ్ బేగ్, తుమ్రీ, దాద్రా, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 హిందూస్తానీసంగీతశిక్షణ. రాగ్ భైరవ్ మధ్యాహ్నం 12-30 కార్మికులకు (వి. రి; 1-0 అలమేలూ వెంకటేశన్, 1-50 తె. వా, 2-0 జదీద్ లతీఫే. సితార్ 2-10 ఉ. వా. 2-20 పాఠశాలలకు [ఉర్దూ], సాయంత్రం 6 0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-15 హిందీలో కదంబ కార్యక్రమము, 7-0 తె. వా; 7-15 కె. ఎమ్. బేగ్ అతిథ్ కా కలమ్, 7-30 విజయవాడవలె 9-0 ఆం. వా, 9-15 ఉ. వా, 9 30 జదీద్ లతీఫే సితార్, 9-45 రసమయి (మ. రి', 10-0 కిశోరీ అమోన్కర్: ఖయాల్ సావనీ నాట్, 10-30 సమాప్తి

హైద్రాబాద్ - బి

49 02 మీ [6120 కిలోసై]

ఉదయం 6-30 హై. ఎ వలె,

30.86 మీ. [9710 కిలోసై]

మధ్యాహ్నం 12-30 హై. ఎ వలె, 2-10 జదీద్ లతీఫే సితార్, 2-20 అలమేలూ వెంకటేశన్, 3-45 హై. ఎ వలె,

60.12 మీ. [4990 కిలోసై]

సాయంత్రం. 6-0 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హై. ఎ వలె, 9-15 లలిత సంగీతం, 9-30 హై. ఎ వలె, 10-30 సమాప్తి

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
41 32 మీ (7260 కిలోసై)

ఉదయం 6-55 మంగళగానం, 7.0 తె వా, 7-15 వాద్యగోష్ఠి, 7-30 మద్రాసు ఎవలె, 8-0 ఆం వా

211 3 మీ (1420 కిలోసై)
41.32 మీ (7260 కిలోసై)

మధ్యాహ్నం. 12-30 మద్రాసు ఎ వలె 1-0 కదంబం; 1-30 ఆం. వా, 1-40 గీతమంజరి, 1-50 తె వా, 2-0 మధురగీతం, 2-10 మద్రాసు ఎ వలె.

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం. 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు [అంగ్లం]. 6-0 ఆం వా, 6-5 మద్రాసు ఎ వలె, 6-15 కార్యక్రమ వివరణ [తమిళం] 6-20 ఇన్బపోయ్ నాళైయా నాటిక [తమిళము] రచన డి పార్థసారధి, 6-35 చిన్నమనూర్ ఎమ్ బాలసుబ్రహ్మణ్యం, 7-0 తె వా, 7-15 సంగీతమాల, 7-30 తాళవాద్య కచేరీ [illegible] ధ్రువకాళం, 7-50 'శ్రోతలపంచాయతము' శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8 0 శ్రోతలు కోరిన పాటలు, 8-30 మద్రాసు ఎ వలె, 9-0 ఆం వా, 9-15 చిన్నక్క సీరియల్ నాటిక [3 వ భాగము], 9-30 రేడియో నాటకగీతాలు, 9 45 రసమయి ఇతరకవులపై వాల్మీకి ప్రభావము ప్రసంగము [illegible] శాస్త్రి, 10-0 భక్తిరంజని (వి రి), 10-30 సమాప్తి

పనులు లేక పస్తులుంటున్న వేలకొలది కుటుంబాలు

కనిగిరి, కల్వకుర్తి, ఆదోని, పెనుగొండ, అనకాపల్లి మున్నగుచోట్ల కరువు పనులకు, గంజి కేంద్రాలకు అభ్యర్థనలు

కనిగిరి, సెప్టెంబరు 2

నెల్లూరుజిల్లా కనిగిరితాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి, శిస్తురెమిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ కనిగిరి బ్లాకు కమ్యూనిస్టు మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ ఆగస్టు నెల 25, 26 తేదీలలో కనిగిరిలో జరిగింది. మహాసభకు అధ్యక్షవర్గంగా శ్రీ కొండ్రెడ్డి ఓబుల్‌రెడ్డి, శ్రీ మూలె వెంకటస్వామి రెడ్డిగార్లను ఎన్నుకున్నారు.

తొలుత శ్రీ హారీపొలిట్ మృతికి సంతాప సూచకంగా లేచి నిలబడి జోహార్లర్పించారు.

మహాసభకు 56 మంది ప్రతినిధులు హాజరైనారు. రాష్ట్రసమితి తరఫున శ్రీ సుందరయ్య, శ్రీ యల్లమందారెడ్డి గార్లు హాజరైనారు.

గత మహాసభనుంచి జరిగిన కార్యకలాపాలపై శ్రీ చాగంరెడ్డి నరసింహారెడ్డిగారు రిపోర్టు ప్రవేశపెట్టగా చర్చలు జరిపి కొన్ని సవరణలతో ఆమోదించారు.

శ్రీ సుందరయ్యగారు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు. తర్వాత కనిగిరిబ్లాకు కమ్యూనిస్టు సమితికి 29 మంది సభ్యులను, 9 మందితో కార్యవర్గమును ఎన్నుకొన్నారు. బ్లాకుకమ్యూనిస్టుసమితి కార్యదర్శిగా శ్రీ చాగంరెడ్డి నరసింహారెడ్డిగారు ఎన్నుకోబడ్డారు. జిల్లా మహాసభకు 44 మంది ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు.

మహాసభలో యీ క్రింది తీర్మానాలు చేయబడినవి

"కనిగిరి తాలూకాలో వర్షాలు లేక పైరు పడలేదు. కొన్నిచోట్ల పైరు వేసినా తర్వాత వర్షాలు లేనందున బొత్తిగా ఎండిపోయినవి. పశువులకు మేతకు చాలా కటువుగా నున్నది. త్రాగడానికి నీటికి కరువుగా నున్నది. పేద ప్రజలకు తినడానికి తిండి, కట్టడానికి గుడ్డ, చేయడానికి పనిలేక గ్రామాలకు గ్రామాలే వలసలు పోయే ప్రమాద మేర్పడింది. అందువల్ల యీ క్రింది తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము

1 కనిగిరి తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి శిస్తు రెమిషన్ ప్రకటించాలి. తక్కావీ వ్యవసాయ అప్పులు వాయిదా వేయాలి 2 కరువు పనులు ప్రారంభించాలి ఒక గ్రామాన్నుంచి వరొక గ్రామానికి ప్రజలు విరాళాలివ్వకుండానే రోడ్లు వేయించాలి. చెరువుల మరమ్మతు చేయించాలి బావులు పూడిక తీయించాలి 3 చౌకడిపోలు ఏర్పరచాలి 4 పంచాయతీకి ఒక గంజి కేంద్రాన్ని ఏర్పరచాలి.

శాశ్వత కరువు నివారణకు యీ క్రింది చర్యలు తీసుకోవాలని మహాసభ కోరింది

1. "నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఆలోచించినట్లుగా గుండ్లకమ్మవరకే పరిమితమైతే మెట్ట ప్రాంతాలయిన కనిగిరి, కందుకూరు, పొదిలి, ఉదయగిరి, దర్శి తాలూకాలకే అసలు రాకుండా పోయే ప్రమాదముంది కాన పై తాలూకాలను శాశ్వత కరువు బాధనుండి తప్పించుటకు వెంటనే నెల్లూరు జిల్లాలోని పెన్నా నదివరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఒకే దశలోనే నిర్మించాలి" (2) బావులకు విద్యుచ్ఛక్తి సప్లయి, 3) సక్రమమైన భూసంస్కరణల అమలు, (4) బంజరు భూములు పేద ప్రజానీకానికి వెంటనే సాగుకు పట్టాలు ఇవ్వడం, వారిపై విధించిన పెనాల్టీలు తొలగించడం, హరిజనులకు యిండ్ల స్థలాలు ఉచితంగా సప్లయి.

ఆఖరురోజు రాత్రి శ్రీ గురుస్వామి రెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభకు దాదాపు 5 వేలమంది ప్రజలు హాజరైనారు

శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ భారతదేశం 13 సంవత్సరముల క్రిందట స్వాతంత్ర్యం పొందినా, మూడవ ప్రణాళికారంభమైనా ధనవంతులు మరీ ధనవంతులౌతున్నారనీ, పేదలు మరీ పేదలౌతున్నారే గాని పరిస్థితులేమాత్రం బాగుపడలేదని అన్నారు చిన్న చిన్న వ్యాపారస్తులకు, చిన్న చిన్న రైతాంగానికి ఈ ప్రభుత్వం తీరని అపచారం చేస్తున్నదనీ, యికమీదట యీ ప్రభుత్వం యీ పరిస్థితుల్లోనూ పేద ప్రజానీకానికి సహాయం చేయదని తేలుతుందన్నారు. ఈ పరిస్థితులలో గ్రామ గ్రామాన రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలను పటిష్టం చేసుకొని తమ హక్కులకోరకు పోరాడగలిగినప్పుడే వారి కనీస కోర్కెలు సిద్ధించగలవన్నారు భూసంస్కరణల బూటకాన్ని విశదీకరించారు

తర్వాత శ్రీ యల్లమందారెడ్డి గారు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్రప్రభుత్వ వైఖరిని ఖండించుతూ ప్రసంగించారు

తర్వాత కడపజిల్లా హుసేన్ బాబు దళంచే "ప్రజావిజయము" బుర్రకథ చెప్పబడింది

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 3
(మధ్యాహ్నం గం॥ 1 వరకు

బంగారం

		రు. అ. పై
తులము పొట్లా		134 12 0
మూగ		134 4 0
సవరను		88 12 0
వెండి. 100 తులములు		222 8 0
1 తులము		2 4 0

ధాన్యం

14 నంబరు		రు 32 0 0
సంకరన్నాలు		29 12 0
12 నంబరు		29 0 0
అక్కుళ్లు		28 8 0
కుసుమ		28 8 0

బియ్యం

14 నంబరు	73/-	75 0 0
సంకరన్నాలు		69 0 0
12 నంబరు		67 0 0
అక్కుళ్ళు		64 0 0
కుసుమ		64 0 0

అపరాలు

మినుములు 240 సే		53 0 0
పెసలు		48 0 0
నల్లపెసలు [తూగాలి]		51 0 0
పచ్చపెసలు 230		49 0 0
పచ్చపెసలు (కొత్తవి)		48 8 0
శనగలు (కేకాలి)		51 0 0
,, (తంబాలు)		42 14 0
[illegible] 25 కుంచాలు	55/-	56 0 0
బొబ్బర్లు	41/-	48 0 0
[illegible]		51 0 0
పంచదార (ఉదయపూర్)		118.14న పై
కొబ్బరినూనె డబ్బా		41 10 0
ఉల్లి గడ్డలు	4 0 0	4 12 0
బెల్లం ,,	5 0 0	7 12 0
మిర్చి ,,		29 0 0
ఉల్లి ,,	1 10 0	1 12 0
చింతపండు ,,	10 8 0	12 0 0
సుత్తులునార ,,	25 0 0	28 0 0
వేరుశనగపప్పు 177 సే		
[illegible] (పాతవి)		35 0 0
కొత్తవి		36 0 0
వేరుశనగనూనె		
[illegible]	22-2-0	22 8 0
[illegible] 160 [illegible]		37 4 0
కొబ్బరికాయలు 1000		160 0 0
[illegible] 100		128 0 0
డిటో ఫార్వర్డు		121 12 0
[illegible] 2 వ పట్టు		12 0 0
,, 3 వ పట్టు		14 0 0
ఆస్ట్రేలియా గోధుమలు		39 8 0
జవ్వ గోధుమలు		63 0 0
కందిపప్పు	51 0 0	56 0 0
శెనగపప్పు		47 0 0
మైదా (చిన్నకట్టు)		34 0 0

కరువు పనులు పెట్టించండి

నెల్లూరు జిల్లా చినగ్రాంట్ - బ్లాకు ఏరియాలో వర్షాలులేక పంటలు పోయి, పనులులేక ప్రజలు అల్లాడి పోతున్నందున వెంటనే ప్రభుత్వం ఈ క్రిందిపనులు పెట్టించాలని కోరుతూ గ్రాంట్-బ్లాక్‌లోని ప్రముఖులు, ప్రజలు జిల్లా కలెక్టరుకు విజ్ఞాపనను పంపారు

అందులో వారీ క్రింది పనులు సూచించారు:

చిన గ్రాంట్ బ్లాకు ఏరియాలోనున్న చెరువులను మరమ్మత్తు 2. ప్రతి పంచాయతీ గ్రామంలో చౌకడిపోను ఏర్పరచుట, 3. హరిజనులకు పూర్తిగా మంచినీటి బావులులేని గ్రామాల్లో బావుల త్రవ్వకము, 4 యింతకు పూర్వం బావులకు సబ్సిడీలిచ్చిన వారికి కొత్తవారికి బావులకు సబ్సిడీ యిచ్చుట.

విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారు

శ్రీ పాపగ చెంచయ్య ప్రెసిడెంటు, జక్కేపల్లి, గూడూరు పంచాయతీబోర్డు, శ్రీ వేములూరి రామయ్య వైస్ ప్రెసిడెంటు, శ్రీ గుడిపాటి రామిరెడ్డి ప్రెసిడెంటు, సకలార్థ సహకార పరపతిసంఘం, బోడపాడు, శ్రీ ఆంగోని చిన్న మాలకొండయ్య, ప్రెసిడెంటు బోరగుడిపాడు, గ్రామ పంచాయతీబోర్డు, శ్రీ షేకు ఖాసిం కార్యదర్శి, చినగ్రాంట్ బ్లాకు వ్యవసాయ కార్మిక సంఘం, శ్రీ కాండ్ర నరసయ్య (మెంబరు), మనుబోలుపాడు గ్రామ పంచాయతీబోర్డు, శ్రీ గోగుల చిన్న మాలకొండయ్య (వైస్ ప్రెసిడెంటు) రంగసముద్రం గ్రామ పంచాయతీ బోర్డు శ్రీ బజ్జం ఎల్లారెడ్డి (వైస్ ప్రెసిడెంటు), పంచాయతీబోర్డు మనుబోలుపాడు మున్నగువారు విజ్ఞప్తిపై సంతకాలు చేశారు

సిర్పూరు తాలూకాలో

ఆదిలాబాద్ జిల్లా సిర్పూరుతాలూకాలోని అనేక గ్రామాలలో ఆహారధాన్యాలు, పునాస, మొక్కజొన్న, జొన్న పంటలు సరిగా వర్షాలు లేనందున పాడైపోయి మిరప, వరినాట్లుకూడా చాలాచోట్ల ఎండిపోయాయి. కనీసం పశువుల మేతయినా చొప్ప అగు అవకాశం చాలా తక్కువ కన్పడుతున్నది.

సిర్పూరు పేపరుమిల్సు, సిర్‌సిల్కు మిల్లు మురికినీరు పెద్దవాగులలో కలవటంవల్ల గ్రామాలలోని పశువులు ఆ నీరు త్రాగి ప్రతి సంవత్సరం ఆహుతి అవుతున్నాయి. ఈ సంవత్సరం కూడా యిందువల్ల చాలా పశువులు చనిపోయాయి

ప్రభుత్వం వెంటనే శ్రద్ధవహించి ఈ సంవత్సరం శిస్తురెమిషన్ యిచ్చి సిర్పూరుతాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలని, రైతులకు సహకార సంఘాలద్వారా అప్పులు యిప్పించి, బావులు నగిరా ఏర్పాట్లు చేయవలసింది సిర్పూరు తాలూకా రైతు సంఘం కోరుచున్నది

కల్వకుర్తితాలూకాలో

మహబూబ్‌నగరం జిల్లా కల్వకుర్తి తాలూకాలో బావులక్రింద వరిపైర్లు, పచ్చజొన్న, సజ్జ, వేరుశనగ, ఆముదం, మిరపతోటలు ఎండిపోయాయి కొద్దిరోజులలో వర్షం పడినప్పటికీ రూపాయకు మూడు అణాల పంట పండే సూచనలు కూడలేవు. నీరు, మేత లేక పశువులు బక్కచిక్కి పోతున్నాయి రైతులకు తిండికి గింజలులేవు, కూలీలు పస్తులు ఉంటున్నారు

ఆదోని తాలూకాలో

కర్నూలుజిల్లా ఆదోని తాలూకా మొత్తము కరువు అలుముకొన్నందున వ్యవసాయ కూలీలకు చేయుటానికి పని లేక తినటానికి తిండిలేక పస్తులతో మగ్గుతున్నారు దీనికితోడు గ్రామములో 1-0-0 కు 2 శేర్ల ధాన్యము అమ్ముతున్నారు. అదీ దొరకడము కష్టముగానుంది.

ఈ స్థితిలో తక్కావీ బాకీలు కూలీలకు ప్రభుత్వము నిర్బంధంగా వసూలు చేయ పూనడం మూలిగే నక్కపై తాటికాయ పడినట్లున్నది. ప్రభుత్వం కరువుపనులను, చౌకడిపోలను వెంటనే పెట్టించి, తక్కావీ వసూళ్ళు వాయిదా వేస్తూ, తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి శిస్తు రెమిషన్ యివ్వాలని ఎరిగేరి రైతుసంఘ అధ్యక్షుడు శ్రీ ఎం పంపారెడ్డిగారు తెలుపుతున్నారు

సిద్దిపేట తాలూకాలో పునాసపైర్లు నష్టం

పశువులకు మేత, నీళ్లు కరువు

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకాలో వర్షాలు కడనందున పునాస పైర్లు ఎండిపోతున్నాయి పశువులకు మేత, నీళ్లు లేక మరణించే స్థితికి వచ్చాయి బావుల్లో నీరులేనందున వరిపైర్లు, నారు మళ్ళు ఎండిపోతున్నాయి.

కొన్నిచోట్ల చెరువుల్లోకి నీళ్లు రానందున నాట్లే వేయలేదు విపరీతమైన ఎండలు కాస్తున్నాయి ఈ సందర్భంలో ప్రభుత్వ రుణాల వసూళ్ళ కోసం అధికారులు గ్రామాల్లో తిరుగుతున్నారు (వి వి)

కలెక్టరుకు గుత్తి తాలూకా రైతు సంఘం వినతి

గుత్తి తాలూకాలో ఏర్పడిన క్షామ పరిస్థితులనుగురించి తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ పాటీలు పాంపిరెడ్డి గారు యిటీవల జిల్లా కలెక్టరుకు ఒక మెమొరాండం సమర్పించారు

కలెక్టరు సమాధానమిస్తూ ఉన్న డబ్బుతోనే కరువుపనులు ప్రారంభిస్తామని, వెంటనే ప్రభుత్వానికి తెలుపుతామని అన్నారు

అనంతపురంజిల్లాలో క్షామ నివారణ కృషి

రైతు సంఘనాయకుని విజ్ఞప్తి

వెంకటమ్మ చెర్వు, ఆగస్టు 31

అనంతపురంజిల్లాలో గత మూడు సంవత్సరాలుగా వానలులేక పంటలు పోయాయనీ, బావుల్లో, చెరువుల్లో కూడా నీరుఇగ్గి మేతలేక ఇటు మనుష్యులు, అటు పశువులు బాధలకు గురి అయినందున ప్రభుత్వం వెంటనే కరువు నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రైతుసంఘ నాయకులు, మాజీ శాసన సభ్యులు శ్రీ టి. లక్ష్మినారాయణరెడ్డి గారొక ప్రకటన చేశారు

పెనుకొండతాలూకాలో

పెనుకొండతాలూకా రైతుసంఘ అధ్యక్షుడు శ్రీ కె. తిప్పారెడ్డి గారిలా వ్రాస్తున్నారు.

అనంతపురంజిల్లా పెనుకొండ తాలూకాలో రెండు మూడు సంవత్సరములనుంచి వర్షాలు సరిగా లేక పంటలు సరిగా పండలేదు ఈ కాలంలో ప్రభుత్వము పన్నులుకూడా నిలుపుదల చేసింది. ఈ సంవత్సరము పంటలు పెట్టినప్పటినుంచి వర్షాలు బొత్తిగా లేవు తాలూకాలో యెక్కువభాగము యెర్ర నేల, బూడిద నేలలు, గుట్టలలో యెక్కువ సాగు యున్నది. సకాలములో వర్షాలు లేనందున పంటలు త్వరగా యెండిపోతాయి. ఇప్పటికే జొన్న, సద్ద, కొన్ని ప్రాంతాలలో ఎండిపోయినవి 4, 5 దినములలో వర్షము లేకపోయిన అన్ని పైరులు కూడా యెండిపోతాయి. తాలూకా ప్రజలు 1952 క్షామాన్ని జ్ఞాపకం తెచ్చుకొని భయపడుచున్నారు. క్షామ పరిస్థితులు పూర్తి తీవ్రరూపము దాల్చేవరకు ప్రభుత్వము సాయం చేయుటకు పూనుకొన్నా ప్రయోజనము లేదు కనుక వెంటనే ప్రభుత్వం క్షామ నివారణ కార్యక్రమాన్ని చేపట్ట గోరుతున్నాను

రాయదుర్గం తాలూకాలో

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా హావళిగనహాళ్ గ్రామప్రజలు జిల్లా కలెక్టరుకు ఒక మెమొరాండం పంపుతూ తమకు కూలి పనులు కల్పించాలనీ, మాల్యం-హావళిగనహాళ్, హాకినహాళ్ - కణకుంట్ల గ్రామాల రోడ్లను ప్రారంభించాలనీ, చౌకడిపోలు పెట్టి, మేత సప్లయిచేయాలని, వ్యవసాయ ఋణాలు యివ్వాలని కోరారు.

నల్లగొండ జిల్లాలో దుర్భిక్షం

కరువుపనులు వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి

నల్లగొండ జిల్లా అంతటా వెంటనే కరువు పనులు ప్రారంభించాలని కోరుతూ ఇటీవల జరిగిన జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, బ్లాక్ సమితులు, జిల్లా పరిషత్ మొదలైనవాటికింద ఉద్దేశించిన అన్ని కార్యక్రమాలను కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు.

అనకాపల్లి తాలూకాలో

అనకాపల్లి తాలూకాలో వర్షము లేక గంటి, చోడి, జొన్న మొదలగు పునాస పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. చెరకుపంట మరుగుజ్జువలె యున్నది. బావులలో నీరులేదు, రైతు కూలీలు పనులులేక పస్తులు ఉంటున్నారు.

రైతుల స్వంత చొరవ వల్ల కూలీలకు పనులు

కర్నూలు తాలూకా బస్తిపాడు గ్రామంలో పంటలు పాడైనందున పేద ప్రజలకు పనులులేక తిండిగింజలు దొరకడంలేదు గ్రామంలోని రైతుల వద్దకు 'పల్లి గాలి గింజలు' అడిగేందుకు వారితో అడుక్కొని తెచ్చుకొన్నారు కలెక్టరు వద్దకు రాయబారం వెళ్ళగా నాగలాపురం-నర్సాపురం రోడ్డుపని ప్రారంభిస్తామని చెప్పారు కాని అంతమాత్రం చాలనందున ప్రక్కనే ప్రవహిస్తున్న హంద్రీనదికి నందకట్టు, కట్టలనిర్మాణ అవసరం గురించి ఉద్యోగుల వద్దకు రాయబారాలు వెళ్ళుతూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు

ఈలోగా పరిస్థితులు చేయిదాటకుండా గ్రామ రైతులు శ్రద్ధ తీసుకొని గింజలు లేని పేదవారికి గింజలు పంచడానికై 3 బస్తాల ధాన్యం వసూలు చేశారు పనులు కల్పించడానికై రు 1500/- వసూలుచేసి దానితో ఒక ఫారెస్టు కూపు కంట్రాక్టు తీసుకొని పనులు కల్పించాలని ప్రయత్నిస్తున్నారు (వి వి)

ఒలింపిక్ పోటీలు నిర్వహించిన వివిధనగరాలు

1896 సంవత్సరమునుండి నేటివరకూ ఒలింపిక్ పోటీలను నిర్వహించిన నగరాలు

సం॥రం	నగరం	సం॥రం	నగరం
1896	ఏథెన్సు	1932	లాస్ ఏంజెల్సు
1900	పారిస్	1936	బెర్లిన్
1904	సెంట్‌లూయీ	1940	యుద్ధంమూలంగా పోటీలు లేవు
1908	లండన్		
1912	స్టాక్‌హోం	1944	డిటో
1916	యుద్ధంమూలంగా పోటీలు లేవు	1948	లండన్
1920	ఆంట్వర్పు	1952	హెల్సింకీ
1924	పారిస్	1956	మెల్బోర్న్
1928	ఆమ్‌స్టర్‌డాం	1960	రోం

తిరుపతి కో ఆ. సభ

తిరుపతిలో ఆపరేటివ్ స్టోర్సు యొక్క 24 వ వార్షిక మహాజనసభ యీ మధ్య జరిగింది గత 11 సంవత్సరాలుగా వుంటే యీయేడు సాంవత్సరిక నివేదికకు ఒక ప్రత్యేకత వున్నదని లోగడ నష్టములన్ని పూర్తిచేయుటయే గాక 1959 లో ఆరువేల రూపాయలకు పైగా లాభం సంపాదించగల్గిందనీ నివేదిక నిచ్చారు

సభలు – సమావేశాలు

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం జిల్లాపార్టీ ఆఫీసులో యీ నెల 10, 11 తేదీలలో జరుగుతుంది 10వ తేదీ ఉదయం 9 గంటలనుండి ప్రారంభమవుతుంది

జిల్లా సమితి సమావేశం యీ నెల 13, 14 తేదీలలో తెనాలిలో జరుగుతుంది 13 తేదీ ఉదయం 9 గంటలనుండి సమావేశం ప్రారంభమవుతుంది.

కర్నూలు జిల్లాలో కరువు పనులు

సెప్టెంబరు 15 నుండి ప్రారంభిస్తామని జిల్లాకలెక్టర్ ప్రకటన

కర్నూలు, సెప్టెంబరు 1

కర్నూలు జిల్లాలో కరువు నెదుర్కొనుటకు కనీసం సెప్టెంబరు 15 నుండి కరువు పనులు ప్రారంభిస్తామని, 10) చౌక డిపోలు స్థాపిస్తామని, తక్కావీ అప్పులు, బకాయి వున్న పన్నుల వసూళ్ళు ఆపివేస్తామని జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణశెట్టిగారు ఈరోజు ఇక్కడ సమావేశమైన అధికారుల, అనధికారుల సమావేశములో ప్రకటించారు కరువుసమస్యలపై సలహాలిచ్చేందుకు కలెక్టరు అధ్యక్షులుగా ఒక సలహా సంఘం కూడా ఈ సమావేశంలో నియమించబడింది.

జిల్లాకలెక్టరు ఆహ్వానపరంగా జిల్లాలోని అన్ని డిపార్టుమెంటుల అధికారులను, పరిషత్తు సమితి అధ్యక్షులను శాసన సభ్యులను ఈ సమావేశానికి ఆహ్వానించారు

ఆగస్టు నెలలో వర్షము బొత్తిగా కురువకపోవడంవల్ల పరిస్థితి విషమించిందని కలెక్టరు అన్నారు. ఈ జిల్లాలో సరాసరి వర్షపాతం 24" వుండగా గత సం। 19', వర్షము కురిసింది. ఈ సం॥ 12 అం వర్షం కురిసింది ఈ సారి ఆగస్టు నెలలో ఇంతవరకు ½ మాత్రమే కురిసింది గతసంవత్సరము ఈ నెలలో 6 అం అంతకుముందు సంవత్సరం 9 అం వర్షము కురిసినది ఆగస్టు నెలలో వర్షం లేనందువల్ల మొంగారి పైర్లన్నీ దెబ్బతిన్నవి వ్యాపారపంట వేరుశనగ పూర్తిగా యెండిపోయింది తుంగభద్ర ప్రాజెక్టు క్రింద ఈ ఏడు 1 లక్ష ఎకరాలు మాత్రము సాగు కాగలదని, కె సి కెనాలు క్రిందకూడ అదనంగా నీరు ఇచ్చిన భూమిలో కొంత సాగుకి దిగిరాలేదన్నారు ఈ జిల్లాలో మైనరు ఇరిగేషన్ క్రింద 3000 ఎకరాలకు నీటిసౌకర్యం కలిగించబడింది కాని 5% కూడ సాగు క్రింది రాలేదు వర్షాభావంవల్ల వాటిలో నీరులేదు జిల్లాలో 2000 బావులకు రు 18 లక్షల సబ్సిడీలు యిచ్చారనీ 1400 బావులు త్రవ్వబడినవనీ, వీటివల్ల ప్రయోజనము ఎక్కువగా వుంది కాబట్టి ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ గ్రాంటులకై ప్రయత్నిస్తామనీ ఆయన అన్నారు.

జిల్లాలో దాదాపు 1200 గ్రామాలు వుంటే తుంగభద్ర, కే సి కెనాలు ఏరియాల క్రింద 350 గ్రామాలున్నాయని మిగతా 850 గ్రామాలు కరువుకు గురైనాయన్నారు 2 లక్షల ఎకరాల మొంగారి పంట దాదాపు ఎండిపోయిందని, 25 000 ఎకరాల వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోయిందనీ అన్నారు కాని తుంగభద్రప్రాజెక్టు క్రింద గతసంవత్సరం రెండవ పంట వేరుశనగ 30 వేల ఎకరాలలో వేశారని ఈసారి ఈ సంవత్సరం కూడ పంటరాగలదనీ వేరుశనగ జిన్నింగ్ నూనె ఫ్యాక్టరీలు, వ్యాపారస్తులు భయపడనవసరము లేదన్నారు

చౌకడిపోలలో రెండురకాల బియ్యం మాత్రం యిస్తారని, ఒక్కొక్క డిపోకు రోజుకు 4 బస్తాల బియ్యం ప్రస్తుతానికి వస్తాయని, యింకా ఎక్కువ కోరకు అందరూ ప్రయత్నించాలన్నారు మునిసిపాలిటీలలో చౌకడిపోలు తెరిచే సమస్య ప్రస్తుతానికి లేదన్నారు

పశువుల మేతవిషయమై కలెక్టరు మాట్లాడుతూ అడవులలో పుల్లరి లేకుండా మేపుకొనుటకు, బండిలో ఉచితంగా గడ్డి తెచ్చుకొనుటకు అనుమతి నిస్తామని, కల్లగల అడవులనుండి గడ్డి తెచ్చి యితర ప్రాంతాలకు అందించవలసియుంటుందన్నారు ఈ గడ్డి ఖరీదులో కొంత రైతులు భరిస్తే కొంత ప్రభుత్వముభరిస్తుందని చెప్పారు

సభకు హాజరైన కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు శ్రీ వరపుడ్డిగారు యీ సందర్భంలో మాట్లాడుతూ 20 0 టన్నుల గడ్డిని పశువుల మేతకు సప్లయి చేయగలమని, కాని యింకా గడ్డి ఎత్తుగా పెరగలేదు కాబట్టి సెప్టెంబరు 15 నుండి కోసి, ఎదపెట్టి, అక్టోబరులో అందించగలమనిఅన్నారు

ఈ సమస్యలన్నిటిపైనా తగు సలహాలు యిచ్చి సహాయం చేసేందుకు ఒక కరువు నివారణ కమిటీ ఏర్పరచారు దీనికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా, జిల్లాపరిషత్ అధ్యక్షులు, జాయింటు కలెక్టరు ఉపాధ్యక్షులుగా, జిల్లా పరిషత్ కార్యదర్శి కార్యదర్శిగా, శ్రీ పేలాల కొండయ్య కోశాధికారిగా వుంటారు సభ్యులుగా ఎం. ఎల్ ఏలు, ఎం ఎల్ సిలు పార్లమెంటు సభ్యులు, మునిసిపల్ చైర్‌మెన్సు, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ వల్లె శేషగిరరావు, జిల్లా మార్కెటింగు సొసైటీ అధ్యక్షులు శ్రీ బేతంచర్ల శేషిరెడ్డి, ఆకోన మార్కెటింగు సొసైటీ అధ్యక్షులు శ్రీ వైశాలింగన గౌడుగార్లు

ఈ సమావేశానికి శ్రీయుతులు ఎం లక్ష్మీనారాయణరెడ్డి, అయ్యపురెడ్డి ఎస్ కె లింగం, మహబూబ్ అలీ ఖాన్, జి. వెంకటరెడ్డి, బి పి శేషారెడ్డి (శాసనసభ్యులు, శ్రీ డి వి సుబ్బాశాస్త్రి ఎం ఎల్. సి గార్లు హాజరైనారు దాదాపు అన్ని సమితుల అధ్యక్షులు వచ్చారు

శ్రీ అయ్యపురెడ్డిగారు మాట్లాడుతూ ఇంత తీవ్రంగా వుండే కరువును ఎదుర్కొనేందుకు కేంద్రము నుండి రు 10 కోట్లు తెప్పుకోవాలన్నారు కరువుపనుల పేరిట ఖర్చు దండగ కాకూడదని, శాశ్వతంగా పనికివచ్చే ఇరిగేషన్ లాంటివాటికి ఖర్చుపెట్టాలని శ్రీ డి వి. సుబ్బాశాస్త్రి గారు అన్నారు

శ్రీ ఎం లక్ష్మీనారాయణరెడ్డి ఎం. ఎల్. ఎ (పత్తికొండ) మాట్లాడుతూ పత్తికొండతాలూకాలో ఎక్కువ భాగం ఎర్రనేల 7 గ్రామాలకు తప్ప మిగతాభాగానికి ఏ ప్రాజెక్టూలేదు కనుక ఈ తాలూకాలో నిగాజుల దిన్నె ప్రాజెక్టును (మీడియం సైజ్) కట్టాలన్నారు ఇది గతంలో [illegible] అన్నీ సిద్ధం చేసిన ప్రాజెక్టు అనీ, దీనివల్ల కరువులో పనులు చూపించడమూ జరుగుతుందనిఅన్నారు. ద్రోణాచలం బ్లాకు సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటశెట్టిగారు మాట్లాడుతూ ప్రజలు ఇప్పటికే పనులులేక పస్తులుంటున్నారు అనేక గ్రామాలలో మేత, ధాన్యం దోపిడీలు జరుగుతున్నాయని, కలవారు గ్రామాలలో నిలవడం కష్టమని వివరించారు

జిల్లా కలెక్టరు చొరవ తీసుకొని యీ సమావేశాన్ని పిలిచినందుకు సభ్యులు అభినందించారు (వి వి)

'చౌకడిపోలు పెట్టండి'

కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డలో చౌకడిపోలుపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆగస్టు 27 న శ్రీ ఎస్ వి సుబ్బారెడ్డి గారి అధ్యక్షతను జరిగిన పంచాయితీ బోర్డు సమావేశంలో తీర్మానించారు

జమ్మలమడుగు తాలూకాలో

కడపజిల్లా జమ్మలమడుగుతాలూకా అంతటా అన్ని గ్రామాలలోను అనావృష్టి చేత కరువు యేర్పడింది వితనం వేసినపైర్లు ఎండి పోతున్నవి చాలా గ్రామాలలో బావులుఎండిపోతున్నవి జొన్న, వడ్లధర గత 2 మాసాలలో ఇప్పటికి పుట్టికి రు 50-0-0 ధర హెచ్చినది ఆ కలు, కొర్రలు ధరలు పెరిగినవి ఇటువంటి పరిస్థితిలో రైతులు కూలీలు చాల ఆందోళన చెందుతున్నారు

ఒరిస్సాలోని పూరీజిల్లా పోలీస్ కానిస్టేబుల్ కు పోలీసు బహుమతిని రాష్ట్రపతి బహూకరించారు.

కందుకూరు తాలూకాలో

ముప్పవరం, సెప్టెంబరు 1

ఆహారధరలు బాగా పెరిగినందున చౌకడిపోలు పెట్టించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నెల్లూరు జిల్లా కందుకూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభలో తీర్మానించారు.

ఈమహాసభ చోడవరం గ్రామంలో ఆగస్టు 27, 28 వ తేదీలలో జరిగింది. శ్రీ కె రాములుగారు అధ్యక్షత వహించారు శ్రీయుతులు పి వి. శేషాచార్యులు, యస్ ఎల్ నారాయణ, డి వెంకటేశ్వర్లుగార్లను అధ్యక్షవర్గ సంఘంగా ఎన్నుకున్నారు మహాసభకు 12 గ్రామాలనుండి 32 మంది ప్రతినిధులు హాజరైనారు జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ చాగంరెడ్డి నరసింహారెడ్డి, శ్రీ యస్. కాశిరెడ్డిగార్లు హాజరైనారు.

కార్యదర్శి శ్రీ యస్ యల్ నారాయణగారు తాలూకా కమిటీ తరఫున గత రెండు సంవత్సరాల రాజకీయ నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టినారు. ప్రతినిధులు చర్చలు జరిపి దీన్ని ఆమోదించారు తర్వాత శ్రీ ఎస్ ఎల్. నారాయణ కార్యదర్శిగా 15 మందితో కూడిన నూతన తాలూకా కమిటీని ఎన్నుకున్నారు

పాలేటిరిజర్వాయరు వెంటనే పూర్తి చేయాలనీ, తాలూకాలో చిన్నతరహా నీటిపారుదల పథకాలు, చెరువులు, కాలువల మరమ్మత్తులు పూర్తిచేయాలనీ, నాగార్జున సాగర్‌ను ఒకే దశలో నిర్మించాలనీ రవాణాను ఎరువులు పంపిణీ సొసైటీలద్వారా జరిపించాలనీ, వర్జీనియా పొగాకు కొనటానికి కేంద్రప్రభుత్వం బాధ్యతలు తీసుకోవాలనీ మున్నగు తీర్మానాలు చేశారు.

బీదస్త్రీలకు;

ఉపాధ్యాయులకు 50 % వరకు తగ్గింపుతో టైపురైటింగు షార్టుహేండు నేర్పబడును దరఖాస్తులు 15-9 60 లోగా, చేరవలెను ది మోడరన్ టైపు యిన్స్టిట్యూట్ (PHONE 1153)

రాగోపాల్‌వీధి, విజయవాడ 1

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషను వివరాలకు 25 నయాపైసలు స్టాంపుతో వ్రాయండి

Ajanta Art Calendar Mfg,
P B 255 Madras 1
OR
P B 962 Calcutta - 1

జాడ తెలుపవలెను



కందుల శెట్టి, కేశవర్లు (శాం బాబు) ఎత్తుకు 5' అంగుళం వయస్సు 18 సం॥ బి ఏ చదువు వాడు కొద్దిగా చెముడు నెమ్మదిగా వుంటాడు. నెమ్మదిగా మాట్లాడుతాడు

కె సత్యనారాయణమూర్తి
(గెజిటెడ్ హెడ్మాస్టరు)
13 సరోజనీదేవిరోడ్డు, తిరుపతి

టెండరు నోటీసు

తెల్లప్రోలు పంచాయితీ ఏరియాలోని 9 బజార్లకు టర్బిష్ తో అంతరు మరియు 3 పాయిఖానా దొడ్లలో యిసుక పర్చుట వివిధ ఎస్టిమేట్ల దాఖలా మొత్తం, రు 3458/- పనులకు ది 10 9.60 తేదీ సాయంత్రం 3 గంటలవరకు టెండర్లు స్వీకరించబడును అదే రోజు సాయంత్రం 4 గంటలకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. నాటికి రు 5/- ధరావతు చెల్లించవలెను పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును

సం) గుంటక పుల్లారెడ్డి,
ప్రెసిడెంటు మరియు కార్యనిర్వాహక అధికారి ఇన్‌ఛార్జి
తెల్లప్రోలు పంచాయితీ, 30-8-1960

నోటిఫికేషను

మచిలీపట్టణం మున్సిపాలిటీ

ఈ దిగువ తెలియపర్చబడిన వస్తువులు సప్లయి చేయుటకు సీలు వేసిన కొటేషన్లు 14 9 60 సాయంత్రం 3 30 లోపు మున్సిపల్ ఆఫీసుకు చేరవల్లా కోరబడుచున్నవి

1 ¼' మందము కలిగియున్న ప్లేట్ గ్లాస్, 32" × 23" సైజు ఇండియన్ పిక్చర్ ఇంపీరియల్ స్టాండుతోపాటు గట్టికర్రతో తయారు కాబడిన ½" స్ప్రింగ్‌తో ఫిట్ చేయబడిన డేకుఫెల్ ఫెర్రో ప్రింటింగ్, ఫ్రాన్ ఒకటి

2 ప్లాను, మ్యాపులు, తగ్గించుటకు గాని లేదా ఎన్‌లార్జి చేయుటకు ప్రాన్ పంటాగ్రాఫ్ డివైజస్.

సైజు - 24" — ఒకటి
" - 30" — ఒకటి

ఎస్ యస్ మూర్తుజా
కమీషనరు

కేరళ భూసంస్కరణ బిల్లు

రాష్ట్రపతి సూచించిన మార్పులు హానికరం

కేరళ కమ్యూనిస్టు సమితి తీర్మానం

త్రిచూర్, సెప్టెంబరు 1

రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా రాష్ట్రపతి చేసిన సిఫారసులను వ్యతిరేకించి కేరళ భూసంస్కరణల బిల్లులో గ్రామ సీమలలోని పేదలకు సంక్రమించిన హక్కుల పరిరక్షణకు పోరాడాలని కేరళ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

కేరళ భూసంస్కరణల బిల్లులో రాష్ట్రపతి మార్పులు సూచిస్తూ చేసిన సిఫారసులు బిల్లులో కౌల్దార్లకు, భూమి లేని పేదలకు కల్పించిన హక్కులపై దాడి చేయడమేనని సమితి విమర్శించింది.

ఇక్కడ మూడు రోజులపాటు సమావేశమైన రాష్ట్ర సమితి నిన్న ఆమోదించిన తీర్మానంలో ఇలా ఉంది: "కేరళ [illegible] జరిగిన ఈ అతిక్రమణ [illegible] నిరుపేదలు, అర్హులైన భూస్వాములు [illegible] తోట యజమానుల, పెద్ద భూస్వాముల స్థితిని బలపరచడానికి ఉద్దేశించబడ్డాయి.

అభ్యుదయకరమైన ప్రతి భూసంస్కరణల శాసనం చిన్న భూస్వాములలో అత్యంత పేదలైన వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలి. [illegible] వారికి తగిన సదుపాయాలు కల్గించాలి. భూసంస్కరణలు అమలు జరిగేటప్పుడు తోటలకు ఉత్తమ సాంకేతిక పద్ధతుల్లో జరిగే వ్యవసాయానికి [illegible] నష్టం కలగకూడదనే ఆశయం పార్టీకి కూడా ఉంది. బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకోబడ్డాయి. చిన్న భూస్వాములలో పేదలైనవారికి, తోటల వ్యవసాయ ప్రయోజనాలకు రక్షణ కల్పించే బదులు రాష్ట్రపతి సూచించిన మార్పులు పెద్ద భూస్వాములకు, తోట యజమానులకు కౌల్దార్లపై వారికిగల పట్టును అధికం చేయడానికి, బిల్లు నిర్దేశించిన దానికన్నా ఎక్కువ భూమిని అట్టిపెట్టుకోడానికి అవకాశం కల్పిస్తాయి.

బిల్లు ప్రకటించిన తరువాత జరిగే మార్పిళ్ళను రద్దుచేయాలని ప్రాతిపదిక భూసంస్కరణల ఉపసంఘం చేసిన ఖచ్చితమైన ప్రతిపాదనకు వ్యతిరేకంగా రాష్ట్రపతి సిఫారసులు చేశారు. 1957 డిసెంబరులో బిల్లు ప్రకటించబడినది మొదలు ఇంతవరకు 10 లక్షలకుపైగా మార్పిళ్ళు జరిగాయని అధికార్లు ప్రకటించిన అంకెలు తెలుపుతున్నాయి. బిల్లులోని అంశాలను భగ్నంచేసే దురుద్దేశంతో ఈ మార్పిళ్లు జరిగాయి.

భూసంస్కరణల శాసనాన్ని అమలు జరిపే విషయంలో ప్రజాప్రతినిధుల సహకారాన్ని తీసుకోవాలనే [illegible] రాష్ట్రపతి తన సూచనలలో త్రోసివుచ్చారు. ల్యాండు ట్రిబ్యునల్ కు, ల్యాండుబోర్డుకు సభ్యులను ప్రభుత్వమే నియమించాలని సూచించారు.

ఒక సవరణ బిల్లులో రాష్ట్రపతి సూచనలను పొందుపరచడానికే కాక, ఈ సూచనలనుకూడ అతిక్రమించి కౌల్దార్ల హక్కులను ఇంకా కుదించడానికి భూస్వాముల ప్రతినిధులు జరుపుతున్న ప్రయత్నాలపట్ల అప్రమత్తులుగా ఉండవలసిందని సమితి హెచ్చరిస్తున్నది.

రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా రాష్ట్రపతి చేసిన సిఫారసులకు వ్యతిరేకంగా [illegible] సాగించవలసిందిగా పార్టీ శాఖలను, పార్టీ సానుభూతిపరులను, అన్ని పార్టీలకు చెందిన రైతు ఉద్యమ మిత్రులను సమితి కోరుతున్నది.

మలబారు పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఈ శ్రద్ధను ఖండిస్తూ సమితి చేసిన తీర్మానంలో ఇలా ఉన్నది:

"మలబార్ ప్రజా ప్రతినిధులు తెలిపిన ఇబ్బందులను నిగ్రహంతోను, సహనంతోను పరిశీలించి తొలగించడానికి బదులు రాష్ట్రప్రభుత్వం [illegible] ప్రాంతీయ [illegible] తెలియజేస్తున్న తరుణంలో [illegible] మలబారు పట్ల పక్షపాతం [illegible] కేరళంలోని ఇతర ప్రాంతాల [illegible] మలబార్ [illegible] ముఖ్య మంత్రిని కోరుతున్నాము. వివిధ ప్రాంతాలవారి న్యాయమైన హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని వాటిని తగ్గించడానికి ప్రయత్నించాలి."

నాకాన్

కోటినుండి [illegible] వ్యాధితో బాధపడే జనపరంపర [illegible] వ్యాధి నిర్మూలనకును 80 [illegible] ఫలితము గాలభ్యపరచుకొనబడి [illegible] తయారైన ఆయుర్వేదవుషధం ఎంతో [illegible] వ్యాధికి [illegible] బాధ నివారణ చేయును [illegible] సేవించి తిరిగి చూడండి.
8 ఔ॥ రు 8-75 పోస్టేజి ప్రత్యేకం
ఇండియన్ మెడిసన్ హౌస
విజయవాడ — 2

కాంగోలో తిరుగుబాటుదారుల అరెస్టు

లుముంబా ప్రకటన

లియోపాల్డువిల్లీ, సెప్టెంబరు 2

కాంగో [illegible] తిరుగుబాటుదారులను అరెస్టు చేసి, [illegible] రాత్రి అరెస్టు చేసినట్లు కాంగో ప్రధాని లుముంబా చెప్పారు.

బంటుమిల్లి పోస్టుమాస్టర్ హత్య

బంటుమిల్లి, సెప్టెంబరు 2

కృష్ణాజిల్లా బంటుమిల్లి సబ్ పోస్టు మాస్టర శ్రీ అంబటి వెంకటేశ్వరరావు గారిని ఆగష్టు 31వ తేదీ రాత్రి ఎవరో ఆయన ఇంటిలోనే పొడిచి హత్య చేశారు. ప్రస్తుతం ఆయన కుటుంబం ఈ గ్రామంలో లేదు.

ఆయన ఇల్లు, పోస్టాఫీసు కలిసే ఉన్నాయి. నిన్న ఉదయం తపాలా సిబ్బంది పనికి రాగా, ఆఫీసు తాళం వేసివుండడంతో పోస్టుమాస్టర్ ఎక్కడికో వెళ్ళి ఉంటారని, వారు ఆయన కోసం ఎదురు చూశారు. కాని ఎంత సేపటికీ రాకపోయేసరికి, వెళ్ళి ఈ విషయం తపాలా అధికారులకు తెలియజేశారు. నిన్న అంతా బంటుమిల్లిలో తపాలా బట్వాడా కాలేదు. తపాలా అధికారులు నేటి ఉదయం బంటుమిల్లికి వచ్చి పోలీసుల సహాయంతో, పెద్దమనుష్యుల సమక్షంలో, పోస్టాఫీసు తాళాలు పగులగొట్టగా లోనికి వెళ్ళి చూడగా సబ్ పోస్టు మాస్టర్ హత్య గావించబడి, రక్తపు మడుగులో పడి ఉన్నారు.

ఆంధ్రకు కరువు వ్యవహారాల సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 2

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నియమించిన పంజాబు కరవు వ్యవహారాల సంఘంలాంటిదే ఆంధ్రప్రదేశ్ కుకూడా ఒక "కరవు వ్యవహారాల సంఘా"న్ని ఏర్పాటు చేయడం అవసరమని రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో సూచించారు.

శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రకటనలో ఇంకా ఈ క్రింది అంశాలను తెలిపారు: "కరవులు శాశ్వతంగా నివారించేందుకు తీసుకునే చర్యలకుపయోగపడే విశేష సహాయంలో కొంత భాగాన్ని ఈ సంఘానికి ఇవ్వవచ్చు. రాష్ట్రంలో శాశ్వత కరవు నివారణకై వెంటనే ఒక దీర్ఘకాలిక కార్యక్రమాన్ని రూపొందించాల్సివుంది. ఈ పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్చాలి. ఈ సంవత్సరం వర్షాలు లేనందువల్ల రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోయింది. ఫలితంగా మిగులురాష్ట్రంగావుంటున్న ఆంధ్రప్రదేశ్ దీనితో తరుగురాష్ట్రం కానున్నది.

"కరవువల్ల ఏర్పడ్డ ఆహార కొరతవల్ల సుక్రమ ఆహారంలేక ప్రజలు వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం కూడావుంది."

అస్సాం ఘటనలు దేశానికే తలవంపులు

లోక్‌సభ చర్చలో పలువురి ప్రసంగాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

అస్సాం ఘటనలపై నేడు జరిగిన చర్చలో పాల్గొన్న పెక్కుమంది సభ్యులు మొత్తం కల్లోలాలపై సమగ్ర న్యాయ విచారణ జరపటం అవసరమని సూచించారు.

(ఈ వార్తలో కొంత ఇదివరకే ఇచ్చాం మిగతాది ఇస్తున్నాం ఇ.)

శ్రీ నెహ్రూ అస్సాంపై తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు:

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: అస్సాంలో ఏదైనా విచారణ జరగాలన్న విషయంలో చాల సందరగోళం ఏర్పడింది. నేను గ్రహించ గలిగినంత వరకు విచారణ అనేది మూడు రకాలుగా జరగవచ్చు. నేరస్తులెవరో నిర్ణయించి, శిక్షించడం ఒకరకం. అటువంటి విచారణే సాధ్యమైనంత త్వరలో జరగాలి. అది సమర్థవంతంగానూ జరగాలి. అటువంటి అల్లర్లలో రాజకీయ నాయకులు పాల్గొంటేగనక వారికీ శిక్ష తప్పదు. అటువంటి విచారణలో రాజకీయ నాయకులు లేదా ఆయా పార్టీలు వహించిన పాత్ర విషయమై సాక్ష్యం లభిస్తే [illegible] చెప్పడానికి వన అవకాశం వుంటుంది. ఇక రెండోరకమైన విచారణ. ఈ విషయంలో జాగు వుండరాదనే నేను భావిస్తున్నాను. [illegible] విచారణ న్యాయ విచారణగా వుండటం కష్టం. సాధారణంగా న్యాయ విచారణ అంటే నాకిష్టం లేదు. అటువంటి విచారణే జరగాలనుకుంటే సమర్థవంతంగా జరగాలి. అస్సాంలో ఈ రకమైన విచారణ అనేకం జరగాల్సి వుంటుంది. కాని మొత్తం అస్సాం అంతటా ఈ విచారణ జరిపితే, అది దీర్ఘకాలం పడుతుంది. బాధ్యమూ జరుగుతుంది. అందుచేతనే, జైన్ ప్రతినిధివర్గం సూచించినట్లే హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన గోరేశ్వర్ సమీపంలో జరిగిన ఘటనలపై విచారణ జరపడానికి నేను అంగీకరించాను. ఆ విచారణ ఉన్నత శ్రేణికి చెందిన వ్యక్తులతో లేదా న్యాయమూర్తుల ద్వారా స్వతంత్ర విచారణగా వుండాలి. ఇది ఒకరకమైన విచారణ. దీనితో ప్రభుత్వం ఏకీభవిస్తోంది. సరిగ్గా ఇటువంటి విచారణ జరగాలనేదే నా అభిప్రాయంకూడా.

"మూడో రకమైన విచారణ ఒకటి వుంది. ఇది అన్నిటికంటె ముఖ్యమైనదే కాని [illegible] అస్సాంలో ఇటీవల కల్లోలాలకు కారణాలను కనుగొని, అటువంటి ఘటనలు [illegible] జరక్కుండా వుండేందుకు పద్ధతుల్ని సూచించడం ఈ విచారణ లక్ష్యంగా వుంటుంది. ఈ రకమైన విచారణ ప్రాధాన్యతను గూర్చి శ్రీ కృపలానీ చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. పరిస్థితుల స్వభావం దృష్ట్యా, ఇది ప్రధానమైనదే. ఇందుకు కూలంకషమైన పరిశీలన అవసరం. దానిని మరొకరకమైన విచారణతో అంటే నేరస్తుల్ని పట్టుకుని శిక్షించే పద్ధతితో ముడిపెట్టడం తగదు. అలా ముడిపెడితే, అది అనవసర [illegible] దారితీస్తుంది. అంతేగాదు, కొన్ని సందర్భాల్లో వేర్వేరు [illegible] కూడా పరస్పరం [illegible] రకం విచారణ అనేది ప్రత్యేక విచారణగా వుండాలి. ఇటువంటి విచారణకు పరిస్థితులు సానుకూలంగా వున్నప్పుడు దానికి పూనుకోవాలి. ఏదో ఒకసారి ఆ రకమైన విచారణ జరక పోయినట్లయితే, అనేక కష్టాలు ఎదుర్కోవడం జరుగుతుంది.

రాజకీయ పార్టీల పాత్ర

"ఇటీవల అస్సాం కల్లోలాలలో రాజకీయ పార్టీల పాత్రను గూర్చి విచారణ జరపడం అనేది ఒక రకం. అటువంటి విచారణ జరపడానికి నాకేమీ అభ్యంతరంలేదు. కాని ఏదెలా సాధ్యమో అనూహ్యంగా వుంది. ఈ విషయమై అందుకు తగినవారెవరో [illegible] పరిశీలించవచ్చు. నేరస్తులెవరో చెప్పి వారిని శిక్షించడం అనేది మొదటిరకం విచారణవల్ల ఈ సమస్య కొంతవరకు పరిష్కారమవుతుంది. పోలీసు కల్లోలాల కారణాలేమిటో విచారించి, వాటి నివారణ మార్గం సూచనలు చేయడమనే రెండోరకమైన విచారణ కూడా ఇందుకు తోడ్పడుతుంది. ప్రస్తుతం నాకు, రాజకీయ పార్టీలపాత్ర విషయమై విచారించడం ఎలాగో బోధపడ్డంలేదు" అని నెహ్రూ తన ప్రసంగం ముగించారు.

శ్రీ జైన్ ప్రసంగం

అంతకుముందు, ఇటీవల అస్సాంలో పర్యటించిన పార్లమెంటరీ ప్రతినిధివర్గం నాయకుడైన శ్రీ జైన్, కచ్చారు బెంగాలీ సభ్యులూ, శ్రీ కృపలానీల అడ్డు సవాళ్ళ మధ్య ప్రసంగం కల్పించుకుంటూ ఇలా అన్నారు: అస్సాంలోని బెంగాలీ భాష మాట్లాడే ప్రజల ప్రయోజనాల దృష్ట్యా లేదా బెంగాల్ లేదా యావద్భారతి ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అస్సాంలో ఇటీవల సంభవించిన కల్లోలాలపై బహిరంగ పెద్దఎత్తున విచారణ జరపడం మంచిది కాదు. శ్రీయుతులు అతుల్య ఘోష్, బి.సి. రాయ్, ఆచార్య కృపలానీలు విచారణ జరగాలని డిమాండ్ చేస్తున్నారు. శ్రీ కృపలానీ సూచించిన విచారణే జరిగినట్లయితే అస్సాంలో ప్రస్తుతం శాంతి పరిస్థితులు ఏర్పాటు చేయడంలో కనబడుతున్న అభివృద్ధి దెబ్బతినకుండదు. అటువంటి విచారణ వల్ల పార్టీల వైఖరి మొరటు తేలుతుంది. సామాన్య పరిస్థితుల వాతావరణాన్ని ఏర్పాటుచేయడానికి బదులు అటువంటి విచారణ పరిస్థితిని మరింత అధ్వాన్నం చేస్తుంది. కొంతమంది ప్రజల్లో భయాందోళనలు మరింత పెరుగుతాయి.

ప్రస్తుత పరిస్థితి

"ప్రస్తుతం అస్సాంలో ఎటువంటి ఘటనలూ జరగలేదు, కొంత శాంతి పరిస్థితులేర్పడ్డాయి. ప్రమాదం మాత్రంలేదు. ఇప్పటికీ ఇంకా అనేకమంది ప్రజలు ఆ రాష్ట్రంలో [illegible] పోతున్నారు. ఈ పరిస్థితులలో ఎటువంటి విచారణ జరిగినా అస్సాంలోని బెంగాలీభాషా ప్రజల్లో భద్రతా భావాన్ని నెలకొల్పడానికి ఏమాత్రం దోహదం చేయదు.

"ఇటీవల కల్లోలాల్లో కష్టాలపాలైన వారు బ్రహ్మపుత్రలోయలో నివసించే బెంగాలీ భాషాప్రజలు. ఈ ప్రజలు అస్సామీ భాషను అధికార భాషగా ప్రకటించడానికి ఎట్టి అభ్యంతరమూ తెలుపలేదు. కచార్ జిల్లాలో నివసిస్తున్న బెంగాలీ ప్రజలు మాత్రమే అందుకు వ్యతిరేకత తెలిపారు. కాని కష్టాలపాలైంది కచార్లోని బెంగాలీలు కాదు.

రెండురకాల విచారణలు

"విచారణలు జరపాలని కొంతమంది డిమాండ్ చేస్తున్నారు. అవి రెండు రకాలు. ఒకటి - నేరస్థుల్ని పట్టుకోవడం, రెండు - కల్లోలాలకు గల అసలు కారణాలేమిటో [illegible] తేల్చడం. నేరస్థుల్ని పట్టుకుని శిక్షించే బాధ్యతను సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేదా హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక కమిషన్ కు అప్పగించాలి. పార్టీల నిర్వాకాలను గూర్చి, వాటి కార్యాచరణను గూర్చి విచారించేపనిని న్యాయమూర్తికి అప్పగించడం జరగదు. అటువంటి విచారణ జరపాల్సింది రాజకీయ పార్టీలే.

శ్రీ కృపలానీ: రాజకీయపార్టీలు తమ తప్పిదాన్ని ఒప్పేట్టుకోడానికి ప్రయత్నించవచ్చు కదా!

శ్రీ జైన్: అస్సాంలో ఇటీవల కల్లోలాలకు ఎంతవరకు బాధ్యులో కనుక్కోవడం రాజకీయపార్టీల విధి.

గోరేశ్వర్ ఘటనలు

శ్రీ జైన్ ఇంకా ఇలా అన్నారు: గోరేశ్వర్ వద్ద జరిగిన సంఘటనలపై న్యాయవిచారణ జరపాలని మా ప్రతినిధివర్గం సూచించింది. విచారణ రాజకీయ అగ్రనాయకుల ఆధ్వర్యాన జరగాలి. పండిత నెహ్రూ అధ్యక్షతన ఒకే వ్యక్తి సభ్యుడుగా వుండే సంఘాన్ని ఈ పనికి నియమించాలి. ఈ కమిషన్ ను విస్తృతం చేయదలచుకుంటే, అందులో శ్రీయుతులు పంత్, కృపలానీ, బి.సి. రాయ్ లను సభ్యులుగా చేర్చుకోవచ్చు. నిష్పాక్షికమైన నిజానిజాలను ఈ నాయకుల కమిషన్ [illegible] విధానాలు, ప్రజల మనోభావాలనూ పరిశీలించి అస్సాం ఘటనలాంటివి భవిష్యత్తులో జరక్కుండా వుండేందుకై మార్గాంతరాలను సూచించాలి.

శ్రీయుతులు జైపాల్ సింగ్ (ఝార్ఖండ్), జె.ఎం. మహమ్మద్ ఇమాం (స్వతంత్ర) లు తిరిగి [illegible] న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు.

దేశైక్యతను కాపాడాలి

వీరూ, మరికొంతమంది సభ్యులూ మాట్లాడుతూ, దేశైక్యతను కాపాడాలని, భాషా వివాదాల్లాంటి విచ్ఛిన్నకర ధోరణులను [illegible] నిర్మూలించాలని జాగ్రత్త వహించాలని సూచించారు. రాజ్యాంగంలో మైనారిటీ భాషలవారికి కల్పించిన రక్షణలు చాలినంత లేవని, మైనారిటీల ప్రయోజనాల రక్షణకై సూచనలు చేసేందుకుగాను ఒక కమిటీని నియమించాలని శ్రీ ఇమామ్ సూచించారు.

అస్సాం సభ్యుల వాదనలు

అస్సాం నుండి ఎన్నికైన సభ్యులు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో ఇటీవలి ఘటనలన్నీ [illegible] ఘటనలను వాస్తవిక దృష్టితో పరిశీలించాలని [illegible] కచారు బెంగాలీ నాయకులు [illegible] విచారణకు తాము [illegible] అయితే [illegible]

(ప్రొ॥ హీరేన్ ముఖర్జీ [illegible] శ్రీ సేన్ గుప్తా [illegible]

"అస్సాం కల్లోలాలు" (మిగత 2వ పేజీ)

మోటారు & లారీ యజమానులకు శుభవార్త

గుంటూరు పట్టణ మోటారు టైరు డీలర్లమైన మేము అన్ని రకముల టైరు ట్యూబులు కంట్రోలు ధరలకు అమ్ముచున్నామని తెలియజేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము గావున, ఈ సదవకాశమును ఉపయోగించుకొనగోరుచున్నాము.

ఇట్లు,
(1) పయనీర్ ఆటోమొబైల్స్ (2) నాగంటి మోటారు స్టోర్సు (3) సి హెచ్ సూర్యనారాయణమూర్తి (4) విజయలక్ష్మి మోటారు స్టోర్సు (5) శ్రీ వెంకటేశ్వర ట్రేడర్సు, (6) శ్రీ సత్యనారాయణ మోటారు స్టోర్సు, (7) జై భారత్ మోటారు స్టోర్సు (8) లక్ష్మి మోటారు టైర్సు (9) లక్ష్మీ మోటారు స్టోర్సు
గుంటూరు - 1960

ప్రపంచ చలనచిత్రంలో ఉత్తమోత్తమ కళాఖండమని ఎన్నో కోట్ల వ్యయంతో నిర్మించబడిన గొప్ప చిత్రం
విజయనగరం - న్యూ పూర్ణాలో
1—9—60 నుండి రోజూ 2 ఆటలు
సా 5-15 గం॥ రా 9-30 గం॥లకు
ప్రతి ఆదివారం పండుగలకు ఉదయం 9 గం॥లకు ఆటకలదు
అన్ని ఆటలకు హెచ్చింపు రేట్లే
సెసిల్ డిమిల్లీ (ప్రొడక్షన్)

ది టెన్ కమాండ్‌మెంట్సు

విస్టావిజన్ - టెక్నికలర్లో
రేట్లు 2.25, 1.50, 0.90, 0.50
ఫ్రీలు కన్సెషన్లు పూర్తిగా నిషేధింపబడినవి
ప్రతిరోజూ ఉదయం 9 గం॥ల నుండి 12 గం॥ల వరకు
మొదటి రెండు తరగతులకు అడ్వాన్సుబుకింగ్ కలదు



టైగర్ బ్రాండ్
జ్యూట్ తివాచీలు
విల్టన్స్ జాక్వర్డ్స్ డూబీస్, ఫ్లోర్‌రన్నర్స్,
స్మూల్ మాటింగ్స్ మొదలగునవి
తయారుచేయువారు శ్రీ హనుమాన్ జ్యూట్ మిల్స్
8, డల్హౌసీస్క్వేర్ ఈస్టు, కలకత్తా - 1
పెద్ద స్టోర్సు లన్నింటిలోను లభించును
ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సాకు సోల్ ఏజంట్లు:
మెసర్స్ కె డబ్ల్యు కార్పెట్స్ & కో
7 హేస్టింగ్స్ స్ట్రీట్, కలకత్తా - 1 ఫోన 234887



సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కొల్లిగడ్డ [illegible]రావు, ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున [illegible], ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొల్లిగడ్డ [illegible]గోపాలరావు, [illegible] ప్రింటర్సు, విజయవాడ - 2.